/manamnews
www.manamnews.com

# మనం

హైదరాబాద్
మంగళవారం
15-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 195
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, సోమవారం, తిథి : త్రయోదశి ఉ.10.25 వరకు, నక్షత్రం: పునర్వసు, ఉ :11.07 వరకు, వర్జ్యం: సా.08.04-09.51 వరకు, దుర్ముహూర్తం: మ.12.46-01.36 వరకు, రాహుకాలం: ఉ.07.37-09.11 వరకు



## ఉత్తరాదిలో వర్షబీభత్సం

ఉత్తరాఖండ్‌లో కుప్పకూలిపోయిన డిఫెన్స్ కాలేజీ

హిమాచల్‌లో ఆలయం కూలి 9 మంది మృత్యువాత

50కి చేరిన మృతులు

శిథిలాల కింద పలువురు చిక్కున్నట్లు గుర్తింపు

ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తున్న బియాస్ నది

సహాయక చర్యలు ముమ్మరం చేసినట్లు సీఎం వెల్లడి

**సిమ్లా, ఆగస్టు 14:** ఉత్తరాదిలో మరోమారు వర్షబీభత్సం సృష్టించింది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆకస్మిక వరదల కారణంగా గత 24 గంటల వ్యవధిలో మృతి చెందిన వారి సంఖ్య 50కి చేరినట్లు ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి. మరోవైపు మండి జిల్లాలోని సంబల్ గ్రామంలో వరద పొంగిపొరడంతో ఏడుగురు కొట్టుకు పోయినట్లు ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు తెలిపారు. ఈ మేరకు ఆయన ట్విటర్లో పోస్టు చేసిన వీడియో వణుకుపుట్టిస్తోంది. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతకుముందు రెండు వేర్వేరు ..మిగతా 2లో



పంద్రాగస్టు వేడుకలకు..

# ఎర్రకోట సిద్ధం

## హర్ ఘర్ తిరంగాకు మోడీ పిలుపు

ఊరూవాడా మువ్వన్నెల రెపరెపలు

ఇంటిపై త్రివర్ణ పతకాల ఆవిష్కరణలు



## జాతీయ జెండాను ఎగురవేయాల్సిందే

త్రివర్ణ పతకాన్ని గౌరవించాల్సిందే

అగౌరవ పరిస్తే జైలు శిక్షతో పాటు జరిమానా

## పంద్రాగస్ట్ వేడుకలపై ఉగ్రకన్ను

ఢిల్లీలో భద్రత కట్టుదిట్టం



జాతిని ఉద్దేశించి ప్రసంగించనున్న ప్రధాని

భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

పదివేల మందితో ప్రత్యేకంగా బందోబస్తు

తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురికి ఆహ్వానం



పూర్తి వివరాలు 2 లో..

**న్యూఢిల్లీ, ఆగస్టు 14 (మనం న్యూస్):**

పంద్రాగస్టు వేడుకలకు దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట ముస్తాబయ్యింది. భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి ఈ ఏడాదితో 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేసారు. ఎనర్రకోట వేదికగా ప్రధాని మోడీ జాతికి సందేశం ఇవ్వనున్నారు. ఇందుకు అనుగుణంగా పటిష్ట ఏర్పాట్లు చేశారు. స్వాతంత్ర్య దిన వేడుకలకు ఎర్రకోట అందంగా ముస్తాబయ్యింది. రకరకాల పూలతో ఆ ప్రాంతాన్ని సుందరంగా అలంకరించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకలకు 10 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా 1000 సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా పెంచి అనుమానితులు ప్రతి ఒక్కరి కదలికలను క్షుణ్ణంగా గమనిస్తున్నారు. ఈ ఏడాది 20 వేలకు పైగా అధికారులు, పౌరులు ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. రాజ్‌ఘాట్, ఐటీవో, రెడ్ ఫోర్ట్‌తో పాటు ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. ఇదిలావుంటే ఈ వేడుకలకు కేంద్ర ప్రభుత్వం 1800మంది ప్రత్యేక అతిథులను ఆహ్వానించింది. పీఎంకిసాన్ పథకం లబ్ధిదారులు సహా మొత్తం 1800 మంది ప్రత్యేక అతిథులు ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. దేశంలోని పలు రంగాలకు చెందిన వారిని కేంద్రం ..మిగతా 2లో



## చంద్రుడికి మరింత చేరువ..

కక్ష్యను తగ్గించి ప్రయోగిస్తున్న ఇస్రో

వచ్చే వారమే జాబిల్లిపై అడుగు!

సక్సెస్‌ఫుల్‌గా చంద్రయాన్3 స్పేస్‌క్రాఫ్ట్

ఆదిత్యుడిపై పరిశోధనలకు ఇస్రో సన్నద్ధం

ఆదిత్య ఎల్1 ప్రయోగానికి త్వరలో శ్రీకారం

వివరాలు.. 2లో

## గోల్కొండ ముస్తాబు

పంద్రాగస్టు వేడుకలకు ఏర్పాట్లను పరిశీలించిన సిఎస్ శాంతికుమారి

నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించిన పోలీసులు



**హైదరాబాద్, ఆగస్టు 14 (మనం న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండకోట ముస్తాబు అయ్యింది. సీఎం కేసీఆర్ జాతీయజెండాను ఆవిష్కరించనున్నారు. అనంతరం గౌరవ వందనం స్వీకరిస్తారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మీరకు సోమవారం సిఎస్ శాంతికుమారి ఆధ్వర్యంలో అధికారుల బృందం మరోమారు గోల్ఒండకోటను సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులతో చర్చించారు. పోలీసు ఉన్నతాధికారులు స్వాతి లక్రా, ఇతర ప్రోటోకాల్ అధికారులు, సాంస్క ృతికశాఖ శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ తదితరులు సిఎస్ వెంట ఉన్నారు. భద్రతా ఏర్పాట్లతో పాటు, పలు అంశాలను చర్చించారు. ఇదిలావుంటే పంద్రాగస్ట్ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. గోల్కొండ కోటలో ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ జెండా ఆవిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలో గోల్కొండ పరిసరాల్లో ఆంక్షలు విధించారు. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు ఆంక్షలు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు. ఇక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం రాణిమహల్ లాన్స్ నుంచి గోల్కొండ కోట వరకూ ఉన్న రోడ్డు మూసివేశారు. షేక్‌పేట, టోలీ చౌకీ నుంచి వచ్చే సాధారణ సాధారణ ప్రజలు వాహనాలను సెవెన్ టూంబ్స్ లోపల పార్కింగ్‌కు ..మిగతా 2లో



## 19న మెదక్‌లో కేసీఆర్ పర్యటన

కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలకు ప్రారంభోత్సవం

2

## మోకిలలో భూముల అమ్మకాలు

మరో భారీ భూవేలానికి హెచ్ఎండీఏ సిద్ధం

ద్వారా 800 కోట్ల ఆదాయంపై దృష్టి

2

## అన్ని కులాలకు రిజర్వేషన్ ఫలాలు అందటం లేదు




ఎస్సీ రిజర్వేషన్‌కు మీరు సపోర్ట్ ఇస్తే..

మేము అండగా ఉంటాం..

ఎస్సీలలో ఏ,బీ,సీ,డీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ నాయకులకు మందకృష్ణ వినతిపత్రాలు

**హైదరాబాద్, ఆగస్టు 14 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిక్లరేషన్‌పై అభిప్రాయాలను తీసుకోవడానికి గాంధీభవన్‌కు మంద కృష్ణ మాదిగ బృందం వెళ్లింది. ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రేతో పాటు పలువురు పార్టీ నేతలతో మంద కృష్ణ సమావేశం అయ్యారు. ఎస్సీలలో ఏ,బీ,సీ,డి వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ నాయకులకు ఆయన వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. మా ఆవేదన చెప్పడానికి గాంధీ భవన్ వచ్చాను ..మిగతా 2లో



## గాల్వాన్‌లో మళ్లీ అలజడి ?

అప్రమత్తమైన రక్షణశాఖ

**న్యూఢిల్లీ, ఆగస్టు 14 :** గాల్వాన్ లోయలో భారత్, చైనా సైనికుల మధ్య ఘర్షణల అనంతరం ..మిగతా 2లో

## ఏం జేసింద్రో చెప్పి ఓట్లడుగుండ్రి..



కాంగ్రెస్ వస్తే కుంభకోణాల కుంభమేళానే

ఎల్లారెడ్డి సభలో మంత్రి కేటీఆర్ ఫైర్

ధరల పెరుగుదల పాపం కేంద్రంలోని బీజేపీదే

కేసీఆర్ నాయకత్వంలో అన్నిరంగాల్లో రాష్ట్రం అభివృద్ధి

రైతుబంధు ఇవ్వాలన్న ఆలోచన ఏదీ

కాంగ్రెస్ ఏలుబడిలో కరెంట్ సంగతి తెలుసిందే

వారిని నమ్ముకుంటే నట్టేట మునుగుతాం

అప్రమత్తంగా ఉండాలని కేటీఆర్ పిలుపు

**కామారెడ్డి, ఆగస్టు 14 (మనం న్యూస్):** 'యాభై ఏండ్లు అధికారం వెలగబెట్టిన కాంగ్రెసోళ్లు ఎన్ని ఘనకార్యాలు జేసింద్రో జూసినం. ఇప్పుడు అధికారం కోసం అలవికాని హామీలు ఇస్తున్నరు. వాళ్ల మాటలు నమ్మితే మోసపోవుడే. అంతేగాదు వాళ్లు అధికారంలో ఉంటే కుంభకోణాల కుంభమేళా తీసుకువస్తరు..'అని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు ఎల్లారెడ్డి పట్టణంలో సోమవారం పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఎల్లారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు.

**ఎవరు కావాలో ఆలోచించుకోండి..**

కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు దొంగరాత్రి కరెంటుతో ఎంతోమంది రైతులు కరెంటు షాకులు, పాముకాట్లకు బలయ్యారని, అప్పుడు అరిగోస పెట్టి, ఇప్పుడేమో చిలకపలుకులు పలుకుతున్నారని కేటీఆర్ విమర్శించారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అంటున్నాడని, మూడు పంటల కేసీఆర్ కావాలా? మూడు గంటల కాంగ్రెస్ కావాలా? మతం పేరుతో మనమధ్య పంచాయతీ పెట్టే బీజేపీ కావాలా? రైతులు ఆలోచించాలన్నారు.

సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలిచిందని, కాంగ్రెస్ మాటలు నమ్మి వాళ్లకు ఓట్లేస్తే రాష్ట్రం మళ్లీ పాత రోజుల్లోకి పోవలసి వస్తుందని హెచ్చరించారు. అప్పుడు ఎక్కడ చూసినా ..మిగతా 2లో



## భూముల అమ్మకంతో భవిష్యత్ అంధకారం

ఇదేనా ధనిక రాష్ట్రం సాధించిన ప్రగతి

కేసీఆర్ నిర్ణయంపై మండిపడ్డ కిషన్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 14 (మనం న్యూస్):** ధనిక రాష్ట్రం అని చెప్పుకుంటూ భూములు అమ్మడం భవిష్తయ్ తరాలను మోసం చేయడమేనని బిజెపి ..మిగతా 2లో

## మంచిమాట

మాతృ భూమి కోసం
తమ, ధన, మాన
ప్రాణాలను త్యాగం
చేసిన వారెందరో..
మహానుభావులు..
అందరికీ వందనం

శుభోదయం

## చంద్రుడికి మరింత చేరువ..

శ్రీహరికోట, ఆగస్టు 14 : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చందమామపైకి ప్రయోగించిన చంద్రయాన్3 స్పేస్‌క్రాఫ్ట్ విజయవంతంగా లక్ష్యం వైపు దూసుకెళ్తోంది. ఇప్పటికే భూ బాహ్య కక్ష్యను దాటించి స్పేస్‌క్రాఫ్ట్‌ను చంద్రుడి కక్ష్యలోకి పంపిన ఇస్రో శావేత్తలు.. ఇప్పుడు దానిని చంద్రుడికి చేరువ చేస్తున్నారు. ఇప్పటివరకు మూడు సార్లు చంద్రయాన్3 కక్ష్యను తగ్గించగా.. సోమవారం ఉదయం నాలుగోసారి కూడా సక్సెస్‌ఫుల్‌గా చంద్రయాన్3 స్పేస్‌క్రాఫ్ట్ కక్ష్యను తగ్గించారు. దాంతో చంద్రయాన్3 మిషన్ చందమామకు మరింత చేరువైంది. ప్రస్తుతం చంద్రుడికి 150 కిలోమీటర్లు 177 కిలోమీటర్ల కక్ష్యలో చంద్రయాన్3 స్పేస్‌క్రాఫ్ట్ ఉన్నది. ఈ నెల 16న ఉదయం 8.30 గంటలకు మరోసారి స్పేస్‌క్రాఫ్ట్ కక్ష్యను తగ్గించనున్నారు. దాంతో అది చంద్రుడికి 100 కిలోమీటర్ల సమీపంలోని కక్ష్యలోకి ప్రవేశిస్తుంది. అనంతరం చంద్రయాన్3 ల్యాండింగ్ మాడ్యూల్ ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి వేరుపడి చంద్రుడి ఉపరితలంపై దిగుతుంది.

## ఆదిత్యుడిపై పరిశోధనలకు ఇస్రో సన్నద్ధం

బెంగుళూరు, ఆగస్టు 14 : చంద్రుడి అధ్యయనం కోసం చంద్రయాన్ ప్రాజెక్టును చేపట్టిన ఇస్రో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం సిద్ధం అవుతోంది. ఇప్పటికే చంద్రయాన్3 స్పేస్‌క్రాఫ్ట్‌ను కూడా ప్రయోగించింది. ప్రస్తుతం ఆ స్పేస్‌క్రాఫ్ట్ చంద్రుడి కక్ష్యలో ఉంది. ఇక ఇప్పుడు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ .. మరో చరిత్రకు శ్రీకారం చుడుతోంది. త్వరలో సూర్యుడి అధ్యయనం కోసం ఆదిత్య ఎల్1 మిషన్‌ను చేపట్టనున్నది. అయితే ఆదిత్య ఎల్1 మిషన్‌కు చెందిన ఫోటోలను సోమవారం ఇస్రో విడుదల చేసింది. బెంగుళూరులో తయారైన ఆ శాటిలైట్ ఇప్పుడు శ్రీహరికోటకు చేరుకున్నది. తొలిసారి సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ఇస్రో సమాయాత్తమైంది. అయితే సెప్టెంబర్ మొదటి వారంలో ఆదిత్య ఎల్1ను ప్రయోగించే అవకాశాలు ఉన్నాయి.

## గాల్వాన్‌లో మళ్లీ అలజడి ?

(మొదటిపేజీ తరువాయి)

రక్షణ శాఖ అధికారులు వెంటవెంటనే తూర్పు లఢఖ్‌లో భారీగా బలగాలను మోహరించారు. పెద్ద ఎత్తున యుద్ధ సామాగ్రిని అక్కడికి చేరవేశారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన ఎయిర్ క్రాఫ్ట్‌ల ద్వారా వివిధ విభాగాల నుంచి దాదాపు 68 వేల మందికి పైగా సైనికులను లఢఖ్‌కు తరలించారు. అదేవిధంగా 90 యుద్ధ ట్యాంకులను, 330 ఇన్‌ఫాంట్రీ కాంబాట్ వెహికిల్స్‌ను, రాడార్ వ్యవస్థలను, ఆర్టిలరీ గన్స్‌ను, ఇంకా ఇతర సరంజామాను డిఫెన్స్ అధికారులు తూర్పు లఢఖ్ ప్రాంతానికి చేరవేశారు. గగనతలంలో గస్తీ కోసం మిగ్29, రాబీ30 ఓఐఎ యుద్ధ విమానాలను రంగంలోకి దించారు. మళ్లీ ఎలాంటి ఘర్షణ జరిగినా సమర్థంగా తిప్పికొట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయాన్ని భారత రక్షణ శాఖకు చెందిన విశ్వసనీయ వర్గాలు వెల్లడించినట్లు జాతీయ మీడియా వెల్లడించింది. కాగా, 2020 జూన్ 15న తూర్పు లఢఖ్‌లోని గాల్వాన్ లోయలో భారత్, చైనా సైనికుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. రెండు దేశాల సైనికాధికారులు పలు దఫాలుగా చర్చలు జరిపిన అనంతరం అక్కడ ఉద్రిక్త పరిస్థితులు సద్దుమణిగాయి.

## ఉత్తరాదిలో వర్షబీభత్సం

(మొదటిపేజీ తరువాయి)

ఘటనల్లో 16 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. సోలన్ జిల్లాలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. శిమ్లా పట్టణంలోని దేవాలయం కూలిన ఘటనలో మరో 9 మంది మృతి చెందారు. 20కిపైగా మంది అందులో చిక్కుకున్నట్లు అధికారులు తెలిపారు. తాజాగా వారిలో కొందరు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఆదివారం రాత్రి శిమ్లా పట్టణంలో కొండచరియలు విరిగిపడటంతో దానికింద 15 నుంచి 20మంది చిక్కుకున్నారు. ఫగ్లీ ప్రాంతంలో పదుల సంఖ్యలో ఇళ్లు బురదలో కూరుకుపోయాయినట్లు అధికారులు వెల్లడించారు. ఈ మొత్తం ఘటనల్లో ఇప్పటివరకు 50 మంది మృతి చెందినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. హిమాచల్లోని పరిస్థితులపై ఆరా తీసిన కేంద్ర హోం మంత్రి అమిత్షా ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను పంపాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఇళ్ల నుంచి ఎవరూ బయటకి రావొద్దని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు విజ్ఞప్తి చేశారు. నది ఒడ్డున నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారంతా వెంటనే ఖాళీ చేయాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో పర్యాటకులెవరూ రాష్ట్రానికి రావొద్దని అన్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా గత 48 గంటల్లో కురిసిన వర్షాల దెబ్బకు బియాస్, దాని ఉపనదులు పొంగి పొర్లుతున్నాయి. మాన్, కునా ప్రాంతాలు తీవ్రం గా ప్రభావితమయ్యాయి. హమీర్పుర్లో భవనాలు దెబ్బతిన్నాయి. హిమాచల్ ప్రదేశ్లో ఈ సీజన్లో వర్షాలు, కొండచరియలు విరిగిపడటం వల్ల రూ.7,020.28 కోట్ల నష్టం జరిగింది. జూన్ 24 నుంచి కురుస్తున్న వర్షాల్లో 257 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 32 మంది ఆచూకీ గల్లంతుకాగా.. 290 మంది గాయపడ్డారు.

## భక్తుల ప్రాణ రక్షణే మాకు ముఖ్యం..

(మొదటిపేజీ తరువాయి)

భక్తులను అప్రమత్తం చేయనున్నట్లు ఛైర్మన్ తెలిపారు. దారిపొడవునా సూచిక బోర్డులు, లఘుచిత్రాలు ప్రదర్శిస్తామన్నారు. 12 ఏళ్లలోపు పిల్లలను కాలినడక మార్గంలో ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకే అనుమతిస్తామని వివరించారు. పెద్దలకు రాత్రి 10 గంటల వరకు అనుమతి ఉంటుందన్నారు. కనుమ రహదారుల్లో ద్విచక్రవాహనాల రాకపోకలపై ఆంక్షలు విధిస్తున్నట్లు వెల్లడించారు. అటవీశాఖలో సిబ్బంది నియామకానికి అవసరమైన నిధులను టిటిడి సమకూరుస్తుందని వివరించారు. దివ్యదర్శనం టోకెన్లు తీసుకున్న భక్తులను కాలినడక మార్గంతో పాటు ఏ దారిలో వచ్చినా అనుమతిస్తామన్నారు.

### కంచె వల్ల ఉపయోగం లేదు: శాంతిప్రియ

మరోవైపు తిరుమల నడకదారిలో వైల్ లైఫ్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయనున్నట్లు అటవీ శాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ శాంతిప్రియ పాండే తెలిపారు. ఇవాళ పట్టుబడిన చిరుత డీఎన్ఏ, రక్తం, వెంట్రుకలు నమూనా సేకరించినట్లు వివరించారు. నమూనా ద్వారా అది మనిషిని తిన్నదా? లేదా? అని నిర్ధారిస్తామన్నారు. ఈ మేరకు నమూనాలను ఐసర్కు పంపుతున్నట్లు వివరించారు. నడకదారిలో కంచె ఏర్పాటు కుదరదని.. దాని వల్ల ఉపయోగం లేదన్నారు. చెట్లను ఎక్కే చిరుత కంచెను సులువుగా దాటగలదన్నారు. ఎస్వీ జంతుప్రదర్శనశాలలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో తీసుకొన్న నిర్ణయాలను టిటిడి ఛైర్మన్ కరుణాకర్రెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆమె తెలిపారు.

# ఎర్రకోట సిద్ధం




(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేకంగా ఆహ్వానిం చింది. సర్పంచులు, ఉపాధ్యాయులు, నర్సులు, రైతులు, మత్స్యకారులు, కార్మికులు, ఖాదీరంగ శ్రామికులు సహా అనే రంగాలవారిని ఆహ్వానించామని కేంద్ర వ్యవసాయ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్త పార్లమెంటును నిర్మించిన కూలీలు, జాతీయ అవార్డు పొందిన పాఠశాల ఉపాధ్యాయులు, సరిహద్దు రోడ్ల సంస్థ కార్మికులు, అమృత్ సరోవర్, హర్ ఘర్ జల్ యోజన ప్రాజెక్టుల కోసం సహాయం చేసినవారు, పనిచేసినవారు, పీఎంకిసాన్ యోజన లబ్ధిదారులు 50 ఈ ప్రత్యేక ఆహ్వానితుల జాబితాలో ఉన్నారు. వీరంతా ఎర్రకోట వద్ద జెండా వందనంలో పాల్గొంటారు. ఢిల్లీ ఎర్రకోటలో జరిగే ఈ వేడుకలకు తెలంగాణకు చెందిన పలువురు సామాన్యులకు అవకాశం దక్కింది. కరీంనగర్‌లోని రైతు ప్రగతి రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం ప్రైవేట్ లిమిటెడ్ లబ్ధిదారులు, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ లోని భూసంపాదు ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్‌తోపాటు హైదరాబాద్‌లోని సెంట్రల్ ఫిషర్మెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు ఈ వేడుకలకు హాజరుకానున్నారు. ఢిల్లీలో జరిగే స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొనే అవకాశం రావడంపై కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన వ్యవసాయదారుల ఉత్పత్తి సంఘం చైర్మన్ సంద మహేందర్, ఆదిలాబాద్ జిల్లా గుండాలకు చెందిన భూసంపద రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ చైర్మన్ జూన గణపతిరావు, సెంట్రల్ ఫిషర్మెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షుడు జనార్దన్ గంగపుత్ర సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి అవకాశం వస్తుందని అనుకోలేదన్నారు. శ్రీకాకుళం జిల్లా పొందూరుకు చెందిన కార్మికులు స్వాతంత్య్రదిన వేడుకల్లో పాల్గొనే అవకాశం దక్కించుకున్నారు. ఇద్దరు నేతలన్నలకు ప్రధాని కార్యాలయం నుంచి ఆహ్వానం అందింది. పొందూరుకు చెందిన 50 ఏళ్ల బల్ల భద్రయ్యకు, జల్లేపల్లి సూర్యకాంతానికి ఆహ్వానం అందింది. 35 ఏళ్ల నుంచి నేత పని చేస్తున్న భద్రయ్య 100 కౌంటర్ బంగారు అంచు కలిగిన పంచెలు నేయడంలో దిట్ట. సూర్యాకాంతం దారం తీయడంలో మంచి పనిమంతురాలు. భద్రయ్య తన భార్య లక్ష్మి, సూర్యకాంతం ముగ్గురు కలిసి ఢిల్లీ వెళ్లనున్నారు. వీళ్ల ముగ్గురు ఎర్రకోటలో జరిగే వేడుకకు ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు. మాజీ ప్రధానులు, ఇతర దేశాల ప్రతినిధులు కూర్చునే చోట వీరికి సీట్లు కేటాయించారు.

## హర్ ఘర్ తిరంగాకు మోడీ పిలుపు

న్యూఢిల్లీ, ఆగస్టు 14 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మరోసారి హర్ ఘర్ తిరంగా ఉద్యమానికి ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. గతేడాది 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దేశ పౌరులంతా ఇంటిపైన త్రివర్ణ పతాకాన్ని ఎగరేయాలని కోరారు. చాలా మంది దీనికి సానుకూలంగా స్పందించారు. ఇంటిపై జెండా ఎగరేశారు. ఫొటోలు, వీడియోలు కూడా సోషల్ మీడియాలో షేర్ చేశారు. వాట్సాప్ డిపిల్లో తిరంగా జెండాలు కనిపించాయి. ఈ సారి కూడా ఇదే స్ఫూర్తి కొనసాగించాలని ప్రధాని కోరారు. దేశంతో ప్రతి ఒక్కరూ అనుబంధాన్ని పెంచుకోవాలని సూచించారు. ఆగస్టు 1315 వరకూ ఈ ఉద్యమాన్ని కొనసాగించాలని చెప్పారు. ట్విటర్‌లో వరుస పోస్టులు చేశారు. సోషల్ మీడియా అకౌంట్‌లకు డీపీగా త్రివర్ణ పతాకాన్నే పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రస్తుతం గుజరాత్ పర్యటనలో ఉన్నారు. ఇందులో భాగంగానే అహ్మదాబాద్‌లో తిరంగా యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయ్యిందన్న అమిత్ షా...ప్రస్తుతం దేశ స్వేచ్ఛ కోసం పోరాడాల్సిన స్థితి ఏమీ లేదని వెల్లడించారు. తమకు దేశం కోసం ప్రాణాలర్పించే అవకాశం రాకపోయినా... దేశం కోసం జీవించే అరుదైన అవకాశం లభించిందని తేల్చి చెప్పారు. మాతృభూమి కోసం బతికే తమను ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. అమృత్ మహోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ కామెంట్స్ చేశారు. ప్రతి ఇంట్లోనూ దేశ భక్తి ఉప్పొంగాలని ఆకాంక్షించారు. అందుకే ప్రధాని మోదీ హర్‌ఘర్ తిరంగాతో అందరిలోనూ స్ఫూర్తి రగిలించారని ప్రశంసించారు. దేశవ్యాప్తంగా దేశభక్తి ఉప్పొంగాలన్న కోరికతో ప్రధాని నరేంద్ర మోదీ గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రతి ఇంటిపైనా త్రివర్ణ పతాకాన్ని ఎగరేయాలని పిలుపునిచ్చారు. చిన్నారుల నుంచి యువత వరకూ అందరిలోనూ దేశంపైన మమకారం పెంచాలన్నదే ఆయన లక్ష్యం. ఇవాళ వేలాది మంది ప్రజలు జాతీయ జెండాను పట్టుకుని నినాదాలు చేస్తుంటే ఆయన లక్ష్యం నెరవేరినట్టే కనిపిస్తోందని అమిత్ షా అన్నారు. గతేడాది హర్ ఘర్ తిరంగా ఉద్యమానికి భారీ స్పందన వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. దేశ ప్రజలంతా తమ ఇళ్లపై జాతీయ జెండాలు ఎగరేసి ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ చేశారని అన్నారు. మరికొందరు సెల్ఫీలు దిగి మిగతా వాళ్లకూ స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. ఈ స్వాతంత్య్ర దినోత్సవం రోజున కూడా గుజరాత్‌లోనే కాకుండా దేశమంతా ఇలానే త్రివర్ణ పతాకాలతో నిండిపోవాలని అన్నారు.

## పంద్రాగస్ట్ వేడుకలపై ఉగ్రకన్ను

న్యూఢిల్లీ, ఆగస్టు 14 : నేడు ఢిల్లీలోని బహిరంగ ప్రదేశాలు, భద్రతా సంస్థలే లక్ష్యంగా పాకిస్తాన్‌కు చెందిన లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్ర సంస్థలు విధ్వంస కుట్రకు తెరలేపాయనే వార్తలు కలకలం రేపాయి. దీంతో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. నిఘా సంస్థల హెచ్చరికలతో ఢిల్లీ అంతటా భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేయడంతో నగరవ్యాప్తంగా ఢిల్లీ పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ చేపట్టి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. దేశ రాజధాని ప్రాంతంలోని రైల్వే స్టేషన్లు, విదేశీ సంస్థలు సహా బహిరంగ ప్రదేశాల్లో దాడులకు ఉగ్ర సంస్థలు టార్గెగా ఎంచుకున్నాయని వార్తా కథనాలు వెల్లడించాయి. ప్రముఖ రోడ్లు, రైల్వే ఆస్తులు, ఢిల్లీ పోలీసుల కార్యాలయాలు, ఎన్ఐఏ ప్రధాన కార్యాలయం వంటి లక్ష్యాలను లష్కరే, జైషేలు ఉగ్ర దాడుల కోసం ఎంచుకున్నాయని తెలిసింది. ఉగ్ర సంస్థల కుట్ర సమాచారం వెల్లడికావడంతో నిఘా సంస్థలు అప్రమత్తమయ్యాయి. దాదాపు 10000 మంది పోలీసులు బందోబస్తు విధుల్లో ఉండగా, వేయి ఫేషియల్ రికగ్నిజేషన్ కెమెరాలు, యాంటీ డ్రోన్ సిస్టమ్‌లు, ఇతర నిఘా పరికరాలను రంగంలోకి దించారు. 15న ప్రధాని జాతిని ఉద్దేశించి ప్రసంగించే ఎర్రకోట పరిసర ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు.

## జాతీయజెండాను ఎగురవేయాల్సిందే

న్యూఢిల్లీ, ఆగస్టు 14 : ప్రతి ఏడు ఆగస్టు 15వ తేదీన భారత స్వాతంత్య దినోత్సవాన్ని జరుపు కోవడం పరిపాటి. ఇందుకోసం చిన్నా పెద్ద తేడాలేకుండా జండాలు కొనుగోలు చేస్తారు. కాగితాలు, ప్లాస్టిక్ తో తయారుచేసిన జెండాలు కొన్ని కోట్ల కొద్దీ తయారవుతాయి, అమ్ముడవుతాయి. వీటిని కొనుగోలు చేసేవరకు సరే కానీ, ఆ తరువాత ఈ జెండాలు రహదారుల మీదా, చెత్తబుట్టల దగ్గరా దర్శనమిస్తుంటాయి. ఎంతో గౌరవించాల్సిన జెండాను ఇలా ఎవరైనా చెత్తబుట్టలో కానీ, రహదారులమీద కానీ ఇష్టానుసారంగా పారేయడం చట్టరీత్యానేరం. చాలామంది తెలిసీ తెలియక జెండా విషయంలో తప్పులు చేస్తుంటారు. జెండాలు పట్టుకుని సెల్ఫీలు దిగాక ,ఆ తరువాత జెండాను పారేస్తుంటారు. పొరపాటున ఇలా ఎవరైనా జెండాను రహదారుల మీద, చెత్తబుట్టలలో పడేస్తుంటే అది జాతీయ జెండాను అగౌరవపరిచినట్టు అవుతుంది. దీనికి మూడేళ్ళ జైలు శిక్ష, జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అలా జరగకుండా ఉంటాలంటే.. జెండాను పాతిపెట్టడం, లేదా జెండాను దహనం చేయాలి. ఈ రెండింటికి కూడా నిబంధనలు ఉన్నాయి. పాడైపోయిన జెండాను పాతిపెట్టడానికి మొదట పాడైన జెండాలను సేకరించాలి. వీటన్నింటిని మడతపెట్టి ఒక చెక్కపెట్టెలో పెట్టి భూమిలో పాతిపెట్టాలి. ఆ తరువాత కొద్ది నిమిషాల పాటు మౌనం పాటించాలి. జెండాను నేరుగా భూమిలో పాతిపెట్టడం చట్టరీత్యా నేరం. జెండాను భూమిలో పాతిపెట్టడమే కాకుండా దహనం కూడా చేయవచ్చు. దీనిప్రకారం జెండా దహనానికి శుభ్రమైన ప్రాంతాన్ని ఎంచుకోవాలి. అక్కడ మంట వేయాలి. జెండాలను సరిగ్గా మడతపెట్టి మండుతున్న అగ్ని మధ్యలో ఉంచాలి. జెండాను దహనం చేసేటప్పుడు దాని చివరల నుండి అగ్గిలో కాల్చడం చట్టరీత్యా నేరం. సగౌరవంగా మడతపెట్టి మరీ దహనం చేయాలి. జెండాలను పాతిపెట్టినా, దహనం చేసినా ఒక వీరుడికి ఎలా అయితే అంతిమవీడ్కోలు చెబుతారో అలాగే జెండాకు కూడా వీడ్కోలు చెప్పాలి. అలాగే జాతీయ జెండాలను ఏ ప్రదేశాల్లోనూ అలంకరణ కోసం ఉపయోగించకూడదు. త్రివర్ణపతాకంతో దేన్నీ కవర్ చేయడానికి ఉపయోగించకూడదు. హ్యాండ్ కర్చీప్ లు, లోదుస్తులు వంటి వాటిపై జాతీయ జెండాను ముద్రించకూడదు, అలాంటివి చేసి వాడకూడదు. త్రివర్ణపతాకాన్ని నడుముకింద ధరించే ఎలాంటి దుస్తులపైనా రూపొందించకూడదు. ఇవి తెలుసుకుని జెండాలను వాడాల్సి ఉంటుంది.

## ఏం జేసిండ్రో చెప్పి ఓట్లడుగుండ్రి.

(మొదటిపేజీ తరువాయి)

దుర్భిక్షం ఉండేదని, ఇప్పుడు మిషన్ కాకతీయతో చెరువులన్నీ బాగుపడి భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు. 24 గంటల కరెంటుతో రైతులు మంచి పంటలు పండిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే ధరణి, రైతుబంధు, రైతుబీమా, దళితబంధు.. అన్నీ పోయి దళారుల రాజ్యం వస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు, కాలిన మోటార్లతో రైతులు పడ్డ కష్టాలను గుర్తు తెచ్చుకుని ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. గడపగడపకు కాంగ్రెస్ అంటూ తిరుగుతున్న షబ్బీర్‌అలీ లాంటి నాయకులు యాభై ఏండ్లలో ఏం పీకిండ్రని మంత్రి నిలదీశారు. షబ్బీర్ మంత్రిగా ఉండి కామారెడ్డిని జిల్లా చేయలేదని, కామారెడ్డికి మెడికల్ కాలేజీ తీసుకురాలేదని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు తాము అధికారం వెలగబెట్టి ప్రజలకు ఏం జేసింద్రో చెప్పి ఓట్లడగాలని పేర్కొన్నారు. ధరల పెరుగుదల పాపం కేంద్రంలోని బీజేపీదేనన్నారు. కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేసే గొప్పనాయకుడని చెప్పారు. రాష్ట్రంలో వెయ్యి ఒక్క గురుకులాలు తీసుకువచ్చి పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యనందిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రెండొందలు ఉన్న పింఛన్ను తాము రూ.2 వేలకు, ఐదొందలు ఉన్న పింఛన్ రూ.నాలుగు వేలకు చేశామని తెలిపారు.

### అప్పుడు ఏది కావాలన్నా ఢిల్లీని అడగాల్సిందే..

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంది కాబట్టే కేసీఆర్ తాను ఏది చేయాలన్నా కేబినెట్ మీటింగు పెట్టి నిర్ణయం తీసుకుంటాడని, అదే కాంగ్రెస్, బీజేపీలు అధికారంలోకి వస్తే ఏది కావాలన్నా ఢిల్లీని అడగాల్సి ఉంటుందని కేటీఆర్ చెప్పారు. బేకార్గాళ్లు, చేతగానోళ్లు, ఢిల్లీ గులామోళ్లు మనకవసరమా? అంటూ ప్రశ్నించారు. సభలో మంత్రి ప్రశాంత్రెడ్డి, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## భూముల అమ్మకంతో భవిష్యత్ అంధకారం

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించింది. ఇదేనా ధనిక రాష్ట్రం ప్రగతి అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మండిపడ్డారు. సీఎం కేసీఆర్ భూముల అమ్మకం..ఇళ్ళు కూల్చి పందిరి వేసినట్లు ఉందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ధనిక రాష్ట్రం అని చెప్పి పదేపదే బీఆర్ఎస్ నేతలుచెప్పుతుంటారని, భూముల అమ్మకం అంటే ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మారుస్తున్నారని, ప్రభుత్వ సొమ్మును ఆగంట్లో అమ్మడం అనేది దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. సంపద సృటించాలి కానీ.. అమ్ముకుంటే పోతే వ్యవస్థలు కుప్ప కులుతాయన్నారు. భూములు అమ్ముకుంటే పోతే వ్యస్థ పతనానికి నాంది అని, సీఎం కేసీఆర్ 80వేల పుస్తకాలు చదివింది దీనికోసమేనా..? అని ప్రశ్నించారు. భవిష్యత్తుకు, భావితరాలకు ఉపయోగోపడాల్సిన భూములను అమ్మడం సరైన నిర్ణయం కాదని కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి కార్యాలయానికి 10 ఎకరాలు భూమిని ఇచ్చిందని, ప్రజలకు ఉపయోగ పడే సైన్స్ సిటీకి మాత్రం భూమి ఇవ్వమంటే ఇవ్వరని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు కుమ్మక్కయి అక్రమంగా భూములు పంచుకుంటున్నారని ఆరోపించారు. అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు 11 ఎకరాలు, ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్‌కు 10 ఎకరాలు ఇచ్చారని, రెండు పార్టీలు కుమ్మక్కయి కలసి పని చేస్తున్నాయని విమర్శించారు. ఇంకా సిగ్గు లేకుండా కాంగ్రెస్ పార్టీకి ఏ పద్ధతిలో భూమి ఇచ్చామో.. అదే పద్ధతిలో బీఆర్ఎస్‌కు ఇస్తున్నామని జీవో కూడా ఇచ్చారని విమర్శించారు. గతంలో రాజశేఖర్ రెడ్డి భూములు అమ్మితే ప్రస్తుత మున్సిపాలిటీ మంత్రి కేటీఆర్ వ్యతిరేకించారని, అధికారంలోకి రాగానే మళ్ళీ భూములు అమ్ముతున్నారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు

## 19న మెదక్‌లో కేసీఆర్ పర్యటన

హైదరాబాద్, ఆగస్టు 14 (మనం న్యూస్):రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 19న మెదక్ జిల్లాలో పర్యటించ నున్నారు. పర్యటనలో సమీకృత కలెక్టరేట్ భవనంతో పాటు జిల్లా పోలీస్ కార్యాలయంతో పాటు బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని సైతం ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యాలయాల పనులను సందర్శించి పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆ తర్వాత బహిరంగ సభ జరిగే ప్రదేశాన్ని పరిశీలించారు. సభకు తరలివచ్చే వారి కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని నేతలకు సూచించారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, భూపాల్ రెడ్డి, క్రాంతి కిరణ్, ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి, కలెక్టర్, ఎస్పీతో పాటు ఇతర ఉన్నత అధికారులు ఉన్నారు.

## గోల్కొండ ముస్తాబు

(మొదటిపేజీ తరువాయి)

అనుమతించనున్నారు. కాగా, ఇండిపెండెన్స్‌డే సందర్భంగా గోల్కొండ కోటలో ఏర్పాట్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పరిశీలించారు.

## అన్ని కులాలకు రిజర్వేషన్ ఫలాలు అందటం లేదు

(మొదటిపేజీ తరువాయి)

అని తెలిపాడు. ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చిలికల సమస్య కాదు.. దళితుల మధ్య జరుగుతున్న అసమానతలు సరిద్దిద్దే ప్రయత్నం మాత్రమే అని ఆయన వెల్లడించారు. వర్గీకరణ అంశం.. సామాజిక అంశంగా గుర్తించిందే కాంగ్రెస్.. అన్ని కులాలకు రిజర్వేషన్ ఫలాలు అందటం లేదని లోకూర్ కమిటీని కాంగ్రెస్ వేసిందని మంద కృష్ణ అన్నారు. వర్గీకరణ అమలు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సుప్రీంకోర్టు నిర్ణయంతో రద్దు అయ్యింది.. కానీ వర్గీకరణకి మద్దతుగా అసెంబ్లీలో తీర్మానం చేశారని ఆయన పేర్కొన్నాడు. ఎస్సీ వర్గీకరణకు కమిషన్లు వేసిన కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు బిల్లు పెట్టలేదు అని మంద కృష్ణ అన్నారు.. బీజేపీ వర్గీకరణ చేస్తా అన్నది చెయ్యలేదు.. బీజేపీ మీద ఒత్తిడి పెంచండి అని రాహుల్ గాంధీని కలిశాను అని ఆయన తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒత్తిడి పెంచండి అంటూ లేఖ ఇవ్వలేదు.. కనీసం తెలంగాణ ఎంపీలు కూడా వర్గీకరణ విషయం అడగలేదు.. కోమటిరెడ్డి, ఉత్తమ్ బయట మద్దతు ఇస్తున్నారు.. కానీ పార్లమెంట్లో కనీసం మాట్లాడలేదు అని మంద కృష్ణ మాదిగా అన్నారు. మొన్న పార్లమెంట్‌లో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు వర్గీకరణ విషయం ఎందుకు ప్రస్తావించలేదు అని ఆయన అడిగారు. మాకు లిప్ సింపతినేనా..? అసెంబ్లీలో కేసీఆర్‌ని భట్టి కూడా అడగలేదు.. అలాంటప్పుడు మేము ఎలా మద్దతి ఇవ్వాలి అని మంద కృష్ణ మాదిగ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే సపోర్ట్ ఇస్తామని చెప్పాడు.. భవిష్యత్ కార్యచరణ ఉంటుంది అని మాట ఇచ్చారు.. వర్గీకరణకి మద్దతు ఇస్తే.. మేము అండగా ఉంటామని మంద కృష్ణ మాదిగ తెలిపారు.

## మోకిలలో భూముల అమ్మకాలు

హైదరాబాద్, ఆగస్టు 14 (మనం న్యూస్): హైదరాబాద్ నగర శివార్లలో మరో భారీ భూవేలానికి హెచ్ఎండీఏ సిద్ధమవుతోంది. మోకిల ఫేజ్2 భూముల వేలానికి హెచ్ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేసింది. 300 ప్లాట్లలో 98,975 గజాలను అమ్మకానికి పెట్టింది. ఈ లే ఔట్‌లో 300 నుంచి 500 గజాల ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. ఈనెల 21వ తేదీ వరకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించారు. రూ. 1,180 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. వేలంలో పాల్గొనే వారు రూ. లక్ష డిపాజిట్ చేయాలి. చదరపు గజానికి రూ. 25 వేలుగా కనీస ధర నిర్ణయించింది హెచ్ఎండీఏ. 98,975 గజాల అమ్మకంతో రూ. 800 కోట్లు రావొచ్చని హెచ్ఎండీఏ అంచనా వేస్తోంది. మోకిల ప్లాట్లు తొలి విడత వేలంలో గరిష్టంగా గజానికి రూ. 1.05 లక్షలు పలికాయి. కనిష్ఠంగా గజానికి రూ. 72 వేలు పలికాయి.

## చెరుకు శ్రీనివాస్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తాం

- ఎల్లారెడ్డిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు
- మండల అధ్యక్షుడు అక్కం స్వామి ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక



తొగుట, ఆగస్టు 14, మనం న్యూస్: దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని ఎల్లారెడ్డిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ సభ్యులు తెలిపారు. దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి ఆధ్వర్యంలో జిల్లా నాయకులు గాంధారి నరేందర్‌లతో కలిసి ఎల్లారెడ్డిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కనికి స్వామి, ఉపాధ్యక్షులుగా చెట్టి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సిగిరి కనకయ్య, యూత్ ప్రెసిడెంట్‌గా కనికి బయ్యన్న చందు, కిసాన్ సెల్ ప్రెసిడెంట్‌గా ఛత్రి స్వామి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా రాంపురం స్వామి, సోషల్ మీడియా కన్వీనర్‌గా బైతి ప్రవీణ్, మైనార్టీ ప్రెసిడెంట్‌గా మహమ్మద్ ఫరీద్, బూత్ ఏజెంట్‌లుగా బైతి స్వామి, గొరోల్ల యాదయ్య, సలహాదారుగా దేవునూరి రామయ్యను నియమించారు. అనంతరం తొగుట మండల కార్యదర్శిగా చెరుకు బాల్‌రెడ్డి, ఎస్సీసెల్ వైస్ ప్రెసిడెంట్‌గా రాంపురం రమేష్‌లను నియమించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిరంజన్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల కృష్ణ, కాసర్ల నర్సింలు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్



సిద్దిపేట అర్బన్, ఆగస్టు 14, మనం న్యూస్: ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను, ఫిర్యాదులను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. ప్రజావాణిలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను, విజ్ఞప్తులను అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆమె స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ఆర్జీల పరిష్కారాలను శుక్రవారంలోపు తెలియజేయాలన్నారు. సోమవారం మొత్తంగా 46 ఆర్జీలు వచ్చాయని తెలిపారు. అధికారులు విధిగా ప్రతి సోమవారం జరిగే ప్రజావాణికి తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

కొండపాక, ఆగస్టు 14, మనం న్యూస్‌: గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన కొండపాక మండలం నాగులబండ వద్ద ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. త్రీ టౌన్ సిఐ భాను ప్రకాష్ తెలిపిన వివరాల ప్రకారం కొండపాక మండలం అంకిరెడ్డిపల్లికి చెందిన అన్వర్ భాష మోటార్ సైకిల్‌పై సిద్దిపేట నుండి స్వగ్రామం అంకిరెడ్డిపల్లికి తిరిగి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

- ఏఐఎస్‌బి జిల్లా అధ్యక్షుడు పుల్లని వేణు



చేర్యాల, ఆగస్టు 14, మనం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్‌బి జిల్లా అధ్యక్షులు పుల్లని వేణు డిమాండ్ చేశారు. చేర్యాల మండలంలోని ప్రైవేటు కళాశాలలో సోమవారం నూతన కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తుందన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో తెరాస ప్రభుత్వాలు పూర్తిగా విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారమే ఏఐఎస్‌బి ధ్యేయమని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి మాట తప్పిందన్నారు. అనంతరం సుమిత్ర జూనియర్ కళాశాల కమిటీ మహిళా విభాగం నుండి, పురుషుల విభాగం నుండి నంద సంధ్య, శివాణి, శ్రావణి, అక్షయ, అక్షిత, సుల్తానా, సాయితేజ, సతీష్, రాజశేఖర్, హరీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాయి కిరణ్‌రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి







- సెప్టెంబర్ 15 లోపు ప్రారంభానికి సిద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేట, ఆగస్టు 14, మనం న్యూస్ ప్రతినిధి: ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామ పరిధిలో నిర్మిస్తున్న వేయి పడకల ప్రభుత్వాసుపత్రి పనులను కలెక్టర్ సోమవారం పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ ఏజెన్సీ, టిఎస్ఎంఎస్ఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో ఆసుపత్రిలో కలియతిరుగుతూ నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగం పెంచాలని సూచించారు. నిర్మాణంలో ఎలాంటి లోటు పాట్లు జరగకుండా భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిర్మాణం చేపట్టాలన్నారు. నీటి సదుపాయం, విద్యుత్ కనెక్షన్, ఆసుపత్రి చుట్టూ కాంపౌండ్ వాల్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి సెప్టెంబర్ 15వ తేదీ లోపు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఎంహెచ్‌ఓ డా. కాశీనాథ్, టిఎస్ఎంఎస్ఐడిసిడిఈ విశ్వప్రసాద్, ఈఈ శ్రీనివాస్, కాంట్రాక్టర్ బాపినీడు, మెడికల్ కళాశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి

- సీసీ రోడ్లు, మురికి కాలువలకు త్వరలోనే నిధుల మంజూరు
- ఎమ్మెల్యే రఘునందన్‌రావు
- 108 వాహనంతోపాటు, నూతన బస్టాండ్ త్వరలోనే పూర్తి
- ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



మిరుదొడ్డి, ఆగస్టు 14, మనం న్యూస్: గ్రామాభివృద్ధిలో పార్టీలకు అతీతంగా ముందుండి అభివృద్ధి చేసుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రజాప్రతినిధులతో కలిసి ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిరుదొడ్డి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ భవనం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అలాంటి ఇబ్బందులు తొలగి పోయాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. గ్రామంలో మురికి కాలువలు, సిసి రోడ్ల సమస్య ఉందని స్థానిక సర్పంచ్ రాములు, పిహెచ్‌సిని 24 గంటల ఆరోగ్య కేంద్రంగా మార్చాలని, 108 వాహనాన్ని మిరుదొడ్డి మండల కేంద్రానికి కేటాయించాలని, అసం పూర్తిగా ఉన్న కొత్త బస్టాండ్ నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని ఎంపిటిసి – 1 సుతారి నర్సింలు ఎమ్మెల్యే, ఎంపి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాట్లాడుతూ సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటల ఆరోగ్య కేంద్రంగా మార్చడంతోపాటు 108 వాహనం సమకూర్చడంతో పాటు అసంపూర్తిగా ఉన్న నూతన బస్టాండ్‌ను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాలకవర్గ సభ్యులు ఎంపి, ఎమ్మెల్యేను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్, బీజేపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'హస్త'వాసి తెలిసిన 'డాక్టర్'

- అనతి కాలంలోనే కాంగ్రెస్‌లో తనదైన ముద్ర
- సేవా కార్యక్రమాలతో ప్రజల్లో ఆదరణ
- పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర
- సిద్దిపేట కాంగ్రెస్ టికెట్ రేస్‌లో డా. సూర్యచంద్ర వర్మ



సిద్దిపేట, ఆగస్టు 14, మనం న్యూస్ ప్రతినిధిః నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ కుటుంబమే అతనిది.... చదువుకునే వయసు నుంచే రాజకీయాల పట్ల ఆసక్తి... తండ్రి బాటలో పయనిస్తూ రాజకీయ ఓనమాలు నేర్చుకున్నాడు. రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్నప్పటికీ తనకు ఎంతో ఇష్టమైన వైద్య వృత్తిని పూర్తి చేయాలని సంకల్పించాడు. అనుకున్నట్టే దంత వైద్యుడిగా స్థిరపడ్డాడు. వైద్యుడిగా కొద్దిమందికి మాత్రమే సేవ చేయవచ్చు. రాజకీయాల్లో అయితే మరెంతో మందికి సహాయ పడవచ్చనే ఆలోచనలతో తనదైన శైలిలో కాంగ్రెస్ నియోజకవర్గ రాజకీయాల్లో ముందుకెళ్తున్నాడు డా. లక్కరసు సూర్యచంద్ర వర్మ. సిద్దిపేట ఒకప్పటి కాంగ్రెస్ కంచుకోట. దశాబ్దాలుగా కాంగ్రెస్‌కు కనీస డిపాజిట్ దక్కిందీ లేదు. అయితే కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే కాంగ్రెస్ పార్టీ సత్తా ఏమిటో చూపుతానని అభ్యర్థిగా అవకాశం ఇవ్వకున్నా కాంగ్రెస్ పార్టీ కోసమే పని చేస్తానంటూ అందరినీ కలుపుకుపోతున్న యువ వైద్యుడు డా. సూర్యచంద్ర వర్మ. తన తండ్రి లక్కరసు ప్రభాకర్ వర్మ సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ తనదైన శైలిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పని చేస్తూ ప్రజాప్రతినిధిగా పార్టీ బాధ్యతలను కూడా సమాంతరంగా మోస్తూ కాంగ్రెస్ పార్టీ బలానికి కారణమయ్యాడు. తండ్రి బాటలో పయనిస్తూ యువత రాజకీయాల్లోకి వస్తేనే సమాజంలో మార్పు తీసుకురావచ్చన్న సత్సంకల్పంతో అత్యంత సౌమ్యుడిగా పేరున్న డా. సూర్యచంద్ర వర్మ జిల్లా ఓబిసి సెల్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూనే నియోజకవర్గ పరిధిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు.

### -సేవా కార్యక్రమాలకే ప్రాధాన్యత

వైద్యుడిగా సిద్దిపేటలో స్థిరపడిన డా. సూర్యచంద్ర ఎదుటి వారి ఆపదలో భాగస్వామ్యం కావడం మొదటి నుంచి అలవాటు. ఎవరికి ఏ కష్టం వచ్చినా చేతనైన సాయం చేస్తూ తోడు నీడగా నిలుస్తూ వస్తున్నాడు. కోవిడ్ సమయంలోనూ పేదవారికి అండగా నిలిచి నిత్యావసర సరుకులను అందించడంతో ప్రజల్లో మంచి ఆదరణ లభించింది. డాక్టర్‌గా మంచి అనుభవం ఉన్న సూర్యచంద్ర హెల్త్ క్యాంప్‌లను ఏర్పాటు చేసి తనవంతుగా పేద ప్రజలకు వైద్య సేవలందించారు. రాబోయే రోజుల్లోనూ విరివిగా హెల్త్ క్యాంప్‌లను నిర్వహిస్తూ అండగా ఉంటానని ధీమాగా చెబుతున్నాడు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా, చిన్నప్పటికీ నుండి రాజకీయాల పట్ల ఆసక్తిగా ఉన్నప్పటికీ చదువు పట్ల ఉన్న శ్రద్ధతో కొంత కాలంగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండి వైద్య విద్యను అభ్యసించాడు. 2009 సంవత్సరంలో తన వైద్య విద్యను పూర్తి చేసి దంతవైద్యుడిగా సేవలందిస్తున్నారు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గ కాంగ్రెస్‌లో కీలక భూమిక పోషిస్తూ విరివిగా కార్యక్రమాలను నిర్వహించడంలో సక్సెస్ అయ్యాడనే చెప్పవచ్చు. పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా తనదైన శైలిలో విజయవంతం చేయడంలో సఫలీకృతులయ్యారు. ఎంతో మంది సీనియర్లు కలిగిన నియోజకవర్గంలోని నాయకులను ఒక్కొక్కరిగా కలుస్తూ అందరినీ ఒప్పిస్తూ ఎలాంటి వివాదాలకు తావు లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు.



### -సూపర్ సక్సెస్... బిసి డిక్లరేషన్ సన్నాహక సమావేశం

రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా వడివడిగా అడుగులు వేస్తున్న రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో మరింతగా వెళ్లేందుకు సరికొత్త కార్యక్రమాలతో ముందుకు వెళ్తుంది. యూత్ డిక్లరేషన్, రైతు డిక్లరేషన్‌లు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అతి కొద్ది రోజుల్లోనే బిసి డిక్లరేషన్‌పై తమ స్టాండ్‌ను వినిపించబోతున్నారు. ఇందులో భాగంగా తొలిసారిగా ఓబిసి సెల్ రాష్ట్ర ఛైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ నేతృత్వంలో సన్నాహక సమావేశాన్ని సిద్దిపేటలో నిర్వహించారు. కార్యక్రమాన్నంతా తన భుజాలపై వేసుకొని బిసి డిక్లరేషన్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయడంతో అందరి దృష్టిని తిప్పుకోగలిగాడు సూర్యవర్మ.

### -అవకాశమిస్తే సత్తా చాటుతా

సిద్దిపేటలో ఉద్దండులు ఆయా పార్టీల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వారిని ఎదుర్కోవడం అంత సులువేమీ కాదు.... వార్ వన్ సైడ్... అని అసలే చెప్పను. కానీ 15 సంవత్సరాలుగా ప్రత్యక్షంగా సిద్దిపేట ప్రజల జీవితాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశానని, అవకాశం ఇస్తే సత్తా చాటుతానంటున్నాడు సూర్యవర్మ. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ పెరిక కులానికి అవకాశం ఇవ్వలేదని, ఈసారి ఎలాగైనా సిద్దిపేట నుండి తనకు అవకాశం వస్తుందన్న నమ్మకం ఉందని, పార్టీ అధిష్టానం ఆశీర్వదిస్తే సిద్దిపేటలో సత్తా చాటుతానంటున్నాడు సూర్యవర్మ.

### -పార్టీ టికెట్ ఎవరికిచ్చినా ఓకే

కాంగ్రెస్ పార్టీలో తమ కుటుంబం దశాబ్దాల కాలంగా అనుబంధంగా ఉందని, ఇదే బలంతో టికెట్ కావాలని కోరుకుంటున్నానన్నారు. ఎంతో మంది సిద్దిపేటలో కాంగ్రెస్ నుండి టికెట్ పొందేందుకు అర్హులేనని, అయితే అవకాశం ఇస్తే అందరినీ కలుపుకుపోతూ సత్తా చాటుతానని, పార్టీ మరే కారణం చేతనైనా టికెట్ ఇవ్వకున్నా పార్టీలోనే ఉంటానని, ఎవరికి టికెట్ ఇచ్చినా పార్టీ విజయం కోసమే శాయశక్తులా కృషి చేస్తానంటున్నాడు డా. సూర్యవర్మ.

## దాడులతో భయపెట్టాలని చూస్తే సహించేది లేదు

- రోజురోజుకు పెరుగుతున్న బీజేపీ నాయకుల ఆగడాలు
- కార్యకర్తను పరామర్శించిన ఎంపీ ప్రభాకర్‌రెడ్డి



మిరుదొడ్డి, ఆగస్టు 14, మనం న్యూస్: బిఆర్ఎస్ నాయకులపై దాడులు చేసి భయపెట్టాలని చూస్తే సహించేది లేదని మెదక్ ఎంపి కొత్తప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో తెరాస కార్యకర్తపై ఎమ్మెల్యే రఘునందన్‌రావు అనుచరులచే దాడి చేయబడిన బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపి పార్టీ నాయకుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని మండిపడ్డారు. అధికారంలోకి రావడానికి ప్రజలపై గుండాయిజం చేయడం సిగ్గుచేటన్నారు. బీజేపి పార్టీ కార్యకర్తలకు గుండాయిజం, రౌడీయిజం, పార్టీలో చేరినప్పటి నుండే అలవాటు చేస్తారని ఎద్దేవా చేశారు. టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై దాడి చేసిన బీజేపి నాయకులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. ఆయన వెంట సోలిపేట సుజాతతోపాటు మిరుదొడ్డి మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఇచ్చిన హామీ మేరకు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- రెడ్డి ఐక్య వేదిక జిల్లా నాయకులు తోకల శ్రీనివాస్‌రెడ్డి



మిరుదొడ్డి, ఆగస్టు 14, మనం న్యూస్‌: రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు కోసం ప్రభుత్వాలు ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ఎన్నికల తర్వాత మర్చిపోవడం చాలా దారుణమని రెడ్డి ఐక్యవేదిక జిల్లా నాయకులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో మంత్రుల ఇండ్ల ముట్టడి కోస వెళ్తే అప్రజాస్వామికంగా పోలీసుల చేత అరెస్టులు చేయించడం సరికాదన్నారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రభుత్వం రెడ్డి ఐక్య వేదిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇదే రీతిలో వ్యవహరిస్తే రానున్న ఎన్నికల్లో రెడ్డి ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదిస్తామన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



చేర్యాల, ఆగస్టు 14, మనం న్యూస్: చేర్యాల మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నిధుల నుండి విడుదలైన రూ.5 లక్షలతో స్థానిక ఎస్సీ వాడలో సిసి రోడ్డు నిర్మాణానికి సోమవారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రం ముందుకు దూసుకుపోతుందన్నారు. గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే, మంత్రి, సీఎం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కమర్ సుల్తానా, ఉప సర్పంచ్ మీసా రవితేజ, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవ్య, వార్డు సభ్యులు మేడిపల్లి ప్రసన్న, అవధూత కిష్టయ్య, గ్రామస్తులు నగేష్, చంద్రమౌళి, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమ నిబంధనలపై అవగాహన ఉండాలి

- జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

వరంగల్, ఆగస్టు 14, మనం ప్రతినిధి : రానున్న సాధారణ ఎన్నికల దష్ట్యా ఎన్నికల నిర్వహణకై నియమించిన నోడల్ అధికారులు ఎన్నికల నియమ నిబంధనలపై అవగాహన ఉండాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికలకు గాను తూర్పు నియోజకవర్గమునకు సంబందించి జిడబ్ల్యూఎంసీ కమిషనర్ రిజ్వాన్ బాషా, వర్దన్నపేటకి సంబందించి అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, నర్సంపేట నియోజకవర్గమునకు సంబందించి ఆర్‌డిఓ క్రిష్ణవేణి ఆర్ఓ లుగా వ్యవహారిస్తారని కలెక్టర్ అన్నారు. ఎన్నికలకు సంబంధమైన వివిధ బాధ్యతల నిర్వహణకు నియమించిన నోడల్ అధికారులకు వచ్చే సార్వత్రిక ఎన్నికల నిర్వహణ, విధి విధానాలపై కలెక్టర్ వివిధ అంశాల వారీగా వివరంగా తెలిపారు. జిల్లాలో ఎన్నికల విధుల నిర్వహణకి సంబందించి 16 అంశాల వారీగా జిల్లా స్థాయిలో, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో నోడల్ అధికారులను నియమించామని కలెక్టర్ తెలిపారు. మ్యాన్ పవర్, శిక్షణ, మెటీరియల్ మేనేజ్‌మెంట్, రవాణా నిర్వహణ, కంప్యూటరైజేషన్, స్వీప్ కార్యక్రమాలు, శాంతి భద్రతలు, ఈవీఎంల నిర్వహణ, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ, బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్, మీడియా, కమ్యూనికేషన్ ప్లాన్, ఓటరు జాబితా, ఓటర్ హెల్ప్ లైన్ తదితర అంశాలకి వివిధ శాఖల అధికారులను నోడల్ అధికారులుగా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతీ నోడల్ అధికారి వారికి అప్పగించిన బాధ్యతల పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈసిఐ నుండి వచ్చే గైడ్ లైన్స్ ని ఎప్పటికప్పుడు తెలుసుకొని అప్‌డేట్‌గా ఉండాలన్నారు, ఎలక్షన్ కి సంబందించి వచ్చే ప్రతీ సర్క్యులర్‌లకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి అలర్ట్‌గా ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబందించి విధి విధానాలను క్షుణ్ణంగా ఇప్పటి నుండే అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి అనుమానాలు ఉన్న ఆర్ఓ లను అడిగి అయిన లేదా ఎలక్షన్ సెల్‌లోగాని, ఈసిఐ వెబ్ సైట్ లో గాని తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్‌లు అశ్విని తానాజీ వాకాడే, శ్రీ వత్స, ఆర్‌డిఓలు, జిల్లా స్థాయి, మండల స్థాయి నోడల్ అధికారులు పాల్గొన్నారు.






## ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్లో ఘనంగా పుపిల్ లీడర్ ఎన్నికలు (మాక్ ఎలక్షన్స్)



హసన్‌పర్తి, ఆగస్టు 14, మనం న్యూస్ : హసన్‌పర్తి మండలంలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 65 డివిజన్ ఎల్లాపూర్ శివారులో గల ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్లో సోమవారం పుపిల్ లీడర్ ఎన్నికలు (మక్ ఎన్నికలు) ఎన్నికలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారని హెడ్ బాయ్ అభ్యర్థులు జె స్టాలిన్, టి విష్ణువర్ధన్‌రెడ్డి, బి సాయి చరణ్, ఈ రాందేవ్, కే వశీకర్ రెడ్డి, జి రుశ్వర్ రావు, హెడ్ గర్ల్ అభ్యర్థులు పి శరణ్య రెడ్డి, ఎన్ రిషిత, సిహెచ్ సంజనా రెడ్డి, ఎల్ అక్షిత, నామినేషన్ వేశారని తెలిపారు. 11 తేదీనా నామినేషన్ వేయగా ,12వ తేదీ ఉపసంహరణ గడుపు ఆ తర్వాత అభ్యర్థులకు గుర్తులు కేటాయించగా అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా పాఠశాల కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి వ్యవహరించగా సిహెచ్ హారికారెడ్డి డి వాదేవ రెడ్డిలు అధ్యక్షత వహించారు. ఎన్నికల కమిషనర్లుగా బి సారంగ పాణి ,అశోక్ కుమార్ రెడ్డి వ్యవహరించారు. ఈ ఎన్నికలలో 620 మంది విద్యార్థులు విద్యార్థులు బోధన బోధ నేతల సిబ్బంది ఓటింగ్‌లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నట్లు చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎలాగైతే ప్రజల చేత, ప్రజల కొరకు, ఎన్నుకోబడిన నాయకుడి చేత ప్రజా పరిపాలన చేయడమే ప్రజాస్వామ్యం అని అనుకుంటున్నాము ఇదే పద్ధతిని అనుసరిస్తూ తమ కళాశాలలో పుపిల్ లీడర్ ఎన్నికలను నిర్వహించామని తెలిపారు.

## స్పెషల్ అవార్డు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

- గోల్కొండ కోటలో నేడు స్పెషల్ అవార్డు అందుకోనున్న కొయ్యూరు ఎస్ఐ వి. నరేష్




మల్హర్, ఆగస్టు 14, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కొయ్యూరు పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్న వడ్లకొండ నరేష్ నేడు గోల్కొండ కోటలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా స్పెషల్ అవార్డును అందుకోనున్నారు. గత జూలై నెలలో కురిసిన భారీ వర్షాలకు కుంటలు, చెరువులు, వాగులు పొంగిపొర్లి ఆకస్మికంగా సంభవించిన వరదల్లో అనేక గ్రామాలు వరద నీటిలో చిక్కుకుపోగా అసాధారణమైన ధైర్య సాహసాలతో, విధుల పట్ల అంకిత భావంతో వరదల్లో చిక్కుకున్న అనేక మందిని జిల్లా పోలీసులు సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు, బాధితుల ప్రాణాలను, వివిధ శాఖల సమన్వయంతో కాపాడారు. కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పీవీ నగర్‌లో మానేరు నదిలో చిక్కుకున్న ఇద్దరిని కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ తన సిబ్బందితో కలిసి కాపాడారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా నేడు స్పెషల్ అవార్డును అందుకోనున్న కొయ్యూరు ఎస్ఐ వి. నరేష్‌ను జిల్లా, సబ్ డివిజన్ పోలీ

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని చల్ల పరామర్శ

కాటారం, ఆగస్టు 14, మనం న్యూస్ : కాటారం మండల కేంద్రంలోని గుమ్మల్లపల్లి గ్రామానికి చెందిన చల్ల మోహన్‌రెడ్డి కుమారుడు చల్ల అంజి అనారోగ్యంతో బాధపడుతూ, హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు .బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి సోమవారం పరామర్శించి, అంజి అనారోగ్యానికి గల కారణాలను తెలుసుకొని బాధితుడి తండ్రి మోహన్ రెడ్డికి ధైర్యం చెప్పి. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఈ సందర్భంగా నారాయణరెడ్డి ఆదేశించారు. అధికారులు, మండలంలోని వివిధ శాఖల అధికారులు, వివిధ పక్షాల రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## వైకుంఠ రథం ప్రారంభించిన వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి దంపతులు



స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 14, మనం న్యూస్ : తాటికొండ గ్రామంలో ఘనపూర్ స్టేషన్ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి తండ్రి చల్లా ప్రతాప్ రెడ్డి జ్ఞాపకార్థం 2.5 లక్షల వ్యయంతో తాటికొండ గ్రామనికి సర్పంచ్ ఘనపూర్ స్టేషన్ వైస్ ఎంపీపీ చల్లా ఉమాసుధీర్ రెడ్డి కోడలు కుమారుడు తాటికొండ గ్రామానికి వైకుంఠ రథం ప్రారంభించి, పూజా కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘనపూర్ స్టేషన్ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి తాటికొండ గ్రామ సర్పంచ్ చల్ల ఉమాదేవి మాట్లాడుతు గతంలో ఇచ్చినటువంటి మాట ప్రకారం రథాన్ని ప్రారంభించి గ్రామానికి అంకితం చేయడం జరిగింది, అదేవిధంగా గతంలో ఏ సర్పంచ్ చేయని విధంగా ఈ గ్రామానికి ఎంతో అభివద్ధి పనులు చేశామని ప్రభుత్వం నుండి వచ్చినటువంటి ప్రజా పంపిణీ కార్యక్రమాన్ని అదేవిధంగా ఇతర వాటిని సక్రమంగా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. మండలంలోని తాటికొండ గ్రామము చరిత్ర కలిగిన గ్రామమని ఇటువంటి గ్రామములో ఇంకా అభివద్ధి చేయాల్సిన అవసరమే ఎంతో ఉందని వారన్నారు రానున్న తరాలకు దిక్సూచిగా ఉండాలంటే ప్రభుత్వం నుండి ఇంకా నిధులు తేవాల్సిన అవసరం ఉన్నదని నా వంతుగా నేను కొంత మేరకు ప్రజల సహకారంతో వార్డు సభ్యుల సూచనలు సలహాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. వైకుంఠధామం ఎన్నికల ప్రచారంలో నేను ఈ వాగ్దానాన్ని చేశానని ఒక సంకల్పంతో ఈరోజు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారపాక రాములు, వార్డు సభ్యులు ఉమ్మగోని రమరాజు, మారాపాక పద్మ నాగరాజు, పండుగ లక్ష్మి అశోక్, మారపాక రేణుక ఎల్ల స్వామి, చల్లా నరసింహారెడ్డి, దామెర ఉపేంద్ర ఎల్లయ్య, బర్మా రాజయ్య, ఎడమ లావణ్య రమేశ్, కో ఆప్షన్ సభ్యులు కుంబోజు మల్లేశం మారపాక కిషన్ కుమార్, యుత్ నాయకులు బలిజ రాజు, అక్కినపల్లి రాజేందర్, తాడూరి సునీల్, అక్కెనపల్లి చిరంజీవి, ఎదునూరి రాజకుమార్, గ్రామ కరోబార్ ఎండి సలీమ్, వాటర్ మెన్ రచ్చ శ్రీనివాస్, పండుగ శ్రీకాంత్, భుక్యా గణేష్, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు జీడిగంటి వర్ణాచార్యులు పాల్గొన్నారు

# పోచమ్మతండాలో పర్యటించిన ఎమ్మెల్యే

- చల్లా ధర్మారెడ్డి
- ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు
- రూ.72.60 లక్షలతో గ్రామంలో పలు అభివద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవం
- రాష్ట్ర అభివద్ధే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి





వరంగల్ రూరల్, ఆగస్టు 14, మనం న్యూస్ : రాష్ట్ర అభివద్ధే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలన కొనసాగుతున్నదని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కేసీఆర్ కషి చేస్తున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం సంగెం మండలం పోచమ్మతండా గ్రామంలో వారు వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. పర్యటనలో గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన, రూ.52.60 లక్షలతో పోచమ్మ తండ, మహారాజ్ తండ, జారుబండ తండ, బోరింగ్ తండ లలో నూతనంగా వేసిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గారు...స్టేషన్ ఘన్పూర్‌కు పర్మినెంట్ ఎంసిని నియమించండి

- రైతులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు

స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 14, మనం న్యూస్ : స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రమైన ఘన్‌పూర్‌కు ఎంసి పర్మినెంట్‌గా లేకపోవడంతో టి అనేకమంది ఇబ్బందులకు గురవుతున్నారని ఇటు ప్రజాప్రతినిధులు, ప్రజలు, రైతులు జనగామ జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నందమూరి తారక రామారావు రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత మండల వ్యవస్థను ఏర్పాటు చేశారు అయితే ప్రతి మండలానికి ఎంసిని ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములు ఇతర భూములను సరి చేసేందుకు నియమించిన ఎంసిలు కాలక్రమేనా మండలానికి కాదు నియోజకవర్గానికి కూడా ఒకరు లేకుండా పోయారు దీంతో మండల కేంద్రాలలో భూ పంచాయతీలు ఎక్కువయ్యాయి కొన్ని చోట్ల భూముల తగాదాలు తేలకపోవడంతో మర్డర్లు కూడా జరిగాయి స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గమే కాకుండా అన్ని శాఖల అధికారులు ఇక్కడికి వచ్చారు అయితే ముఖ్యంగా స్టేషన్ ఘన్పూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఎంసి లేకపోవడంతో ఇంచార్జి ఎంసిలతో కాలయాపన చేస్తున్నారు. ఘన్‌పూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ఉన్నత వర్గాలకు చెందిన వారు ఆక్రమణకు గురవుతా ఉంటే ఆక్రమణ చేసుకుంటా ఉంటే ఎంతోమంది తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రాలు అందించిన పట్టించుకున్న పాపాన పోలేదు ఇక ప్రైవేటు వ్యక్తులు రైతులు కూడా ఎంసి ద్వారా తమ లెక్కలను భూతగాదాలను పరిష్కరించుకుందామని అర్జీ పెడితే దానికి దాఖలాలు కూడా లేవని విమర్శలు చేస్తున్నారు ఇటీవల కాలంలో పాముకూరు, కొత్తపెల్లి, ఘన్పూర్, శివునిపల్లి, తాటికొండ, చాగల్లు ఇలాంటి గ్రామాలలో భూతగాదాలకు గొడవై పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నప్పటికీ పరిష్కారం కావడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు అయితే వీటికి పరిష్కారం మార్గం చూపాలంటే ప్రభుత్వ ఎంసి ఉంటే కొంత మేలు జరుగుతుందని ఆశపడిన రైతులకు నిరాశే మిగులుతుంది కావున జనగామ జిల్లా కలెక్టర్ వెంటనే పర్మినెంట్ ఎంసి ని నియమించాలని కోరుతున్నారు

### ఇబ్బందులు పడుతున్నది వాస్తవమే .............

ఇదే విషయాన్ని గతంలో తహసిల్దార్ కార్యాలయం వెళ్లి అడిగితే మేము చేసేది ఏమీ లేదు ఇక్కడ ఇంచార్జి ఎంసి మాత్రమే ఉన్నారని వారి తోటే పనులు చేయించుకుంటున్నామని అయితే రెండు మూడు మండలాలను కలిపి ఎంసిలు ఉండడంతోటి ఇబ్బందులు ఎదురవుతున్నది వాస్తవమేనని వారు తెలిపారు.

## కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీపీ

కాటారం, ఆగస్టు 14, మనం న్యూస్ : కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ పంతకాని సమ్మయ్య సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి ఆసుపత్రిలో అందుతున్నవైద్య సేవలను గురించి ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐదు మండలాల కూడలిగా ఉన్న పీహెచ్సీలో పూర్తిస్థాయి వైద్య సిబ్బంది లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 24 గంటలు పూర్తిస్థాయి సిబ్బందితో సేవలు అందించాల్సి ఉండగా డాక్టర్, హెచ్ఈఓ, ఏఎన్ఎంలు, స్టాఎనర్సులు, ఎల్‌టి, కంప్యూటర్ ఆపరేటర్ సిబ్బంది లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ పూర్తిస్థాయి వైద్య సిబ్బందిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటారం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి



కొట్టే శ్రీహరి, మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి అశోక్ తదితరులు ఉన్నారు.

## జోరుగా బిఆర్ఎస్ లో చేరికలు



గీసుగొండ, ఆగస్టు 14, మనం న్యూస్ : బిఆర్ఎస్ లోకి ఇతర పార్టీల నుంచి చేరికల జోరు కొనసాగుతున్నది. సోమవారం గీసుగొండ మండలం దస్రుతండ (మంగళితండ) కు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీల నేతలు పెద్దసంఖ్యలో బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ప్రజా సంక్షేమాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సంక్షేమ గురుకుల పాఠశాలలు, పేదలకు ఇళ్లు (డబుల్ బెడ్ రూమ్), వెనుకబడిన తరగతుల (బీసీ) సమాజానికి ఆర్థిక సహాయ కార్యక్రమం, ఆరోగ్య లక్ష్మి, దళితబంధు పథకాలు తెలంగాణలో తప్ప మరెక్కడా కనిపించవన్నారు. దేశానికి ఆదర్శంగా మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల కరెంటు, రైతుబీమా, రైతు బంధు పథకాలు అమలు చేస్తుందన్నారు. తెలంగాణ ఆచరిస్తున్నదని, దేశం అనుసరిస్తున్నదన్న ఆయన.. పనిచేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉంటాయన్నారు. పార్టీలో చేరినవారిలో.. ఎన్ వీరన్న, పి రాంప్రసాద్, బి గణేష్, ఎన్ బాలు, బి రాజు, బి బిచ్చ, ఎన్ బాలు, కె భద్రు, ఎన్ రాజు లతో పాటు 20 మందికి పైగా చేరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రడం భరత్, సర్పంచులు అంకతి నాగేశ్వర రావు, కెలోతు స్వామి, సొసైటీ చైర్మన్ దొంగల రమేష్, నాయకులు గజ్జి రాజు, శ్రీనివాస్ రెడ్డి, మోతీలాల్ తదితరులున్నారు.

## మంచి నాయకుడితో ప్రజల తలరాతలు మారుతాయ్

- మన కోసం ఆలోచించే వారిని మర్చిపోవద్దు
- పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్



మల్హార్, ఆగస్టు 14, మనం న్యూస్: మంచి చేసే నాయకుడితో ప్రజల తలరాతలు మారుతాయని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం మండలకేంద్రం తాడిచెర్ల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత బస్ పాస్‌లను పుట్ట మధూకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. అనేక ఏండ్లు ఈప్రాంతాన్ని పరిపాలించిన పాలకులు ప్రజల కనీస అవసరాలు తీర్చలేదన్నారు. మల్హార్ మండల కార్యాలయాలను తాడిచెర్ల మండల కేంద్రానికి తీసుకురాకుండా ఏండ్లు గడుపుతూ కాలయాపన చేశారు తప్ప.. ప్రజల అవసరాలను గుర్తించలేదన్నారు. మన తాతలు, తండ్రులు, మనం ఒకే కుటుంబానికి ఓట్లు వేసి అందలం ఎక్కిస్తే వారు అమెరికాకు పోయి ఆనందంగా ఉన్నారే తప్ప ఏనాడు మన ఆకలి కష్టాలు తీర్చాలని ఆలోచన చేయలేదని పుట్ట మధు అన్నారు. అనేక ఏండ్లు ఆలోచన చేయకుండా ఓట్లు వేయడం మూలంగానే మంథని నియోజవర్గం అభివద్ధి చెందలేదని అన్నారు. రాబోయే రోజుల్లో ఉన్నత చదువులు చదువుకునే పేద విద్యార్థులకు హైదరాబాద్‌లో హస్టల్ వసతి కల్పించే దిశగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదువుకుని ఆకాశమే హద్దుగా ఎదుగాలని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆకాంక్షించారు. అనంతరం ఎడ్లపల్లి గ్రామానికి చెందిన ఊరవెద్ది అనెమ్మ (లచ్చక్క) ఇటీవల మతి చెందగా వారి కుటుంబ సభ్యులను పుట్ట మధూకర్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి గోన శ్రీనివాస రావు, పీఎసిఎస్ చైర్మన్ మల్క సూర్య ప్రకాశరావు, బీఆర్ ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు జాగరి హరీష్, వాల యాదగిరి రావు, సర్పంచులు సుంకరి సత్యనారాయణ, పులిగంటి మమత నర్సయ్య, బూడిద మల్లేష్, బండి రాజయ్య, మల్క రాజేశ్వర్ రావు, రాజేశ్వర్ రావు, మేడగాని సాంబయ్య, అక్కినవేని సుమన్, అన్నమనేని మధుసూధన్ రావు, పంతకాని వెంకట్రాజం, పులిగంటి రాములు, నార రమేష్, బూడిది సదానందం, గుమ్మడి రవి, తోట రాజేశ్వర్ రావు, అక్కపాక స్మమయ్య, నారమల్ల నవీన్, బండ రాజు, నార రవి, ఆర్ని సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిడబ్ల్యూఎంసీని ముట్టడించిన కాంగ్రెస్ నాయకులు

### పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూచన రవళి

వరంగల్, ఆగస్టు 14, మనం న్యూస్ : జిడబ్ల్యూఎంసీ సమస్యల మీద, వరద బాధితులకు వరద సహాయం, నష్టపరిహారం అందించాలని, కార్పొరేషన్ వ్యవస్థ అస్తవ్యస్థమైనదని, బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను, ప్రజా సంక్షేమాన్ని విస్మరించినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడి ధన్నా కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూచన రవళి పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సకాలంలో పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబాద్, ఆగస్ట్ 14, మనం ప్రతినిధి: ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సకాలంలో పరిష్కారించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్ లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై 144 దరఖాస్తులను స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకల సందర్భంగా అన్ని శాఖల అధికారులు వారి సిబ్బందితో సహా ఉదయం 10:30 గంటలకు హాజరు కావాలని సూచించారు. వివిధ శాఖల ద్వారా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఎగ్జిబిషన్ స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని అన్నారు. స్టాల్స్ వద్ద లబ్ధిదారులకు అసెట్స్ పంపిణీ చేసే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.







# పాలమూరు - రంగారెడ్డికి లైన్ క్లియర్

- సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం
- చేసిన మండల ప్రజా ప్రతినిధులు మరియు రైతులు





బషీరాబాద్, ఆగస్టు 14, మనం న్యూస్: తాండూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు బషీరాబాద్ మండల్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి (రాజు పటేల్) ఈరోజు మంతటి, రెడ్డి ఘనపూర్ మరియు మల్కాన్ గిరి గ్రామాల్లో పర్యటించి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంలో మండల అధ్య క్షుడు, సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి,డైరెక్టర్ అశోక్ గౌతమ్ మాటా్లడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా పాలమూరు పర్వాలు తీస్తాయని అన్నారు.జాతీయ పార్టీలు ఎన్నో సంవత్సరాలు గా ఈ ప్రాజెక్టుపై కక్షపూరితంగా వ్యవహరించారు కానీ అపార భగీర థుడు కేసీఆర్ దృఢ సంకల్పం ముందు ఇవన్నీ ఏవి పనిచేయలేవు. ఈ ప్రాజెక్టు వల్ల మహబూబ్ నగర్, రంగారెడ్డి నల్లగొండ జిల్లాలో కృ ష్ణమ్మ పరవాళ్ళు తీస్తాయని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్,బషీరాబాద్ మండల్ ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు శ్రీని వాస్, ఎంపిటిసి పట్లోళ్ల నర్సింలు వెంకట్ రెడ్డి మంతటి సర్పంచ్ దశరథ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ మునీందర్ రెడ్డి రంగారెడ్డి పాండ్రంగారెడ్డి అనంతయ్య పవన్ ఠాకూర్ శైలుగౌడ్ నరేష్ చౌన్ ప లు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సంబందిత నాయకులు, బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, రోహిత్ అన్న అభిమానులు, రైతులు గ్రా మ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక విజన్‌తో గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధి

- 6 కోట్ల 29 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.
- మెట్రో విస్తరణతో శివారు ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి: మంత్రి సబితా ఇంద్రారెడ్డి.



ఎల్బీనగర్, ఆగస్టు 14, (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ తో గ్రేటర్ హైదరాబాద్ విశ్వ నగరంగా మారుతుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారము సరూర్ నగర్ డివిజన్ విజయపురి కాలనీలో 5 కోట్ల 98 లక్షల రూపాయలతో నిర్మించే ట్రంక్ లైన్ నిర్మాణ పనులకు, విజయపురి కాలనీలో 31 లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్ నిర్మాణ పనులకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ 9 ఏళ్ల కిందట ఎల్ బి నగర్ ప్రాంతం ఎట్లుండెనో,ఇపుడు ఎలా మారిందో చూస్తేనే నగర అభివృద్ధి తెలుస్తుందన్నారు.అండర్ పాస్ లు,ఫ్లై ఓవర్ లు,వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి తదితర కార్యక్రమాలతో రానున్న కాలంలో పెరగనున్న జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టడం జరుగుతుందన్నారు. మెట్రో విస్తరణతో అభివృద్ధి శరవేగంగా జరగనుందని,శివారు ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు పెరుగుతాయన్నారు.నాలల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు,తద్వారా వరద నీరు సాఫీగా వెళ్ళటానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.ఒక ప్రత్యేక విజన్ తో గ్రేటర్ హైదరాబాద్ తో పాటు శివారు మునిసిపాలిటీలు,కార్పొరేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద గుప్తా, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ,డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, జోనల్ కమిషనర్ పంకజ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, బేర బాలకిషన్, నియోజకవర్గ మాజీ యూత్ వింగ్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మహేందర్ యాదవ్, రుషి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# హైహోమ్ ప్రతిపాదించిన ఒకే రోజు 3 ప్రజాభిప్రాయ సేకరణలు

- 3 నోటిఫికేషన్లను రీ షెడ్యూల్ చేయాలి : న్యాయవాది కమతం నాగార్జున

సూర్యాపేట, ఆగస్టు 14, (మనం న్యూస్): సూర్యాపేట జిల్లా మేళ్లచెరు వులో ఈనెల 31న తెలంగాణ రాష్ట్ర కాలుష్య మండలి ఆధ్వర్యంలో హైహోమ్ సిమెంట్స్ ఇండస్ట్రీస్ ప్రతిపాధించిన యూడు ప్రాజెక్టుల పర్యావరణ ప్రజాభిప్రాయసేకరణలను రీషెడ్యూల్ చేయాలని స్థానిక న్యాయవాధి కమతం నాగార్జన కోరారు. ఈమేరకు సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసి ఆయన ఫిర్యాదు చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 31న ఉదయం 10.30 గంటల చౌటపల్లి-2 మైన్స్‌కు సంబంధించిన మైనింగ్ సామర్ధ్యాన్ని పెంపునకు మధ్యాహ్నం 12.30 నిమిషాలకు మేళ్లచెరువు చౌటుపల్లి మైన్స్ క్రమబద్దీకరణ కోసం మధ్యాహ్నం 3.00 గంటలకు రూ. 1450కోట్లు వ్యయంతో ఏర్పాటు చేయనున్న యూనిట్-4 విస్తరణ ప్రాజెక్ట్ కోసం ఒకే రోజు 3 పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు ప్రబుత్వం ఇటీవల నోటిపికేషన్ జారీ చేసిందన్నారు. ఈమూడు నోటిఫకేషన్ ఈఐఏ నిబంధనలకు విరుద్దంగా ఉన్నాయన్నారు. 3ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలు సైతం లోపా బయిష్టంగా ఉన్నాయన్నారు. ప్రాజెక్టులు ప్రతిపాధించిన భూములపై కోర్టులో కేసులు పెండింగ్ ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రాజెక్టు ప్రతిపాధిత భూముల్లో సీలంగ్ ప్రభుత్వ భూదాన్ భూములు ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు దేశంలో ఎక్కడ కూడా ఒకేరోజు ఒకే పరిశ్రమకు చెందిన 3పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలు ఒకే గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించలేదన్నారు.హైహోం మూడు ప్రాజెక్టుల కోసం జారీ చేసిన నోటిఫికేషన్ పర్యావరణ చట్టాలకు విరుద్దమని కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చారు. ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు తమ అభిప్రాయాలను అభ్యంతరాలను సూచనలను స్వేచ్ఛగా నిర్బందం లేకుండా వ్యక్తపరిచే అవకాశం కల్పించాలన్నారు. గతంలో ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు వెల్లడించిన సూచనలు, అభ్యంతరాల మేరకు ఎంఈఓఈఎఫ్ నిర్ణయాలు తీసుకుందని గుర్తు చేశారు. కావున మూడు ప్రాజెక్టులకు వేరువేరుగా కాల పరిమిత లేకుండా ప్రజాభిప్రాయ సేకరణలను నిర్వహించాలని కలెక్టర్‌ను కోరారు. ఇటీవల దారి చేసిన మూడు నోటిషికేషన్లను రద్దుపరిచి వేరువేరుగా మరో నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఫిర్యాదులను స్వీకరించిన అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి తదుపరి నిర్ణయం ప్రకటించనున్నట్లు తెలిపారు

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తహసీల్దార్ల బదిలీలు

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 14, (మనంప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలువురు తహసీల్దారులను బదిలీ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సుజాతనగర్ తాహసిల్దార్‌గా పనిచేస్తున్న రమాదేవిని అశ్వాపురం తహసీల్దార్‌గా, కరకగూడెం తాహసిల్దార్ తిరుమల చారిని కలెక్టరేట్లో డిప్యూటీ సూపర్డెంట్‌గా, కలెక్టరేట్లో ఈ సూపరిండెంట్‌గా పనిచేస్తున్న రాఘవరెడ్డిని మణుగూరు తాసిల్దారుగా, చుంచుపల్లి తహసిల్దార్‌గా పనిచేస్తున్న సిహెచ్ నాగరాజును పాల్వంచ తహసిల్దారుగా, దుమ్ముగూడెం తహసిలారుగా పనిచేస్తున్న శిరీషను సుజాతనగర్ తహసిల్దార్‌గా, భద్రాచలం తహసిల్దార్‌గా పనిచేస్తున్న వికృష్ణ ప్రసాద్‌ను అశ్వరావుపేట తహసీల్దారుగా, మణుగూరు తహసిల్దార్‌గా పనిచేస్తున్న టి శ్రీనివాసును భద్రాచలం తాహసిల్దారుగా, భద్రాచలం ఎలక్టోరియల్ నాయక్ తాసిల్దార్‌గా పనిచేస్తున్న ఎస్ శ్రీనివాస్ యాదవ్‌ను భద్రాచలం ఆర్డీవో కార్యాలయ డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్గా, మణుగూరు ఎలక్షన్స్ న్యాయం తాసిల్దారుగా పనిచేస్తున్న కే నాగరాజును కొత్తగూడెం కలెక్టరేట్ ఈ సూపరిండెంట్ గా బదిలీ అయ్యారు. మల్టీ జోన్ 1 రూల్స్ ప్రకారం నాయక్ తాసిల్దారులుగా పని చేస్తున్న ముగ్గురికి స్థాన చలనం కలిగింది. ఖమ్మం నుండి ఎస్ శ్వేత చుంచుపల్లి తహసీల్దార్‌గా, భద్రాద్రి కొత్తగూడెం నుండి కే రాజారావు బూర్గంపాడు తాసిల్దార్‌గా, ఖమ్మం నుండి కృష్ణ పానెం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్గా బదిలీ అయ్యారు.

అ దేవిధంగా కరీంనగర్ నుండి పి చంద్రశేఖర్ కరకగూడెం తహసీల్దారుగా, కరీంనగర్ నుండి కే రవికుమార్ దుమ్ముగూడెం తహసీల్దారుగా బదిలీ అ య్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొద్ది కాలం కిందటే తహసిల్దార్ల బదిలీలు జరిగాయి. రానున్న ఎన్నికల నేపథ్యంలో స్వల్ప కాల వ్యవధి లోనే తిరిగి తహసీల్దార్ల బదిలీలు జరగటం గమనార్హం.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



కోటపల్లి, ఆగష్టు 14, (మనం న్యూస్) : పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు మంజూరు చేసిన విషయాన్ని పురస్కరించుకొని కోటపల్లి మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహేందర్, సీనియర్ నాయకులు పాండు, ఇందోల్ సర్పంచ్ రామచందర్, అన్న సాగర్ సర్పంచ్ రాధాకృష్ణల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అనుమతులు మంజూరు చేయడం శుభపరిణామమని అన్నారు.

## నూతన అధికారులకు సన్మానం



కోటపల్లి, ఆగస్టు 14, (మనం న్యూస్): మండలానికి నూతనంగా వచ్చిన తహసిల్దార్ ఆశాజ్యోతి నూతనంగా విధుల్లో చేరిన ఎస్ఐ స్రవంతిలను అన్నసాగర్ సర్పంచ్ రాధాకృష్ణ వార్డు సభ్యులతో కలిసి శాలువాతో సన్మానించారు.

## పోయింది అనుకున్న ఫోను సిఈఐఆర్‌తో లభ్యం

- పోలీసులకు - కృతజ్ఞతలు తెలిపిన యువకుడు



తాండూరు, ఆగష్టు 14, మనం న్యూస్ : ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో తాండూరు మండలం సంగెం కలాన్ గ్రామానికి చెందిన యువకుడు మార్గమద్యలో తన మొబైల్ ఫోన్ పోగొట్టుకుని వెతికిన ఫలితం లేకపోవడంతో కరణ్ కోట్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లుపోలీసులు తెలిపారు. రూరల్ సీఐ రాంబాబు, కరణ్ కోట్ ఎస్ఐ మధుసూధన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తాండూరు మండలం సంగెంకలాన్ గ్రామానికి చెందిన ఎరుకలి పండరి తన మొబైల్‌ను గత నెల జులై 23న ఉదయం వేళ తాండూరు పట్టణానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా జేబులో ఉన్న సెల్ ఫోన్ వీవో ఏ- 23 మాడల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడని చెప్పారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుక వచ్చిన సీఈఐఆర్ ద్వారా ఫోన్ ను గుర్తించడం జరిగిందని చెప్పారు. ఇట్టి ఫోన్ను సోమవారం రోజు రూరల్ సీఐ యంరాంబా బు చేతుల మీదుగా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న ఫిర్యాదుదారుడు పండరికి తిరిగి అప్పగించడం జరిగిందని చెప్పారు. ఇందుకు ఆ యువకుడు కరణ్ కోట్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు. అలాగే ప్రజలు ఎవరైనా మోబైల్ ఫోన్లు పోగొట్టుకుంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అనవసరంగా అనుమానితులపై దాడి చేసుకోవడం తగాదాకు దిగడం సరైన పద్ధతి కాదని చెప్పారు. అత్యధిక టెక్నాలజీతో మీ మొబైల్ నువ్వు గుర్తించి అప్పగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అమితాబా ఆదరణ విద్యాలయంకు బస్ డోనేట్ చేసిన ఎల్ ఐ సి జూబ్లీ ఫాండేషన్



ఎల్బీనగర్, ఆగస్టు 14, (మనం న్యూస్): అమితాబా ఆదరణ విద్యాలయంకు ఎల్ ఐ సి జూబ్లీ ఫాండేషన్ ఆధ్వర్యంలో పేద,అనాథ విద్యార్థుల సౌకర్యర్థం 52 సీట్ల బస్సును ఎల్ ఐ సి సౌత్ సెంట్రల్ జోన్ మేనేజర్ శ్యాం సుందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్ ఐసి గోల్డెన్ జూబ్లీ ఫాండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఆశ్రమంలో నివసించే 150 మంది విద్యార్థులకు ఈ బస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం ఆధరణ ఫౌండేషన్ చైర్మన్ జాడి మాధవరావు మాట్లాడుతూ మా ఆశ్రమంలో 150 మంది విద్యార్థులు చదువుతున్నారని మా విద్యార్థుల కోసం బస్సు అందజేసిన ఎల్ ఐసి గోల్డెన్ జూబ్లీ ఫాండేషన్ సభ్యులుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫాండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆర్కే పురం డివిజన్ చిత్రాలేఔట్ కాలనీలో ఇంటింటికీ జెండా కార్యక్రమంలో భాగంగా కాలనీవాసులకు జెండాలు పంపిణీ చేస్తున్న కాలనీ అధ్యక్షులు పెండ్యాల నగేష్, కార్యదర్శి గోదా కృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రేగట్టె సుధాకర్ రెడ్డి, మర్రి సత్యనారాయణ రెడ్డి,కిషోర్ రెడ్డి, వీర్ కుమార్,నర్సింగ రావు, ప్రకాష్, తిరుపతి రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎల్బీనగర్, (మనం న్యూస్):

## నియోజకవర్గ ఉద్యమకారుల కన్వీనర్‌గా శ్రీనివాస్ రెడ్డి



ఎల్బీనగర్, ఆగస్టు 14, (మనం న్యూస్): మహేశ్వరం నియోజకవర్గం ఉద్యమకారుల కన్వీనర్ గా ఆర్కేపురం డివిజన్ సిరి నగర్ కాలనీకి చెందిన న్యాలకొండ శ్రీనివాసరెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు సోమవారము విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 మందితో నియోజకవర్గ ఉద్యమకారుల కమిటీ వేయబడిందని తెలిపారు. కన్వీనర్, కో కన్వీనర్, 16 మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఈ కమిటీలో ఉన్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర ఎనలేనిదని అన్నారు. కొంతమంది నాయకులు స్వలాభం కోసం పార్టీలు మారిన, ఉద్యమం కోసం పనిచేసామని ఎల్లప్పుడు కేసీఆర్ వెంట నిలబడమన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో విధ్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఉద్యమకారులను గుర్తించి ఎంతో మందికి పదవులు ఇచ్చింది అన్నారు. నియోజకవర్గంలో మంత్రి గెలుపునకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, చైర్మన్ గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీమన్నారాయణ, కంచర్ల శేఖర్, వల్లూరి రమేష్ తదితరులు ఉన్నారు.

## జగన్మోహన్ గౌడ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మహమ్మద్



ఎల్బీనగర్, ఆగస్టు 14, (మనం న్యూస్): బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బి అర్ ఎస్ సీనియర్ నాయకులు ముద్దగౌని జగన్ మోహన్ గౌడ్ జన్మదినం సందర్భంగా రంగారెడ్డి జిల్లా బి ఆర్ ఎస్ సీనియర్ మైనార్టీ నాయకుడు ఎస్కే మహమ్మద్ ఆధ్వర్యంలో జగన్ మోహన్ గౌడ్ కి పుష్పగుచ్ఛము అందజేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె గిరి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అంజయ్య, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల పని తీరుపై జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



పెన్‌పహాడ్, ఆగస్టు 14, (మనం న్యూస్): మండల పరిధిలోని అనంతారం గ్రామంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంక ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్బంగా మండలంలో విధుల్లో చేరి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న గ్రామ పంచాయతీ కార్యదర్శిలు పని తీరుపై అంచనా వేసేందుకు గ్రామాల అభివృద్ధిలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిల పని తీరుపై జిల్లాలోని ఇప్పటి వరకు ఆరు గ్రామ పంచాయతీలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. గ్రామంలో హరితహారంలో నాటిన మొక్కలను ఏవిధంగా సంరక్షణ చేశారు అనే దానిపై పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామంవన నర్సరీల నిర్వహణపై ఇంటి పన్నుల వసుల పురోగతిపై గ్రామంలో పుట్టిన వారు చనిపోయిన రికార్డుల నమోదు పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రోడ్డు, మురుగు కాలువల శుభ్రత, చెత్త సేకరణ తనిఖీ చేశారు. గ్రామంలో క్రీడా ప్రాంగణాలను తనిఖీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి యాదయ్య, జిల్లా ఫారెస్ట్ అధికారి సతీష్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్ఐ నర్సింగ్ వెంకన్నగౌడ ఎంపీవో నరేష్, సర్పంచ్‌లు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఓ రవి, ఏపీఎం అజయ్, మామిడి పరంధములు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు 17 తేదీలోపు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

సూర్యాపేట ఆగస్టు 14 మనం ప్రతినిధిః జిల్లా కేంద్రంలో ఈ నెల 20 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పర్యటన సందర్భంగా పలు ప్రారంభోత్సవాలకు సంబంధించి పనులను ఈ నెల 17వ తేదీ వరకు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం పట్టణంలోని కుడకుడ సమీపంలో నూతన కలెక్టరేట్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, మెడికల్ కళాశాల, కొత్త మార్కెట్ యార్డ్ల వద్ద ఏర్పాట్లను పరిశీలిం చారు. అదే విధంగా కేసిఆర్ హెలిప్యాడ్‌ను ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ముందస్తుగా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసుకోవాలని ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా పటిష్ట చర్యలను తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులను ఆదే శించారు. పట్టణంలోన పారిశుధ్య పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మొత్తం పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కొత్త కలెక్టరేట్‌తోపాటు డి పిఓ ఎస్పీ, ఇంటిగ్రేటేడ్, మెడికల్ కాలేజీ ప్రారంభించనున్నారని, తెలిపారు.



60 ఫీట్ల రోడ్డు ఇరువైపులా నాటిన మొక్కలను పరిశీలించారు. ఆయన వెంట అధనపు కలెక్టర్‌లు సిహెచ్ ప్రియాంక, వెంకట్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్రావు, ఆర్, ఎన్‌బి ఈఈ యాకూబ్, కమీషనర్ రామాంజుల రెడ్డి, ఆర్డీఓ వీర బ్రహ్మచారి, ఎమ్మార్వో శ్యాంసుందర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గోన్నారు.

### ప్రజావాణి ధరఖాస్తుల పరిశీలన

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ధరఖాస్తు దారులనుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై వచ్చిన ఆర్జీలకు సంబంధించి ఆయా శాఖల జిల్లా అధికారులతో మాట్లాడి త్వరిత గతిన పరిష్కరించే విధంగా చూడాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు అధనపు కలెక్టర్ ప్రియాంక, వెంకట్‌రెడ్డి, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, డిఆర్‌డిఓ పిడి కిరణ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరిన ఎంపిటిసి



పెన్‌పహాడ్ ఆగస్టు 14 మనం న్యూస్: స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి మండల పరిధిలోని అనాజీపురం, దోస పహాడ్ గ్రామాలకు చెందిన ఎంపిటిసి గద్దల నాగరాజు సోమవారంహస్తం పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యూగేంధర్, నాయకులు అంజయ్య, సర్పంచ్ చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, జగన్, సైదులు, వినోద్, విజయ్, జానీ, సత్యనారాయణ, ఒంటెద్దు నర్సింహరెడ్డి, తదితరులు పాల్గోన్నారు. పార్టీలో చేరిన వారిలో విజయ్‌కూమార్, శంకర్, నాగరాజు, చంటి, ప్రసాద్, హేమంత్, ఆశోక్‌లకు గులాబి కండువ కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరిన ఎంపిటిసి

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల శిలఫలకం వద్ద కాంగ్రెస్ నిరసన



తిరుమలగిరి ఆగస్టు 14 మనం న్యూస్: మండల పరిధిలోని వెలిశాల గ్రామంలో గతంల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన శిలఫకలం వద్ద క్రాంగెస్ పార్టీ నాయకులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ..... గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన 4 ఎకరాల స్థలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు రెండు పడకల ఇండ్లు నిర్మిస్తామని హమి ఇచ్చి మోసం చేసిందని అన్నారు. ఇప్పుడు గృహలక్ష్మి పేరుతో మరో మోసానికి తెర లేపిందని, దీనిని ప్రజలు ఎవ్వరు నమ్మవద్దని సూచించారు. కేసిఆర్ కుటుంబం వంద కోట్లతో వంద గదులను నిర్మించుకుని ప్రగతి భవన్‌లో నివసిస్తు వైభోగాలను అనుభవిస్తుంటే పేద ప్రజలు మాత్రం రూ. 3 లక్షలలో ఇండ్లు ఎలా నిర్మించుకుంటారని ప్రశ్నించారు. ఈ నిరసనలో నాయకులు హఫీజ్, వీరేష్, జమ్మిలాల్, మల్లయ్య, ప్రేమ్, ప్రసాద్, చిలుక లక్ష్మీ, ఆశోక్, శ్రీను, మల్లేష్, సోమనర్సయ, రాకేష్, మహేష్, రాజ శేఖర్, తదితరులు పాల్గోన్నారు.

## సాగర్ ఎడమకాలువకు నీటిని విడుదల చేయాలి



హుజూర్‌నగర్, ఆగస్టు14, మనం న్యూస్: సాగర్ ప్రాజెక్టులో 518అడుగుల నీటిమట్టం ఉందని వెంటనే సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేయాలని రైతు, వ్యవసాయ, కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నాగారపు పాండు,పల్లె వెంకట్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎడమ కాలువ పరిధిలోని హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 25వేల ఏకరాలు పైన ఆయకట్టు బోర్లు, బావుల క్రింద వరిపంటలు సాగుచేస్తున్నారని, ఎండలు తీవ్రంగా ఉండటంతో బోర్లు, బావుల్లో నీరు 2,3 గంటలకే అడుగంటి పోతున్నాయన్నారు. సాగర్‌డ్యాంలో 500అడుగుల లోపు నీరు ఉన్నప్పుడు సాగునీరు విడుదల చేసిన సందర్భంగా గుర్తు చేశారు. రైతులు వర్షాలకై ఆకాశం వైపు, సాగర్ నీటి విడుదల కై ప్రభుత్వం వైపు చూస్తున్నారని, ఈ వారంలో నీటిని విడుదల చేయకుంటే బోర్లు, బావులు పూర్తి అడుగంటిపోయి వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుందని ప్రభుత్వం రైతాంగ పరిస్థితిని అర్థం చేసుకుని వెంటనే నీటిని విడుదల చేయాలన్నారు. అనంతరం ఆర్డివో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డివో జగదీశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం, వ్యవసాయ, కార్మిక, సీఐటీయూసీ సంఘం నాయకులు పోషనబోయిన హుస్సేన్, రేపాకుల మురళి, తుమ్మకొమ్మ యోన, శీలం శ్రీను, పాశం వీరబాబు, పిన్నపరెడ్డి వెంకట్‌రెడ్డి, వెంకన్న, వెంకటనారాయణ, చిన్నం వీరమల్లు, వీరస్వామి, వెంకన్న, నర్సింహచారి, రాములు, భిక్షం, వెంకటయ్య, శంబయ్య, సైదులు, గోపి, ఆరవింద్, శంబయ్య పాల్గొన్నారు.

# చట్టం 'ఆ' ఖాకీ.. కి చుట్టమా..?

- అడ్డగోలుగా వసుళ్లకు పాల్పడుతున్న వైనం
- ఆయనలో కనిపించని మానవత్వం
- బాధితుల మొర ఆలకించని దుస్థితి
- ఆ పోలీస్ అధికారిపై జిల్లా కేంద్రంలో ఆరోపణల వెల్లువ






సూర్యాపేట, ఆగస్టు 14, మనం ప్రతినిధి: ప్రజలకు న్యాయం చేయాల్సిన ఖాకీలలో కొందరు...... చట్టంలోని లోసుగులను చుట్టంలా మార్చుకుంటున్నారు.... జనం ఏదైనా సమస్యపై అన్యాయం జరిగిందని తమకు న్యాయం చేయాలంటు పిర్యాధు చేస్తే..... ఆ అధికారి మాత్రం రాజకీయంగా అంగ బలం, ఆర్థబలం ఉన్న వారికి వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి..... విషయంలోకి వెళితే సూర్యాపేట జిల్లా కేంద్రంలో..... ఓ పట్టణ స్థాయి పోలీస్ అధికారి తీరు దీనికి అద్దం పడుతుంది..... తను బాధ్యతలు చేపట్టిన నాటినుండి ఆ అధికారి ఆడిందే ఆట, పాడిందే పాట అన్నచందంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు బాధితుల నుంచి వెల్లువెత్తున్నాయి...... ఏ కేసు తన దృష్టికి వచ్చిన..... కాసులతో ఆ కేసుకు పట్టులేకుండా చేస్తున్నట్లు విమర్శలు వినిస్తున్నాయి... దీంతో న్యాయం జరుగని నిజమైన బాధితులు లబోదిబోమంటున్నారు...... ఈ అధికారి చార్జ్ తీసుకున్న అనంతరం..... జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేటు నర్సింగ్ హోమ్‌లో గర్భ విచ్ఛిత్తి జరుగుతున్నాయని పెద్ద ఎత్తున ఆసుపత్రిపై దాడులు జరిగాయి...... ఈ నేపథ్యంలో బాధితులు కొందరు పిర్యాధు సైతం చేయడం జరిగింది..... ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కోంటున్న వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది..... కానీ ఇక్కడ మెలికేమిటంటే.... మొదటిగా పోలీస్ అధికా రులు ఆ వ్యవహారంలో ఒక మెడికల్ అధికారికి సంబంధం ఉందని మీడి యాకు, మొదటిగా విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో పేరు ఉండగా మరిసటి రోజు మాత్రం ఆ అధికారి పేరు తొలగించడం పెద్ద ఎత్తున చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే...... ఇందులో పెద్ద ఎత్తున కాసులు చేతులు మారాయని ఆరోపణలు వినిపించిన విషయం విధితమే.... దీంతోపాటుగా పట్టణంలోని ఒక యువకుడు ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడి, చికిత్స పొందుతు రెండు రోజుల తర్వాత మృతిచెందా డు. ఈ కేసుకు సంబంధించి 306 సెక్షన్ కింద కేసు నమోదు చేయడం జరిగింది..... అయితే బాధితులకు సరైనా న్యాయం జరుగకుండా నామమాత్రపు కేసు పెట్టి లక్షల్లో వసూలు చేశారని ఆ అధికారిపై ఆరోపణలు అప్పుడు గుప్పుమన్నాయి..... అంతే కాకుండా ఇటివల ఎన్‌టీఆర్ కాలనీకి చెందిన వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోగా దీనిపై మృతుడి తల్లి పట్టణ పోలీసులకు పిర్యాధు చేసింది.... తన కొడుకు మృతిపై అనుమానాలు ఉన్నాయంటు మిడియా ఎదుట వాపోయింది..... దీంతో అనుమానం వ్యక్తం చేస్తు ముగ్గురిపై పిర్యాధు చేయబోగా తమపైనే కేసు పెడతామంటు పోలీసులు బెదిరించారని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపించారు..... విషయమేమిటంటే చనిపోయిన వ్యక్తికూడా అవమానంతో చనిపోతున్నంట్లు సుసైడ్ నోట్‌లో లిఖితపూర్వకంగా రాసి పెట్టాడు...... ఆ విషయాన్ని కూడా పోలీసులు బహిరంగ పరుచకుండా చేశారనే ఆరోపణలు బాధితుల నుండి వినిపిస్తున్నాయి....... ఈ మృతికి సంబంధించి కేసు నమోదు చేశామని పోలీసులు అంటున్నారే తప్ప నిందితులను నేటికి ఎందుకు అదుపోలోకి తీసుకోలేదని బాధితులు ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానం చెబుతున్నారని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు....... ఇప్పటివరకు కూడా నిందితులను రిమాండ్ చేయకపోవడమేమిటాని, ఖాకీల తీరుపట్ల బాధితులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు...... బాధితులు మాత్రం ఈ కేసు విషయమై అమ్యాఅమ్యాలు ముట్టాయని అందుకే కేసుకు సంబంధించి పూర్వపరాలను విచారించడంలో నెలకు పైగా కాలం గడుస్తున్న, పోలీసులు ఆలసత్వం వహిస్తునారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...... ఇవే కాక ఇటివల ఆంధ్ర ప్రాంతానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు పట్టణంలోని ఓ అపార్ట్ మెంట్‌లో పని చేస్తు అందులో పని చేసే వ్యక్తితో గొడవ పడి ఘర్షణ జరిగిన నేపథ్యంలో నిందితుడు కొట్టిన దెబ్బలకు రెండు రోజుల తర్వాత ప్రభుత్వ ఆసుత్రిలో చికిత్స తీసుకుంటు మృతి చెందాడాని మృతుని భార్య, బంధువులు తన భర్తను కొట్టడం వలనే మృతి చెండాడని పోలీసులకు పిర్యాధు చేసింది...... మృతికి కారణమైన నిందితున్ని శిక్షించాలంటు రెండు రోజుల పాటు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మార్చురీ వద్ద తన ఇద్దరు చిన్నారులతో, నిద్రహారాలు లేకుండా నిరీక్షించింది........ అయితే పోస్ట్‌మార్టం రిపోర్ట్ అందకుండానే సాధారణ మృతిగా చిత్రికరించారంటు మృతుడి భార్య మిడియా ముందు ఆవేదన వ్యక్తం చేసింది....... ఈ కేసుకు సంబంధించి కూడా ఆ అధికారికి ముడుపులు ముట్టాయని గుసగుసలు వినిపిస్తున్నాయి....... ఏది ఏమైనా బాధితులకు న్యాయం చేయాల్సిన ఆ అధికారి కాసులకు ఆశపడి కేసులను నీరుగారుస్తున్నారని పలువురు బాధితులు తమ ఆవేధనను బహిరంగంగానే ఆరోపిస్తున్నారు..... ఏది ఏమైనప్పటికి ఆ పోలీస్ అధికారిపై పట్టణంలో వినిపిస్తున్న ఆరోపణలలో నిజమెంతో అబద్దమెంతో జిల్లా పోలీస్ అధికారి తన విచారణలో తెల్చాల్సి ఉంది.

## సీసీరోడ్డు పనులకుశంకుస్థాపన



పాలకీడు, ఆగస్టు 14, మనంన్యూస్: మండల పరిధిలోని మహంకాళిగూడెం గ్రామంలో అన్ని మౌలిక వసతులు కల్పించి ఏ సమస్యలు లేకుండా చేస్తామని ఎంపీపీ భూక్య గోపాల్ అన్నారు. సోమవారం రూ. 4లక్షల రూపాయలతో సీసీడ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నిదులు మంజూరు చేసినందుకు ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డెక్కన్‌సిమెంట్స్ సీజీఎం నాగమల్లేశ్వర్‌రావు, బెట్టేతండా సర్పంచ్ మోతీలాల్‌నాయక్, సర్పంచ్ జిల్లా శ్వేతవిజయ్ కుమార్, ఎంపీటీసీ కవితనీమానాయక్, ఉపసర్పంచ్ శోభారాణిదాస్, వార్డుసభ్యులు పార్వతినారాయణ, ఉమభిక్షం, దవిడ్, మరియాదాస్, ప్రేమకుమర్, సైదారావు, వేణు, దుర్గ, పల్లయ్య, అంకబ్రావు, రామారావ తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకం చేప పిల్లలను పంపిణి చేశారు



సూర్యాపేట టౌన్, ఆగస్టు 14, మనం న్యూస్: గత సంవత్సరంలో 2, 3 ఎంఎం సైజులో ఉండే చేపలను పంపిణి చేయకుండా నాసిరకం చేప పిల్లలను డిసెంబర్ నెలలో పంపిణి చేయడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోన్నామంటు మెపా సంఘం నాయకులు విమర్శించారు. సోమవారం ఆ సంఘం జిల్లా కేంద్రంలోని కార్యాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఇటివల కురిసిన వర్షాలకు చెరువులు, కుంటలు నిండి అలుగులు, కట్టలు తెగిపోవడంతో నష్టపోయామని పేర్కోన్నారు. మత్స్యకారుల జీవితాలు మార్పు చేందాలంటే వెంటనే చేప పిల్లలను పంపిణి చేయాలని, టెండర్లు, కాంట్రాక్టర్లు మోసం చేయనీయకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు కోల కరుణాకర్, సభ్యులు నాగరాజు, వెంకన్న, మహేష్, సతీష్, మురళీ, ఉపేందర్ తదితరులు పాల్గోన్నారు.

## కుష్టువ్యాధి నిర్ధారణపై అవగాహన

తిరుమలగిరి, ఆగస్టు 14, (మనం న్యూస్): ఈనెల 16వ తేది నుండి 31వ తేది వరకు నిర్వహించే (ఎల్‌సిడిసి) కుష్టు వ్యాధి కేసుల అనుమానిత నిర్ధారణ కార్యక్రమం మండలం జరుగుతుందని డాక్టర్ మల్లెల వందన చెప్పారు. సోమవారం ప్రభుత్వా ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి ఆశకార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి ఆశకార్యకర్తలు వెళ్లి స్పర్శలేని రాగి రంగు మచ్చలను గుర్తించి వారికి యం.డి.టి ద్వారా వైద్యం అందించిట్లయితే కుష్టు వ్యాధి నుండి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ప్రజలు వారికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో మాలోతు బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, పల్లె దవాఖానా డాక్టర్లు ఆరోగ్య సిబ్బంది, ఆశకార్యకర్తలు



పాల్గొన్నారు.

## టిపిసిసి ఉపాధ్యక్షుడిని కలిసిన నాయకులు



సూర్యాపేట టౌన్. ఆగస్టు 14. మనం న్యూస్: టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డిని సోమవారం కాంగ్రెస్‌పార్టీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజాలు కలిశారు. వీరితో పాటు నాయకులు శనగాని రాంబాబు, వెంకన్న, నేరేళ్ల మధు, సాజీత్ ఖాన్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి ఇటివల పార్టీలో చేరిన నాయకులకు అభినందనలు తెలిపారు. నూతన వాహనాన్ని ప్రారంభించిన రేవంత్‌రెడ్డికాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు శనగాని రాంబాబు గౌడ్ నూతన ఇన్నోవ వాహానాన్ని హైదారాబాద్‌లో తెలంగాణ పిసిసి అధ్యక్షుడు ఎనముల రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంబాబు గౌడ్‌కు శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి, పెద్దిరెడ్డి రాజా, నేరేళ్ల మధు, సాజిత్ ఖాన్, ధరవాత్ వెంకన్న నాయక్ తదితరులు పాల్గోన్నారు.

## వేగవంతంగా పనులను పరిష్కరించాలి



తిరుమల గిరి ఆగస్టు 14. మనం న్యూస్: ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేఃదుకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని ఎమ్మార్వో రమణరెడ్డి అన్నారు. సోమ వారం గ్రీవెన్స్ డేలో భాగంగా బాధితుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజలు ఏ సమస్య ఉన్న పరిష్కారం కోసం నేరుగా వచ్చి కార్యలయంలో పిర్యాధు చేయ వచ్చునని, అంతేకాకుండా ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు హజరవుతారని దీంతో పరిష్కారం త్వరితగతిన జరుగుతుందని, సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపిఓమారయ్య, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## రైతులకు పెరటికోళ్లు పంపీణీ



గరిడేపల్లి,ఆగస్టు 14,మనం న్యూస్: మండల పరిధిలోని గడ్డిపల్లి ఐసిఏఆర్ అటారీ కేవికేలో హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో షెడ్యూల్ కులాలకు చెందిన రైతులకు పెరటికోళ్ళ పంపీణీ కార్యక్రమం నిర్వహించనట్లు కేవికే ఇంఛార్జ్‌కో ఆర్డినేటర్ బి. లవకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు పెరటికోళ్ల పెంపకం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చునని తెలిపారు. భూమి లేని రైతులు ఈ పెరటి కోళ్ళను పెంచుకోవడం ద్వారా మంచి పోషకాహారం లభించడమే కాకుండా గుడ్ల ఉత్పత్తి, మాంసపు ఉత్పత్తి్ని సాధించడంతో పాటు సొంతంగా వాడుకోవడము, వాటిని అమ్మడం ద్వారా ఆర్థికంగా ఎదగవచ్చని తెలిపారు. షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా ఎంపిక చేసిన రైతులకు ఈ పెరటి కోళ్ళను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే వాటి ఆహారంకై తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు నరేష్, డి. నరేష్, ఆదర్శ్, కిరణ్, మాధురి, రైతులు పాల్గొన్నారు.

## తండ్రి మృతదేహంపై రోదిస్తు కూతురు మృతి



తిరుమలగిరి, ఆగస్టు 14. మనం న్యూస్: మండల కేంద్రానికి చెందిన మద్దెల వీరయ్య(85) సోమవారం మృతి చెందాడు. ఆయన మరణ వార్త తెలుసుకుని వచ్చిన మోత్కూర్‌లో ఉంటున్న కూ తురు బుగ్గ వీరమ్మ(60) తండ్రి మృత దేహంపై పడిరోదిస్తు గుండెపోటు రావడంతో మృతి చెందింది. తండ్రి కూతురుల మృతితో ఆ ఇంట్లో విషాద చాయాలు అలుముకున్నాయి.

## భిన్నత్వంలో ఏకత్వం మన నినాదం

హుజూర్‌నగర్, ఆగస్టు 14, మనంన్యూస్: భిన్నత్వంలో ఏకత్వం మనదేశ నినాదమని జాతీయ మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి అన్నారు. సోమవారం దేశంలో మైనార్టీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా కొవ్వత్తుల వెలుగులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. దేశస్వాతంత్ర్య పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు పాలు పంచుకున్నారన్నారు. హిందూ, ముస్లీం ఐక్యమత్యం ఏనాటి నుండో కొనసాగుతుందన్నారు. బీజేపీ పాలనలో ముస్లీంపై ద్వేషాన్ని పెంచేలా చర్యలు తీసుకోవడం దుదదృష్టకరమన్నారు. భారతదేశం లాంటి పెద్ద దేశంలో వైషమ్యాలు రగిల్చేలా బీజేపీ రాజకీయం చేయడం భవిష్యత్తులో దేశానికి ఎంతో ప్రమాధకరమన్నారు. ఇటువంటి పరిస్థితుల నుండి బయటపడాలంటే బీజేపీకి ఓటుతో ప్రజలు బుద్ది చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్షురాలు దేవరం సుజాత, సోమగాని లక్ష్మమ్మ, పాలకూరి మమత, షేక్. రేష్మా, ప్రమీల, పశ్య వీణ, చెనగాని రామనర్సమ్మ, ముస్కుల రాములమ్మ, చెనగాని జ్యోతి, లక్ష్మీ, దుర్గా, రాధలు పాల్గొన్నారు.

## రెండవ ఏఎన్ఎంలను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని తహసీల్దార్ వినతిపత్రం అందజేత



సుల్తానాబాద్, ఆగస్టు 14, మనం న్యూస్: నేషనల్ హెల్త్ మిషన్లో గత 18 సంవత్సరాలుగా వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు సబ్ సెంటర్లలో పనిచేస్తున్నటువంటి రెండవ ఏఎన్ఎంలను ఈసీ ఏఎన్ఎం లను వారధి ఏఎన్ఎంలను ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా భేషరతుగా రెగ్యులర్ చేసి ఏఎన్ఎంల నోటిఫికేషన్ వెంటనే రద్దు పరచాలని డిమాండ్ చేస్తూ గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు సమ్మెలో భాగంగా సోమవారం సుల్తానాబాద్ తహసీల్దార్ మధుసూధన్‌రెడ్డికి వినతి పత్రం అందజేసి తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాల్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు సెకండ్ ఏఎన్ఎంలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానమే అనేది ఉండదని అందరినీ రెగ్యులర్ చేస్తానని చెప్పి ఇంతవరకు రెండవ ఎఎన్ఎమ్లను రెగ్యులర్ చేయలేదన్నారు. రెగ్యులర్ చేయకపోవా సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా మాతో వెట్టి చాకిరి చేపిస్తున్నారని వివిధ ఆన్లైన్ పనులు తమతో చేపిస్తూ చివరికి పరీక్షల డ్యూటీలు కూడా తమకే వేస్తున్నారని ఆరోపించారు.పై అధికారుల వేధింపులు కూడా మాపై తప్పడం లేదని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా తమను రెగ్యులర్ చేయాలని సీఎం కేసీఆర్‌కు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుకు వినతి పత్రాలు అందించినామని తెలిపారు. అయినా కానీ ఇప్పటివరకు తమను రెగ్యులర్ చేయకపోవడంతో ఈ నెల 5వ తేదీ నుండి 16వ తేదీ వరకు సమ్మె నోటీసు ఇచ్చి రకాల ఆందోళన కార్యక్రమాలతో సమ్మె చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసినట్లు వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని లేనియెడల రానున్న రోజులలో తమ యొక్క ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెండవ ఎఎన్ఎంలు స్వరూప,రాణి,వీణ,శారధ,కవిత,రమాదేవి,రజిత,రాజేశ్వరి,భూలక్ష్మి,పద్మాంజలి,అరుణ,తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్సీ



సుల్తానాబాద్, ఆగస్టు 14, మనం న్యూస్: సుల్తానాబాద్ నారాయణపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడిని ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్‌రావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ గుడికి తన వంతుగా సహాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శాఖ అధ్యక్షులు ఎర్రవెల్లి వేణు గోపాలరావు, గ్రామ సర్పంచ్ మూల స్వరూప రాజేశంగౌడ్, కొదురు పాక గ్రామసర్పంచ్ దేవరనేని సాగర్‌రావు, ఉపసర్పంచ్ ఎర్రవెల్లి రామారావు, గౌడ సంఘం సభ్యులు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



ముత్తారం, ఆగస్టు 14, మనం న్యూస్: బహుజనవిప్లవకారుడు పెత్తం దారి వ్యవస్థపై రజాకార్ల దోపిడి నిరంకుసత్వ పాలనను రూపుమాపి బానిస సంకెళ్ళ నుండి అణగారిన వర్గాల వారిని విముక్తి చేయాలని పోరాట మార్గమే దిక్కని అణగారిన వర్గాల వారందరిని ఏకం చేసి రజాకార్ల వ్యవస్థను,పెత్తందారి వ్యవస్థను రూపు మాపి కోటలన్నీ కైవసం చేసుకుని బహుజన వర్గాల్లో చైతన్యం తీసుకొచ్చిన వీరుడుగ గోల్కొండ కోటను ఏలిన చక్రవర్తి గౌడ జాతి అణిముత్యం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373 వ జయంతి తేది 18.08.2023 రోజున ముత్తారం మండలంలో గౌడ జన బందులంతా అన్ని వర్గాల వారిని కలుపుకుని ఒక పండగ వాతావరణంల జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా నాయకులు రవితేజ గౌడ్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోల విజయ్‌గౌడ్,తాళ్లపల్లి విష్ణువర్ధన్‌గౌడ్, దాసరి చంద్రమౌళిగౌడ్, బుర్ర రవీందర్‌గౌడ్, మల్యాల స్వామిగౌడ్, భూషణవేణ దేవేందర్‌గౌడ్, గడ్డం సంపత్‌గౌడ్, గోపగోని తిరుపతిగౌడ్, గోపగోని మొగిలి గౌడ్, నేరెళ్ల కుమార్‌గౌడ్, అగ్గి రవీందర్‌గౌడ్, బొంగోని కుమార్‌గౌడ్, గోపగోని శ్రీనివాస్‌గౌడ్, గుర్రం సుధాకర్‌గౌడ్, బాలసాని రఘుపతిగౌడ్, సట్ల నారాయణగౌడ్, గడ్డం కిరణ్‌గౌడ్, లాలయ్యగౌడ్, గుర్రం మధుకర్‌గౌడ్, మాచిడి రాముగౌడ్, ఆరెల్లి కిరణ్‌గౌడ్, మంథని సురేష్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం

- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల, ఆగస్టు 14, (మనం న్యూస్): ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరిం చారు. కాసిపేట మండలం లంబడితండా గ్రామానికి చెందిన గుగ్లోత్ భీమ నాయక్ తన దరఖాస్తులో లంబడితండా గ్రామపంచా యతీ నందు ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగిందని, ఈ విషయమై విచారణ జరిపించాలని కోరారు. మందమర్రి పట్టణం 2వ వార్డుకు చెందిన జి. కళ్యాణ్ కృష్ణ తమ వార్డులో అభివృద్ధి పనులు పెండింగ్లో ఉన్నాయని, క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి పనులు పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన రామగిరి మహేందర్ తాను గ్రామంలో డిజిటల్ సేవ కేంద్రాన్ని నిర్వహిస్తున్నానని, తన గ్రామంలో 10 కిలోమీటర్ల వరకు మీ-సేవ కేంద్రం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తనకు మీ-సేవ కేంద్ర నిర్వహణకు అనుమతించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని చెన్నూర్ రోడ్ ప్రాంతానికి చెందిన ఎస్.కౌశల్య తాము అద్దె ఇంటిలో ఉంటూ దుర్భరమైన ఆర్థిక పరిస్థితి ఎదుర్కొంటున్నామని, ఆహారభద్రత కార్డు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం బాదంపల్లి గ్రామానికి చెందిన గడిపెల్లి నర్సయ్య, అల్లం లక్ష్మి, మోటపలుకుల భూమయ్య, మోటపలుకుల పోచయ్యలు తమ కుటుంబం గత 70 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, మా భూమి హద్దులను నిర్ధారించి మాకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంతానికి చెందిన కలవల తిరుపతి తనకు సింగరేణి సంస్థ వారు ఇంటి నివాస స్థలం ఇచ్చారని, ఇట్టి స్థలాన్ని ఒక వ్యక్తి కబ్జా చేశారని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామానికి చెందిన కొటారి బక్కయ్య తన భూమిలో సాగు చేసుకున్న పంటను ఒక వ్యక్తి దౌర్జన్యంగా ధ్వంసం చేసి భూమి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని, ఈ విషయంపై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను ఆయా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిశీలించి పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు సత్వర న్యాయం కోసం గ్రీవెన్స్ డే

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 14, (మనం న్యూస్): ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల మహాజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 17 ఫిర్యాదులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్ట పరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచు కుంటూ, బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- డాక్టర్ తేజస్విని



జమ్మికుంట, ఆగస్టు 14, (మనం న్యూస్): వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జమ్మికుంట బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, డాక్టర్ తేజస్విని మహిళలకు సూచించారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో హన్మకొండ లక్ష్మి నరసింహ హాస్పిటల్ వైద్యులతో కలిసి బాలవికాస ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లక్ష్మి నరసింహ హాస్పిటల్ వైద్యులు 169 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. లక్ష్మి నరసింహ హాస్పిటల్ డాక్టర్లు తేజస్విని, నిక్కత్ లు మాట్లాడుతూ వాన కాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డెంగ్యూ మలేరియా వంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ప్రజలు తమ పరిసర ప్రాంతాలలో నీటి నిలువ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. అనునిత్యం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ఏమైనా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు ఎంపీటీసీ నేరెళ్ల వసుంధర వెంకన్న, హన్మకొండ లక్ష్మీనరసింహ ఆసుపత్రి వైద్యులు తేజస్విని, నిక్కత్ పీఆర్వోలు సుభాష్ శ్రీకాంత్ బాల వికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన కోఆర్డినేటర్లు సంధ్య సరోజన సుమలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయండి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి




కరీంనగర్, ఆగస్టు 14, (మనం న్యూస్): ప్రతి ఒక్కరు దేశ ఐక్యతకు పాటుపడాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఆజాది కా అమృత్ మహోత్సవ్ ఉత్సవాల ముగింపు, నా మట్టి నా దేశం ప్రోగ్రాంలో భాగంగా బిజెపి దళిత మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ పట్టణంలోని 18వ డివిజన్లో ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ లో పంచ ప్రన్ ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిఫెన్స్ అకాడమీ లోని విద్యార్థుల చే ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమాలు ఘనంగా జరుగు తున్నాయన్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ శాఖ పిలుపుమేరకు ఈనెల 30వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. విద్యార్థులంతా దేశభక్తి కలిగి ఉండాలని, దేశం పట్ల , ప్రజల పట్ల సేవా నిరతితో ఉండాలన్నారు. అలాగే ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ,అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి ,మేర మాటి మేరా దేశ్ అసెంబ్లీ కోఆర్డినేటర్లు కోఆర్డినేటర్స్ , కార్పొరేటర్స్ కోలగాని శ్రీనివాస్, పెద్దపెల్లి జితేందర్ ,జిల్లా అధికార ప్రతినిధి ఎడమ సత్యానారాయణ రెడ్డి ,బోయిన్పల్లి మండల ఉపాధ్యక్షుడు మోహన్, జిల్లా సుధాకర్, ఎస్సీ మోర్చా జిల్లా స్పోక్స్ పర్సన్ గోదరి నరేష్, నార్త్ జోన్ ఉపాధ్యక్షులు కర్ర ప్రభాకర్ రెడ్డి, ఓబిసి కార్యదర్శి చంద్రగిరి వేణు, పశ్చిమ జోన్ మైనార్టీ మోర్చా అధ్యక్షులు రచ్చన్ సింగ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి 227 ఫిర్యాదులు

కరీంనగర్, ఆగస్టు 14, (మనం న్యూస్): ప్రజావాణి కార్యక్రమం ద్వారా 227 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి. గోపి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి 227 ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ బి. గోపి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కొరుతూ వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటు, తగిన చర్యలు తీసుకో వాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 227 దరఖాస్తులను స్వీకరించగా అందులో మున్సిపల్ కార్పోరేషన్ కు సంబంధించినవి 26, కరీంనగర్, తహసీల్దార్ కరీంనగర్ రూరల్ 25, జిల్లా పంచాయితి కార్యాలయం 16, తహసీల్దార్ మానకొండూర్ కార్యాలయానికి 15, శంకరపట్నం తహసీల్దార్ కార్యాల యానికి 14 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 131 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీకిరణ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు



## ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదు

- అన్ని స్థానాల్లో గెలుస్తామన్నది మంత్రి కల మాత్రమే
- కేబుల్ బ్రిడ్జి రోడ్డు కుంగుతున్నది కప్పిపుచ్చడానికే 'వీకెండ్ మస్తీ'
- గంగుల ఫామ్‌హౌస్ స్థలం వక్ఫ్‌బోర్డు ఆస్తి కాదని నిరూపిస్తే దేనికైనా సిద్ధం..
- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి



కరీంనగర్ కలెక్టరేట్, ఆగస్టు 14, (మనం న్యూస్): ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పదమూడు సీట్లు గెలుస్తామన్నది కేవలం మంత్రి గంగుల కమలాకర్ కల మాత్రమేనని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేబుల్ బ్రిడ్జి రోడ్డు మళ్లీ కుంగుతుందన్న భయంతో ఆ విషయాన్ని పక్కదోవ పట్టించడానికి మంత్రి ఏవేవో వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. సోమవారం ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 132 కోట్లతో నగరంలో మట్టి రోడ్లు లేకుండా చేస్తున్నామని అందులో ఇంకా 25 కోట్లు మిగులుతున్నాయని గంగుల చెప్పడం హాస్యా స్పదంగా ఉందన్నారు. నగరంలో వెయ్యి32 కోట్లు ఖర్చు చేసినా ఇంకా మట్టి రోడ్లు, డ్రైనేజీలు మిగిలి ఉంటాయని అన్నారు. విలీన గ్రామాలు, శివారు కాలనీల్లో ఎంతో చేయాల్సింది ఉందని పేర్కొన్నారు. భారీ వాహనాలు వెళ్తే కేబుల్ బ్రిడ్జి మళ్లీ కుంగుతుందని వీకెండ్ మస్తీ పేరు మీద ప్రజల దృష్టి మళ్ళించే ప్రయత్నం చేస్తున్నారని కోమటిరెడ్డి ఆరోపించారు. వీకెండ్ రెండు రోజులు వదిలి పెడితే మిగితా రోజుల్లో ఎందుకు భారీ వాహనాల కు అనుమతించడం లేదని ప్రశ్నించారు. సమద్ నవాబ్ మాట్లాడుతూ ఖాజిపూర్ లోని గంగుల కమలాకర్ ఫామ్ హౌస్ వక్ఫ్ బోర్డు ఆస్తి కాదని నిరూపిస్తే తాము ఏ శిక్షకైనా సిద్ధమే అన్నారు. ఆయన ఫామ్‌హౌస్ నిర్మించుకున్న స్థలం వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన ఆస్తిగా తెలిపే పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. ఆ భూమి తన ఆస్తి అని గంగుల కమలాకర్ వారం రోజుల్లోగా నిరూపించాలని, లేకపోతే అది వక్ఫ్ ఆస్తి అని ఒప్పుకొని కమలాకర్ ప్రకటించినట్టు వక్ఫ్ భూమితో పాటు మూడు ఎకరాలు ఇవ్వాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఎండి తాజ్, రహ్మత్ హుస్సేన్, కుర్ర పోచయ్య, దండి రవీందర్, ముల్కల కవిత, ఎండి.చాంద్, జీడి రమేష్, ఎగ్గడి శారద, లయాక్, నెల్లి నరేష్, నాగుల సతీష్, ముక్క భాస్కర్, మహాలక్ష్మి, సయ్యద్ ఖలీల్, ముల్కల యోన తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా జాతీయ జెండాలు ఎగురవేయాలి

- సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు




రామగిరి, ఆగస్టు 14, మనం న్యూస్ : రామగిరి మండలం రత్నాపూర్ లో సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఒక్కరు జాతీయ జెండాను ఇంటిపై ఎగరవేయాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పెండ్లి రమ్య, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, ఎలుక కుమార్, కండె సంజీవ్, బెజ్జల సతీష్, బీమిని రమేష్, కోండు లక్ష్మి,లలిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి

# అధికారులు సత్వర చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్, ఆగష్టు 14, (మనం న్యూస్): సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజల నుండి వినతులను అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె.శశాంక స్వీకరించారు. ప్రజల పలు సమస్యల పరిష్కారానికి చేసుకున్న దరఖాస్తులను అధికారులు త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా పెద్ద వంగర మండలం గంట్లకుంట గ్రామానికి చెందిన యాకేష్ తనకు సంవత్సరం వయసు కలిగిన పాప కలదని పుట్టుకతోనే తలసేమియా వ్యాధితో బాధపడుతున్నదని రక్త మార్పిడి కై బెనిఫిషరీ సర్టిఫికేట్ ఇప్పించగలరని కోరారు.కేసముద్రం మండలం ఈదుల పూసపల్లికి చెందిన కాలేరు ప్రభావతి తను బీదరాలునని గృహలక్ష్మి పథకం ద్వారా తనకు లబ్ధిని చేకూర్చాలని దరఖాస్తులు సమర్పించారు. గార్ల మండలం బాలాజీ తండా గ్రామ పంచాయతీకి చెందిన సిద్ధ బోయిన వరలక్ష్మి తనకు పంపిణీ చేసిన పోడు పట్టాలో తప్పులను సరిచేసి ఇప్పించ గలరని కోరారు. పట్టణంలోని వి.ఎస్. లక్ష్మీపురానికి చెందిన వెంకన్న తను వికలాంగుడని అతి బీద కుటుంబానికి చెందిన వాడనని తనకు భూమి గానీ, ఆస్తులు గాని లేవని దళిత బంధు ద్వారా సెంట్రింగ్ షాప్ పెట్టుకోవడం తనకు సహాయం చేయగలరని కోరారు. కొత్తగూడ మండలం జంగవాని గూడెం గ్రామానికి చెందిన చెన్నూరి మహేందర్ తను ఆర్థికంగా ఎటువంటి ఆసరా లేకుండా జీవిస్తున్నానని స్వచ్ఛంద సంస్థలలో పనిచేస్తూ సామాజిక కార్యక్రమాలు నిర్వహించా నని పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించానని తన ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచుకునేందుకు దళిత బంధు పథకాన్ని అర్హునిగా గుర్తించి



లబ్ధి చేకూర్చాలని కోరారు. సోమవారంనాడు నిర్వహించిన ప్రజావాణిలో 97 దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు వెంటనే చర్యలకై ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జడ్పీ సీఈఓ రమాదేవి, వివిధ శాఖల అధికారులు, మండలాధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## డోర్నకల్ నియోజకవర్గంపై కాషా జండా ఎగరేస్తాం

- బీజేపీ నాయకులు గుగులోత్ దేవిక నాయక్, బాణోత్ ప్రభాస్ నాయక్
- బీజేపీ మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్



దంతాలపల్లి, ఆగస్టు 14, (మనం న్యూస్): మండలం కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్,డోర్నకల్ బీజేపీ టికెట్ కొరకు ఆశుస్తున్న ఆశావహులు రాష్ట్ర మహిళ మోర్చా నాయకురాలు గుగులోత్ దేవిక నాయక్,నియోజకవర్గ నాయకులు బాణోత్ ప్రభాస్ నాయక్, మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయం బిజెపి నే అని రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ మెజార్టీ గెలిసి డోర్నకల్ నియోజకవర్గం పైన కాషాయ జెండా ఎగరవేయడం ఖాయం అన్నారు. డోర్నకల్ నియోజకవర్గం లో స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఏ గ్రామంలో పర్యటించిన గ్రామస్తులు అభివృద్ధి చేయలేదని అడ్డుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం అన్నారు ఒక గ్రామంలో నా పెన్షన్ ఎందుకు కట్ చేశారని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ ని ప్రశ్నిస్తే అతనిపై క్రిమినల్ కేసులు బనాయించి జైలుకు పంపిన ఘనత రెడ్యా నాయక్ కే సొంతం అన్నారు. సుమారు 30 సంవత్సరాలుగా ఇక్కడ శాసనసభ్యులుగా ఉన్న డోర్నకల్ నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. గ్రామాల్లో ప్రజలు బిజెపి పార్టీకి బిజెపి నాయకులకు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు దంతాలపల్లి మండల కేంద్రంలో 75 మొక్కలను నాటామన్నారు. ఆగస్టు 14 ఈరోజును దేశ విభజన గాయాల స్మృతి దినంగా ఈరోజు జరుపుకుంటున్నాం అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క భారతీయుడు తమ తమ ఇళ్లలపై జాతీయ జెండాలను ఎగరవేసి దేశభక్తిని చాటుకోవాలని మన ప్రధాని నరేంద్ర మోడీ గారు ఇచ్చిన పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు మాజీ జెడ్పిటిస,డోర్నకల్ నియోజకవర్గం కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి దాసరి మురళి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొరిపెల్లి సందీప్ రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## 'అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకానికి దరఖాస్తుల స్వీకరణ

మహబూబాబాద్, ఆగస్ట్ 14, (మనం ప్రతినిధి): 2023-24 విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణా ప్రభుత్వం విదేశీ విద్యాలయములల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడుచున్న 'అంటేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకము' ద్వారా షెడ్యూల్ కులములకు చెందిన విద్యార్థులకు 20 లక్షల రూపాయల స్కాలర్ షిప్ అందించుటకు ఎస్సీ విద్యార్థుల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సోమవారంనాడు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. యు. యస్.ఎ యు కె ఆస్ట్రేలియా కెనడా సింగపూర్ జర్మని జపాన్ సౌత్ కొరియా న్యూజిలాండ్ విశ్వ విద్యాలయములల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదలగు ప్రొఫెషనల్ కోర్సులల్లో చదువాలనుకుంటున్న ఎస్సీ విద్యార్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పెద్యుల్ కులాల అభివృద్ధి అధికారి తెలిపారు. విద్యార్థులు 30-09-2023 వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని ఆసక్తి గల యస్సీ విద్యార్థులు ఇట్టి సదవకాశమును వినియోగించుకోగలరని తెలియజేశారు. తెలంగాణకు చెందిన యస్సీ కులమునకు చెందినవారు సంవత్సర ఆదాయము 3.00 లక్షలకు మించకుండ ఉండాలని పి.జి చదవడానికి పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో ఫస్ట్ క్లాస్ మార్కులు వచ్చి ఉండాలని టిఒఈఎఫ్ఎల్/ఐఇఎల్టిఎస్/జీఆర్ఇ/జీఎమ్ఏటి నందు అర్హత కలిగి ఉండాలని పాస్ పోర్ట్ నందు వీసా అర్హత కలిగి ఉండాలని విదేశీ విశ్వ విద్యాలయము నందు అడ్మిషన్ పొంది ఉండాలని ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే ఈ పథకము నకు అర్హులని తెలిపారు. కావున జిల్లాలోని అర్హులైన యస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని, నిర్దిష్ట మైన ఫార్మాట్లో అవసరమైన డాక్యుమెంట్లతో విద్యార్థులు ధరఖాస్తూ చేసుకోవాలని ఈ పథకం నకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ పాస్ వెబ్ సైట్లో లో అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.

## జర్నలిస్టులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని వినతి



తొర్రూరు, ఆగస్టు 13 (మనం న్యూస్): తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఏండ్ల తరబడి వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారికి వెంటనే డబుల్ బెడ్ రూములు మంజూరు చేయాలని తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తొర్రూరు ఆర్డీవో నరసింహారావు కి అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు రెండు పడకల గదులను అందజేస్తున్న నేపథ్యంలో తొర్రూరు మున్సిపాలిటీలోనీ అన్నారం రోడ్ లో నిర్మిస్తున్న రెండు పడకల గదుల ఇండ్లను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చొరవతో అందజేసే క్రమంలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు బదులగా కొంత మంది అర్హత లేనివారు అనర్హులైన జర్నలిస్టులు కానీ కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం ఉన్నవారు 2004 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు హయాం లో 13 మంది జర్నలిస్టులు జర్నలిస్టుల కోటాలో స్థలాలు ఇల్లు పొందిన వారు ఒక పత్రిక నుండి ఒకరి పేరు కంటే ఎక్కువ మందికి కేటాయించడం స్థానికేతర్లకు బంధుమిత్రులకు ప్రాధాన్యత కల్పించడం ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు కేటా యించు కోవడం కనీసం 3సంవత్సరాల అనుభవం లేని వారికి కేటాయిస్తూ గోప్యంగా జాబితాను ఏర్పాటు చేయడం చాలా దురదృష్టకరమని అర్హులైన తోటి వర్కింగ్ జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతినే విధంగా పక్షపాతం వహిస్తూ కొంత మంది జర్నలిజం పేరుతో ఆర్థికపరమైన లాభాలను ఆశిస్తూ అనుచరులకు లబ్ధి చేకూర్చుకోవాలనుకుంటున్నారని అధికారులు కూడా మభ్య పెడుతు పారదర్శకత వహించాల్సిన తహసిల్దార్ ఆర్డీవోలు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల జాబితా పేర్లను చూపించకపోగా ఏలాంటి సమాచారం ఇవ్వకపోవడం వెనుక రహస్యా ఏంటంటూ వ్యక్తిగతంగా దరఖాస్తులను స్వీకరించకుండా రహస్య ఒప్పందాలతో కొంతమంది ఇచ్చిన పేర్లనే పట్టాలు జారీచేసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్న వారు ఇప్పటికైనా దూరదృష్టితో పారదర్శకతతో ఆహార భద్రత కార్డులు ఉన్న నిజమైన అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు మౌఖిక విధానం ద్వారా అసలైన జర్నలిస్టులను గుర్తించి రెండు పడకల గదులను కేటాయించవలసిందిగా కోరుకుంటు త్వరలో మంత్రి ఎర్రబెల్లిని, జిల్లా కలెక్టర్ ను కలుస్తామని ఇట్టి విషయాలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామని తోటి వర్కింగ్ జర్నలిస్టులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరువూరు మండల వర్కింగ్ జర్నలిస్టులు మహమ్మద్ అమీర్, వెల్తూరి పూర్ణ రామచందర్, పెందోట కిషన్ రావు,గూడెల్లి యాకయ్య, పాండుల బిక్షపతి, కొమ్ము దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులకు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు కేటాయించాలి

- పీఏసీఎస్ చైర్మన్ హరి ప్రసాద్, బోప్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్




తొర్రూరు, ఆగస్టు 13 (మనం న్యూస్): అన్ని రాజకీయ పార్టీలు బ్రాహ్మణులకు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు కేటాయించి సముచిత స్థానం కల్పించాలని పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ (బోప్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్‌లు అన్నారు. డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డులో పాలకుర్తి నియోజకవర్గ బ్రాహ్మణ ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్, సుధాకర్‌లు మాట్లాడుతూ ఒకప్పుడు రాజకీయాల్లో బ్రాహ్మణులు కీలకంగా ఉండే వారని, ప్రస్తుతం వారిని సలహాలు, సూచనలకే పరిమితం చేస్తున్నారన్నారు. నేటి రాజకీయాల్లో బ్రాహ్మణులకు సముచిత స్థానం దక్కడం లేదన్నారు. బ్రాహ్మణ దామాషా ప్రకారం చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. బ్రాహ్మణులకు గౌరవం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతే బ్రాహ్మణ పరిషత్ స్థాపనతో బ్రాహ్మణులకు సముచిత స్థానం లభించిందని, అంతకుముందు ఉన్న ప్రభుత్వాలు బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. బ్రాహ్మణులలో అనేక మంది నిరుపేదలు ఉన్నట్లు గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ వారి కుటుంబాలలో వెలుగులు నింపేలా వేలాది మంది అర్చకులకు గౌరవ వేతనం అందిస్తున్నాడని గుర్తు చేశారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్కు ప్రతి ఏటా కోట్లాది నిధులను కేటాయించి నిరుపేద బ్రాహ్మణులకు వివిధ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నాడన్నారు. బ్రాహ్మణులకు వేతనాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని తెలిపారు. బ్రాహ్మణ పరిషత్కు రూ. 100 కోట్లు కేటాయించి బ్రాహ్మణుల ఆత్మగౌరవం పెంచారని, హిందూ ధర్మాన్ని రక్షించడానికే 9 ఎకరాలలో రూ. 12 కోట్లతో బ్రాహ్మణ సదన్ను నిర్మించడం శుభపరిణామన్నారు. తొర్రూరు పట్టణంలోని అమ్మాపురం రోడ్డులోని వేణుగోపాల స్వామి ఆలయానికి చెందిన భూములను వారాంతపు సంత, గోశాల నిర్వహణకు వినియోగించుకుంటున్నారని, ఆలయానికి రావలసిన రుసుములు చెల్లించడం లేదని, దీంతో అర్చకులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. బ్రాహ్మణుల సౌకర్యార్థం తొర్రూరు పట్టణంలో బ్రాహ్మణ భవన్ ఏర్పాటు చేయాలని సమావేశంలో ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు నవీన్ శర్మ , ప్రతినిధులు తమ్మెర విశ్వేశ్వర రావు, వీరభద్రరావు, గంగు శ్రావణ్ శర్మ, రఘు శర్మ, ఓలేటి వెంకటాచార్యులు, సంపత్ కుమార్ ఆచార్యులు, ఓలేటి లక్ష్మణాచార్యులు, కొల్లావజ్జుల రమేష్, అలహరి శ్యామ్, ఉప్పల సురేష్ బాబు, విజయ్ కుమార్, రాంబాబు, నరసింహామూర్తి , సుదీర్, పండిత్ కె వి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపన కోసం ఇందిరమ్మ రాజ్యం రావాలి

- కాంగ్రెస్ ఇల్లందు నియోజక వర్గ నాయకులు జి. రవి



బయ్యారం, ఆగస్ట్ 14 (మనం న్యూస్) : తెలంగాణ ప్రజలు బాగుపడి సమ సమాజ స్థాపన జరగాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని కాంగ్రెస్ ఇల్లందు నియోజక వర్గ నాయకులు జి రవి అన్నారు. గడప గడప కు కాంగ్రెస్ అన్న కార్యక్రమంలో భాగంగా మండలం లోని ఉప్పల పాడు, గౌరారం, నర్శ తండా పంచాయితీల లో ఆయన సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భగా ఆయన రైతులని ప్రజలని ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేదీ కాంగ్రెస్ పార్టీయే నని, కాంగ్రెస్ అధికారం లోకి రాగానే రైతులకు ఏక కాలంలో రూ 2లక్షల రుణాన్ని మాఫీ చేస్తుందని తెలిపారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు ప్రకటించిన వరంగల్ డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సబ్బండ వర్గాల సంక్షేమమే



ధ్యేయంగా రైతులకు రుణ మాఫీ చేయడం తో పాటు, భూమి లేని రైతులకు ఏటా రూ:12వేలు ఆర్థిక సహాయం చేస్తుందని, ధరణి ని రద్దు చేసి పోడు భూముల కు పట్టాల పంపిణీ పంటకంకు గిట్టు బాటు ధర కల్పిస్తుందని, మహిళల పావలా వడ్డీ సదుపాయం, గ్యాస్ సిలిండర్ కేవల రు 500 ల కే అందించడం, నిరుద్యోగుల కు నిరుద్యోగ భృతి రూ 4వేలు, వితంతు మహిళలు, ఒంటరి మహిళలకు రు 4 వేలు పెన్షన్, తెలంగాణ అమర వీరుల కుటుంబాల లో ఒకరికి ఉద్యోగం తో పాటు రు 25 వేళ గౌరవ పెన్షన్ ఇస్తుందని తెలిపారు. తెలంగాణ సమాజ బాగు కోసం 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేతమల్లు, వీరన్న, ఎస్ కే బాబు, పెద్ద వీరన్న, విద్యాసాగర్, కోడి శ్రీను, మిక్కు, లింగయ్య, లక్ష్మి నర్సు, బొద నగేష్ సాంబ శివ రావు, కోటేష్ వీరాస్వామి, సంపత్, రవి,ఆనంద్ పాషా తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే హరిప్రియకే తమ పూర్తి మద్దతు

- మద్దివంచ గ్రామస్తుల నిర్ణయం



ఎంఎల్ఏకు ఘన సన్మానంగార్ల , ఆగస్టు 14(మనం న్యూస్): పల్లె నిద్రలో భాగంగా ఎమ్మెల్యే హరిప్రియ ఇచ్చిన మాట ప్రకారం రాంపురం- మద్దివంచ మార్గంలో గల పాకాల హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి 15 కోట్ల రూపాయలతో మంజూరు చేసి దశాబ్దాల కాలాలపాటు 7 గ్రామాల ప్రజలు వర్షాకాలంలో ఎదుర్కుంటున్న అతిపెద్ద సమస్యను నెరవేర్చిన ఎమ్మెల్యే హరిప్రియకు తమ పూర్తి మద్దతును ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. సోమవారంనాడు స్థానిక పాకాల ఏటి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే హరిప్రియను రాంపురం మద్దివంచ పులిగుట్ట తండా గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ పల్లె నిద్రలో భాగంగా పాదయాత్ర చేసినప్పుడు ప్రజలు గార్ల రాంపురం పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు తనను ప్రశ్నించడంతో పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేయించినప్పుడే మీ గ్రామాలలో తిరిగి మళ్ళీ ఓటు అడుగుతానని వాగ్దానం చేసి అసెంబ్లీ సమావేశంలో ముఖ్యమంత్రి కెసిఆర్ తో కొట్లాడి మరీ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి 15 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందిని రాంపురం మద్దివంచ పులిగుట్ట తండా గ్రామాల ప్రజల దశాబ్దాల చిరకాల కోరిక నెరవేర్చిన తనపై ఇప్పటికైన నమ్మకాన్ని పెట్టుకొని వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా అడగగానే పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జిని మంజూరు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ కు పంచాయతి రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుకు రాష్ట్ర గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఎంపి మాలోత్ కవితలకు పాకాల ఏటి వద్ద వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి ఎమ్మెల్యే హరిప్రియ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడు శివాజీ చౌహాన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, రాంపురం సర్పంచ్ తారాబాయి, గార్ల ఎంపిటీసి శీలంశెట్టి రమేష్, రైతు బంధు మండల కన్వినర్ పానుగంటి రాధాకృష్ణ,కోఆప్షన్ సభ్యులు ఖదీర్ బాబా, లింగాల ఉమేష్, సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు మోతీలాల్, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, ఎంపిటీసి లు గ్రామ శాఖల అద్యక్ష కార్యదర్శులు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రాంపురం మద్దివంచ పులిగుట్ట తండా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులకు న్యాయం చేకూర్చే విధంగా సేవలు చేయాలి

- ఎస్పీ శరత్ చంద్ర పవార్



మహబూబాబాద్, ఆగస్టు 14(మనం ప్రతినిధి): ఫిర్యాదు దారులకు న్యాయం చేకూర్చే విధంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. సోమవారం నాడు మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఎస్పీ వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి సంభందిత అధికా రులకు సూచించారు. ప్రతి రోజు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని బాధితులు నుండి ఫిర్యాదులు స్వీకరించేందుకు ఉదయం 11:00 నుండి 2 వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని ఎస్పీ తెలిపారు.ప్రజల రక్షణ కోసమే అనునిత్యం పోలీసులు పనిచేస్తున్నారని సమస్యలు పరిష్కరించడంలో పోలీసులు ముందుండి ప్రజలకు న్యాయం జరిగేలా చూడటమే పోలీసుల కర్తవ్యం అని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా ప్రతి పోలీసు అధికారి పనిచేయాలని బాధితుల ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఎస్పి ఆదేశించారు.

## నిస్వార్థ సేవకు నిదర్శనం హోంగార్డుల విధులు

- ఎస్పీ శరత్ చంద్ర పవార్



మహబూబాబాద్, ఆగస్టు 14(మనం ప్రతినిధి): నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనం హోంగార్డుల విధులని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. సోమవారంనాడు సుదీర్ఘకాలం పోలీస్ డిపార్ట్మెంట్ కు సేవలందించి పదవీ విరమణ పొందిన హోంగార్డు ఆఫీసర్ సీ.హెచ్ లక్ష్మి నారాయణని ఎస్పీ శరత్ చంద్ర పవార్ శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో హోంగార్డులు పాత్ర చాలా కీలకమైనదని హోంగార్డులు విధులు నిర్వహించడం నిస్వార్థ సేవకు నిదర్శనమని పేర్కొన్నారు. హోంగార్డ్ లక్ష్మి నారాయణనను పూలమాల శాలువాతో సత్కరించి బహుమతిని అందజేశారు.పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని హోంగార్డులు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏ.అర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్ , అర్.ఐ భాస్కర్, అర్.ఎస్.ఐ పుల్ల రావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాల ప్రదర్శన



ఏన్కూరు, ఆగస్ట్ 14, (మనం న్యూస్): ఆజాదీకా అమృత్ కాల్ మహోత్సవంలో భాగంగా భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురువేయాలన్న భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు సోమవారం బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ ఆధ్వర్యంలో ఏన్కూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాలను చేతబూని మండల కేంద్రంలో ప్రదర్శన చేశారు. ప్రధాన కూడలిలో జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించారు. అనంతరం బీజేపీ నాయకులు ఏన్కూరులో ఇంటింటికి తిరిగి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చా ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నరుకుల్ల వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు, దళిత మోర్చా మండల అధ్యక్షుడు రెంటపల్లి నారాయణ, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దుద్దుకూరు కార్తీక్, మండల నాయకులు వజినపల్లి దర్గయ్య, ఏర్పుల భిక్షం కొడబాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ముమ్మరంగా గాలికుంటు టీకాలు



దమ్మపేట, ఆగష్టు 14, (మనం న్యూస్): దమ్మపేట మండలంలో ముమ్మరంగా పశువులకు గాలికుంటు టీకాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సోమవారం రోజు మండలంలోని లింగాలపల్లి గొర్రె గుట్ట జార గుంపు కొమరం ముత్యాల గుంపు సుధా పల్లి గ్రామాల్లో గాలికుంటు టీకాల వేయడం జరిగింది వీటితో పాటుగా తెల్ల పశువులకు లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకాలువేయడం కూడా జరిగింది ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు మాటాడుతూ. ఈ కార్యక్రమం ఈనెల 30 వరకు కొనసాగుతుంది కావున మిగతా గ్రామా రైతులు కూడా వినియోగించుకోవాలని సూచించడం అయినది ఇప్పటివరకు 6,800 పశువులకు గాలి కుంటు టీకాలు వేయడం జరిగిందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పశువుల యజమానులు పాల్గొన్నారు

## రైతుల కుటుంబాలకు చెక్కులు అందజేత



బూర్గంపహాడ్, ఆగష్టు 14, (మనం న్యూస్): బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు అకాలముగా మరణించిన రైతులకు జనరల్ ఇన్సూరెన్స్ కింద 50వేల రూపాయల చెక్కులు మంజూరు అయ్యాయి. సంఘ అధ్యక్షులు బిక్కసాని శ్రీనివాసరావు చేతులమీదుగా మరణించిన రైతుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. మరణించిన రైతుల వివరములు నడిపింటి నరసయ్య సోంపల్లి గ్రామము,ఎడమ బుచ్చమ్మ ఉప్పుసాక గ్రామము, యారం సత్యమారెడ్డి లక్ష్మీపురం గ్రామం. ఈ కార్యక్రమంలో సంఘ సీఈవో బత్తిన ప్రసాద్ సంఘ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సెయింట్ పాల్స్ లో ఘనంగా ఆర్ట్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్



భద్రాచలం, ఆగస్టు 14, (మనం న్యూస్ ) : స్థానిక సెయింట్ పాల్స్ పాఠశాల ఆవరణలో ఆర్ట్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్ ని భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి ఎస్. సమ్మయ్య సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 150 పైగా ప్రదర్శించబడిన విద్యా వైజ్ఞానిక అంశాలను పరిశీలించి, పాఠశాలకు ఉన్న జాతీయస్థాయి గత అనుభవాలను ప్రస్తావించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యను ప్రోత్సహిస్తున్న కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ పాఠశాల హెచ్ఎం డాక్టర్ కే అబ్రహ, డాక్టర్ కే రాధ మంజరిని అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులను, ఈ ఎగ్జిబిషన్లో భాగస్వామ్యాలు అయిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. ఈ ఆర్ట్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్ కు ప్రభుత్వ ఉన్నత పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు అయిన జెపద్మ , శ్రీ చుక్కా శ్రీనివాస్, జయ బాబు, రిటైర్డ్ ఎంఈఓ రామ్మోహన్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. అదేవిధంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె అబ్రహం, హెచ్ఎం డాక్టర్ కే రాధా మంజరి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి నూతన ఆవిష్కరణలకు నాంది పలికేలా, భవిష్యత్ తరాలకు భావి శాస్త్రవేత్తలను అందించే ప్రయత్నంలో పాలుపంచుకున్న విద్యార్థులను అభినందిస్తూ ఆశీర్వదించారు. చివరగా విద్యార్థుల భాగస్వామ్యానికి మార్గాన్ని చూపిన ఉపాధ్యాయులను సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

- కలెక్టర్ విపి గౌతమ్



ఖమ్మం, ఆగష్టు 14, (మనం బ్యూరో): ''గ్రీవెన్స్ డే'' ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో పలు సమస్యలకు సంబంధించి దరఖాస్తుదారులు సమర్పించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించి ఆయా శాఖల అధికారులను పరిశీలించి సత్వర పరిష్కారం చూపాలన్నారు. బోనకల్ మండలం రామాపురం గ్రామంకు చెందిన మల్లెల బాబు తనకు రామాపురం గ్రామం సర్వేనెం.31 ఆలో 1 ఎ01 కుంటలు భూమి ఉన్నదని, అట్టి భూమిని నలమోతు, భర్త సీతారామయ్య, నలమోతు రుక్మిణమ్మ భర్త.నారాయణకు విక్రయించడం జరిగినదని, అట్టి భూమికి సంబంధించి పూర్తి పైకం చెల్లించకుండా 18 కుంటల భూమిని వారిపేరున నమోదు చేయించుకున్నారని, అట్టి భూమిని సర్వే చేయించి వారికి అమ్మినది పోను తనకు రావాలసిన భూమిని ఇప్పించి న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం బోనకల్ మండలం తహశీల్దారును ఆదేశించినారు. నేలకొండపల్లి మండలం అజయ్తండాకు చెందిన మాలోతు వాసు తనకు అజయ్తండా గ్రామం పైనంపల్లి గ్రామ రెవెన్యూలో 1ఎబూఆరు కుంటల తరీ భూమి కలదని పాస్బుక్ కూడా పొందియున్నానని, అట్టి భూమిని తన ప్రక్కన భూమి వారైన మాలోతు సక్రూ దౌర్జన్యంగా కలుపుకున్నారని అట్టి భూమిని సర్వేచేయించి తనకు ఇపించి న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్యనిమిత్తం నేలకొండపల్లి తహశీల్దారును ఆదేశించారు. కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంకు చెందిన బానోతు వెంకటేశ్వరరావు తాను 20 సంవత్సరముల నుండి పోడుభూమిని సాగు చేసుకుంటున్నానని, కాలం కాక గత రెండు సంవత్సరంల నుండి హైద్రాబాదు వలస కూలీ పనులకు వెళ్లడం జరిగినదని, అదే సమయంలో పోడు భూముల సర్వేకు దరఖాస్తు చేసుకోలేకపోయినానని, అట్టి భూమిని సర్వే చేయిం చితనకు పట్టా ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ధరణి ఓఎస్ఇకి సూచించారు. నేలకొండపల్లి మండలం బుద్దారం గ్రామంకు చెందిన నెల్లూరి వెంకటరావమ్మ, భర్త వెంకటనారాయణ (లేటు) తన భర్తకు వారసత్వంగా 5.00 వ్యవసాయ భూమి వచ్చినదని అట్టి భూమికి సంబంధించి ఇద్దరు కుమారులకు సమాన వాటాలుగా ఇవ్వడం జరిగినదని, తన వాటాకు ఉన్న భూమిని కౌలుకు ఇవ్వడం జరిగినదని అట్టి భూమికి దారి ఇవ్వకుండా తన మర్ది కుమారుడు అడ్డుకుంటున్నారని అట్టి వివాదాన్ని పరిష్కరించి తగు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం నేలకొండపల్లి తహశీల్దారును ఆదేశించారు. సింగరేణి మండలం చీమలపాడు గ్రామంకు చెందిన గోకినపల్లి బారతమ్మ తాను రజక వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నానని తాను ఒంటిరి మహిళనని, తనకు ప్రభుత్వం అందించే చేతివృత్తు దారులకు అందించే బి.సి బందు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలకై, యనమగండ్ల రవిబాబు తాను మేదరి కులమునకు చెందిన వాడనని మేదరి వృత్తి గంపలు ఇతర చేతి వృత్తి వస్తువులు తయారు చేసి జీవనం సాగిస్తున్నాని తనకు ఆర్థిక సహాయం అందించగలరని సమర్పించిన దరఖాస్తును జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ని ఆదేశించారు. అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, మధుసూదన్ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు గ్రీవెన్స్లో పాల్గొన్నారు.

## వేజ్ బోర్డు ఏరియర్స్ చెల్లింపులో జాప్యమెందుకు

- 23నెలల కార్మికుల కష్టార్జితాన్ని ఖజానాలో దాచుకుంటారా..?
- వర్కర్స్ యూనియన్ నేతలు జి. వీరస్వామి, వంగా వెంకట్
- గనులు, ఉపరితల విభాగాల కార్యాలయాల ఎదుట నిరసన



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 14, (మనం ప్రతినిధి) : సింగరేణి కార్మికులకు చెల్లించాల్సిన 11వ వేజ్ బోర్డు ఎరియర్స్ డబ్బులు చెల్లించడంలో జాప్యమెందుకని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం ఏరియా కార్యదర్శి జి.వీరస్వామి, కార్పోరేట్ ఏరియా కార్యదర్శి వంగా వెంకట్ ప్రశ్నించారు. యూనియన్ కేంద్ర కమిటి పిలుపులో భాగంగా కొత్తగూడెం ఏరియా, కార్పోరేట్ పరిధిలోని గనులు, ఉపరితల విభాగాల కార్యాలయాల ఎదుట విధుల ప్రారంభ సమయంలో నిరసన తెలిపిన అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు 23నెలలకు సంబందించి వేతనాలు, అలవెన్సులకు సంబందించి 11వ వేజో బోర్డులు పెరిగిన బకాయిలు చెల్లించాల్సి ఉందని, రెండేండ్లు కావస్తున్నా యాజమాన్యం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని ప్రశ్నించారు. కార్మికుల కష్టార్జితాన్ని చెల్లించకుండా ఖజానాలో దాచుకొని నష్టం చేస్తున్నారని ఆరోపించారు. ఎరియర్స్ డబ్బులు యాజమాన్యం అదనంగా చెల్లించేటివి కావని అవి కార్మికు కష్టార్జితమేనన్నారు. కార్మికుల రావాల్సిన డబ్బులు చెల్లించాలని ఆందోళనలు చేయాల్సిన దుస్థితి ఏర్పడటం బాధాకరమన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వి. మల్లికార్జున్రావు, అన్నెం లక్ష్మి నారాయణ, ఎం.ర్సయ్య, కొదురుపాక రాజేంద్ర ప్రసాద్ ఎస్. వి. రమణ, ఎస్. నాగేశ్వర్రావు, ఎస్ కె.హుమాయున్, టి.శేషగిరిరావు, బండారి మల్లయ్య, గుమ్మడి వీరయ్య, బి. తిరుపతి, జె.గట్టయ్య, గోపికృష్ణ, కె.రాజేశ్వర్రావు, పి. చంద్రయ్య, మధుకృష్ణ, టి.నాగయ్య, పి.సుబ్బారావు, గొంతు శ్రీనివాస్, డి.శ్రీనివాస్, నిర్మల, రంజీత్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



భద్రాచలం, ఆగస్టు 14, (మనం న్యూస్ ) : భద్రాచలం శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎంఎల్ఏ పొదెం వీరయ్య సోమవారం పంపిణీ చేశారు. భద్రాచలం నియోజకవర్గం భద్రాచలం పట్టణానికి సంబంధించి 52 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 1,00,116 /- (ఒక లక్ష నూట పదహారు) రూపాయలు విలువగల 52 చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బలుసు నాగ సతీష్, భద్రాచలం తాసిల్దార్ ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ, కుల వృత్తులకు చెక్కుల పంపిణీ



అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 14, (మనం న్యూస్): అశ్వారావుపేటలో ఖమ్మం రోడ్ లో ఉన్న రైతు భవనంలో బిసి కుల, చేతి వృత్తిదార్లుకు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు లక్ష రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి సంక్షేమ పథకాలు ఎన్నో మరెన్నో తీసుకు వచ్చేలా తోడ్పడుతానని మెచ్చా అన్నారు. అలాగే కెసిఆర్ అధికారంలో ఉన్నంతకాలం ఇటువంటి సంక్షేమ పథకాలకు కొలువు ఉండదు అని తెలిపారు. అశ్వారావుపేట లో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేస్తానని అలాగే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు జల్లిపల్లి శ్రీరామమూర్తి. మండల బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ బండి పుల్లారావు. అశ్వారావుపేట మండల అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ. వార్డ్ మెంబర్లు బి ఆర్ ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహనీయుల స్ఫూర్తితో అద్భుత ప్రగతి

- అట్టడుగు వర్గాలకు స్వాతంత్ర్య ఫలాలు
- అభివృద్ధి ప్రధాత కేసీఆర్
- ప్రజలకు ఎంపీ నామ నాగేశ్వరరావు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



ఖమ్మం, ఆగస్టు 14, (మనం బ్యూరో) : స్వాతంత్ర్యం సాధనలో అలుపెరగని పోరాటం చేసిన మహనీయులను, త్యాగధనులను స్మరించుకుంటూ బీఆర్ఎస్ లోక్సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు 77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుల ఇచ్చిన స్ఫూర్తితో సమాజ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ భక్తుల, అమరవీరుల ఆశయాలు, త్యాగాల స్ఫూర్తితో సాతంత్ర్య ఫలాలు అట్టుడుగు వర్గాలకు అందించిన ఘనత తెలంగాణ సీఎం కేసీఆర్ కే దక్కు తుందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నిర్ధేశకత్వంలో 9 ఏళ్లలో తెలంగాణలో అద్భుత ప్రగతి ఆవిష్కృతమైందని అన్నారు. అనేక సంక్షేమ పధకాలతో తెలంగాణా దేశానికే దిక్సూచిగా మారిందని అన్నారు. రైతు ను రాజుగా చేసిన ఘనత ఒక్క కేసీఆర్కే దక్కిందన్నారు. రైతు బంధు, రైతుబీమా,24 గంటల ఉచిత కరెంట్, రుణమాఫీ, మిషన్ కాక తీయ వంటి సంక్షేమ కార్యక్రమాలతో తెలంగాణ దేశంలోనే నెంబర్వన్గా దూసుకుపోతుందన్నారు. కేవలం ముఖ్య మంత్రి కేసీఆర్ వల్లనే ఇంతటి ప్రగతి సాధ్యమైందని నామ పేర్కొన్నారు. అతి స్వల్పకాలంలోనే కేసీఆర్ వల్ల తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థా నానికి చేరుకోవడం జరిగింద న్నారు. అప్పులు రీపేమెంట్, వడ్డీల చెల్లింపుల్లో తెలంగాణ దే శానికే మార్గదర్శిగా ఉందని స్వయంగా కాగ్ వెల్లడిరచిందని గుర్తు చేశారు. అభివృద్ధి పనులకు కేటాయిం పులు, ఖర్చులో తెలంగాణ దేశానికే రోల్మోడల్గా నిలిచింద న్నారు. ప్రజల ఆదా యాన్ని పెంచడంతో పాటు ఆర్థిక వృద్ధి రేటును కూడా రికార్డు స్థాయిలో పెంచుకుంటున్న ఘ నత కూడా తెలంగాణాదేనని అ న్నారు. ఉత్ప త్తి రంగాలకు పెద్దపీట వేస్తూ దూసు కుపోతుందన్నారు. దండగ అన్న వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత కూడా సీఎం కేసీఆర్దేనని అన్నారు. నే డు పెద్ద ఎత్తున ధా న్యం ఉత్పత్తి చేస్తూ దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ నిలిచిందన్నారు. 9 ఏళ్లలోనే 2.30 కోట్ల ఎక రాలకు సాగు విస్తీర్ణం పెరిగిం దన్నారు. రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వ డం వల్ల ఇంత అభివృద్ధి జరి గిందని నామ అన్నారు రైతుల పండిరచిన ధాన్యం మొ త్తా న్ని కొను గోలు చేస్తున్న రాష్ట్రం దేశంలో ఒక్క తెలంగాణ మాత్రమేనని అ న్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఈనాటి వరకు రూ. 1లక్షా33 వేల కోట్ల ఖర్చు చేసి,722.92లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరిం చిం దని నామ పేర్కొన్నారు.

## పంద్రాగస్టు వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 14, (మనం ప్రతినిధి): జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక జిల్లా ప్రజలకు 77 స్వాతంత్ర దినో త్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం ప్రగతి మైదా నంలో కలెక్టర్ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల విద్యార్థులచే నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమాలకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. స్టాల్స్ పరిశీలించిన కలెక్టర్ ఆయా శాఖల శాఖ పరంగా జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలపై ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఉదయం 20 గంటలకు ఐడిఓసి కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ తదుపరి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ప్రగతి మైదానానికి చేరుకోవాలని చెప్పారు. ఉదయం 11 గంటలకు ప్రగతి మైదానంలో ముఖ్య అతిధి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రభుత్వ విప్ ప్రసంగిస్తారని చెప్పారు. అనంతరం పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి ప్రశంషా పత్రాలు, స్టాళ్లు సందర్శన, అసెట్స్ పంపిణీ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మసూదన్ రాజ్, ఎఎస్పీ విజయ్ కుమార్, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ సంజీవరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, మహిళా సంక్షేమ అధికారి సబిత, బిసి సంక్షేమ అధికారి ఇందిర, ఆర్డిఓ శిరీష, తహసిల్దార్ పుల్లయ్య, ఏఓ గన్యా తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ లో చక్కగా రాణించాలంటే పాఠశాల విద్యనే చక్కని పునాది

- ఎంపీడీఓ సిలార్ సాహెబ్



మధిర, ఆగస్ట్ 14, (మనం న్యూస్): మధిర మండలంలోని మాటూర్ ఉన్నత పాఠశాలలో గత ఏప్రిల్ లో పదవ తరగతి పూర్తి చేసుకున్న మెరిట్ విద్యార్థులకు దాతలు గడ్డమణుగు సత్యనారాయణ రావు, గడ్డమణుగు వెంకటరమణారావులు వారి తల్లితండ్రులు గడ్డమణుగు నరసింహారావు, కమలమ్మల జ్ఞాపకార్థం ఎంపీడీఓ సిలార్ సాహెబ్, ఎమ్ఇఒ వై ప్రభాకర్, రిటైర్డ్ ఎంపీడీఓ మాధవరపు నాగేశ్వరావుల చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీవి సాయి కృష్ణమాచార్యులు తెలిపారు. అనంతరం మధిర మం డలంలోని వివిధ పాఠశాలకు కావలసిన భౌతిక వనరులను సమకూ రుస్తూ, చక్కని కార్యక్రమాలు నిర్వహిస్తున్న రిటైర్డ్ ఎంపీడీవో మాధవ రపు నాగేశ్వరావు మాట్లాడుతూ మధిర మండలంలోని మాటూరు గ్రామానికి ఒక ప్రత్యేకత ఉందని, అటువంటి గ్రామంలో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తూ తల్లి తండ్రులకు,గ్రామస్థులకు ఉపాధ్యాయు లకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం పాఠశాల విద్యా ర్థుల త్రాగునీటి అవస రం కోసం మోటార్ మరియు పైప్ లైన్ నిమిత్తం ఏడువేల ఐదువందల అరవై తొమ్మిది రూపాయల నగదును పాఠశాల ప్ర ధానోపాధ్యాయులకు అందజేయడం జరిగింది.మెరిట్ విద్యార్థులకు సా యి వినయ్, సిద్దార్థ, భవ్య శ్రీ, ఉపేంద్ర లకు నగదు బహుమతులు అం దించడం జరిగింది. అనంతరం దాతల సహకారంతో పాఠశాల విద్యా ర్థులకు గ్రామస్తులకు స్వీట్ ప్యాకెట్లు అందించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షులు శ్రీ మాధవరపు అశోక్, టెక్నికల్ అసిస్టెంట్ అనిల్, విలేజ్ సెక్రటరీ కృష్ణా రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భక్తుల ప్రాణరక్షణే ధ్యేయంగా పలు నిర్ణయాలు

- దివ్యదర్శనం టోకెన్ల భక్తులు రోడ్డుమార్గంలోనూ వెళ్లొచ్చు
- టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి





తిరుపతి(టీటీడీ),ఆగస్టు 14, మనం న్యూస్: తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వచ్చే భక్తులకు ఎలాంటి అపాయం కలగకుండా వారి ప్రాణరక్షణే ధ్యేయంగా పలు నిర్ణయాలు తీసుకున్నామని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. కాలినడక మార్గాలు, ఘాట్లలో యాత్రికుల భద్రత దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలపై సోమవారం సాయంత్రం తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్రాంతి గృహంలో టీటీడీ ఈవో, ఎస్పీ, అటవీ శాఖ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఇతర అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ అలిపిరి, శ్రీవారిమెట్టు నడకమార్గాల్లో ఉద యం 5 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే 12 ఏళ్లలోపు చిన్నపిల్లలను వారి తల్లిదండ్రులతో సహా అనుమ తిస్తామన్నారు. పెద్దవారిని రాత్రి 10 గంటల వరకు అనుమతిస్తామని చెప్పారు. నడకదారి భక్తులకు సహాయకారిగా ఉండేలా ప్రతి ఒక్కరికీ ఊతకర్ర ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఘాట్ రోడ్లలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ద్విచక్ర వాహనాలను అనుమతిస్తామని తెలిపారు. భక్తుల రక్షణకు గాను అటవీ శాఖ ఆధ్వర్యంలో నిపుణులైన అటవీ సిబ్బందిని నియమించుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. భక్తులను గుంపులుగా పంపుతామని, వీరికి సెక్యూరిటీ గార్డులు భద్రతగా ఉంటారని చెప్పారు. సాధు జంతువులకు ఆహారపదార్థాలు అందించడాన్ని, అలాచేసే వారిపైనా, ఆహార పదార్థాలు విక్రయించే వారిపైనా చర్యలు తీసుకుంటామని వివరించారు. నడకదారుల్లో ఉన్న హోటళ్ల నుండి వ్యర్థాలు వదిలివేయకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. నడకదారుల్లో 500 కెమెరా ట్రాప్ లు ఏర్పాటు చేశామని, అవసరమైతే డ్రోన్లను కూడా వినియోగిస్తామని తెలిపారు. వైల్ లైఫ్ అవుట్ పోస్టులు 24/7 ఏర్పాటు చేసి అనిమల్ ట్రాకర్స్, డాక్టర్లను అందుబాటులో ఉంచుతామన్నారు. రోడ్డుకిరువైపులా 30 అడుగుల దూరం కనిపించేలా ఫోకస్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఫెన్సింగ్ ఏర్పాటుకు అటవీ శాఖ కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులు అధ్యయనం చేసి నివేదిక సమర్పిస్తారని, అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్రూరమృగాలపై భక్తులకు అవగాహన కల్పించేందుకు అలిపిరి, గాలిగోపురం, ఏడో మైలు వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీవారి మెట్టు వద్ద రోజుకు 15 వేల దివ్యదర్శనం టోకెన్లు జారీ చేస్తున్నామని, మధ్యలో వీటిని స్కానింగ్ చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. దివ్య దర్శనం టోకెన్లు పొందిన భక్తులు రోడ్డు మార్గంలో కూడా తిరుమలకు వెళ్లవచ్చని చెప్పారు.ఈ సమావేశంలో టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి, అటవీ శాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ శ్రీమతి శాంతిప్రియ పాండే, జెఈవోలు శ్రీమతి సదా భార్గవి,వీరబ్రహ్మం, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ, తిరుపతి సిసిఎఫ్ పి.నాగేశ్వరరావు, ఎస్వీ జూపార్క్ క్యూరేటర్ సి.సెల్వం,తిరుపతి డిఎఫ్ఓ జి.సతీష్, డిఎఫ్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 21వ రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

- తహశీల్దార్ శిరీష



చంద్రగిరి, ఆగస్టు 14, మనం న్యూస్ : 21వ మహా సభల గోడపత్రిక ను మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ శిరీష ఆవిష్కరించారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస రావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు ఈశ్వరయ్య ఆధ్వర్యంలోచలో విజయవాడఈనెల 21,22 తేదీలలో 21వ మహాసభల గోడపత్రిక ఆవిష్కరించడం జరిగింది. ఈ మహాసభ కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొంటారని వక్తులు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి 3 రోజులు ఎస్ సి ఆర్ మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ ఉద్యోగ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా చర్యలు చేపట్టేందుకుచలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్జీవోల ప్రధాన కార్యదర్శి స్వర్ణలత, జాయింట్ సెక్రెటరీ ప్రమీల, కోశాధికారి వెంకటలక్ష్మి, సభ్యులు వీరాంజనేయులు, ఆదినారాయణ, వీఆర్వోలు భాస్కర్, మునస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి



కాణిపాకం, ఆగస్టు 14, మనం న్యూస్: శ్రీ స్వామివారి దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ . సుజాత, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన దేవస్థానం ఈ.వో వెంకటేశు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ రంగస్వామి, సీ.ఐ రవి శంకర్ రెడ్డి, కాణిపాకం ఎస్.ఐ, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కావడిలు చెల్లింపులు



రామకుప్పం, ఆగస్టు 14, మనం న్యూస్ : మండల కేంద్రమైన రామకుప్పంలో వెలసియున్న శ్రీవళ్ళీదేవసేన శ్రీ సుబ్రమణ్యస్వామి వారికి సోమవారం భక్తులు కావడీలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు భగళనత్తం, మిట్టపల్లి,ఐపగానిపల్లి, కేంపసముద్రం,బంధార్లపల్లి గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో రథకావడి వెల్ మురుగన్ కావడి శులంకావడి వివిదరకాలు కావడిలతో రామకుప్పం పురవీధులలోవెల్ మురుగన్ కావడి వాయిద్యాలతోభక్తులకు ప్రదర్శనలు ఇస్తూ శ్రీ వళ్ళీదేవా సేన శ్రీ సుబ్రమణ్యస్వామి ఆలయం వరకు వెళ్ళి భక్తులు స్వామి వారికి కావడీలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు.

## మండల కన్వీనర్ పదవిని యువ నాయుకుడుకి ఇస్తాం

- ఉన్నం.వాసుదేవ నాయుడు



తొట్టంబేడు, ఆగస్టు 14, మనం న్యూస్: మండల వైయస్సార్సీపి కన్వీనర్ పదవికి త్వరలోనే రాజీనామా చేస్తానని ఈ పదవిని యువ నాయకుడికి అందిస్తామని మండల కన్వీనర్ ఉన్నం.వాసుదేవ నాయుడు అన్నారు.పదవి పై ఏనాడు వేమోహం లేదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.తొట్టంబేడు మండల కార్యాలయంలో మండల ఇన్చార్జ్ వాసుదేవ నాయుడు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ మండల ఇంచార్జ్ గాలి.మురళి నాయుడు పై పలు సవాల్ విశారు. 20 లక్షలు పిల్లమేడు గ్రామంలో ఎన్ఆర్జిఎస్ నిధులు రాలేదని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని మామ నా కూతురు చదువుకోవాలి నిధులు మంజూరు చేయండి అని అడుక్కున్నాడని తెలిపారు. సింగిల్ విండో లో ఒక అవినీతి ఆఫీసర్ని వేసుకోని ఆ అవినీతి ఆఫీసర్ రామబట్లపల్లి, పిల్లమేడు, చేమూరు, చియ్యవరం పలు పంచాయతీలలో కోట్ల రూపాయలు వర్క్ చేసి అవినీతి దనాన్ని సొమ్ము చేసుకున్నారని అన్నారు. ఈ మండలంలో తెలుగుదేశం పార్టీ నాశనం అవ్వడానికి మీ కుటుంబమే కారణమని అన్నారు. సింగిల్ విండో చైర్మన్ మనీ నాయుడు మాట్లాడుతూ పెన్నలపాడు సర్పంచ్ విషయంలో కూడా తప్పుడు ఆరోపణలు చేశారని,వాసుదేవ నాయుడు ఎప్పుడు పార్టీ కట్టుబడి ఉంటాడని అన్నారు. వాసు నాయుడు మాట్లాడుతూ నా వ్యక్తిగతంగా ఏనాడు బొజ్జల బృందమును కలవలేదని నెల్లూరుజిల్లా లో జరిగిన కర్మ క్రియల కార్యక్రమంలో బొజ్జల బృందమ్మ నన్ను, నా భార్యను పరామర్శించారని వాసుదేవ నాయుడు అన్నారు. ఎంపీపీ ఉన్నం. నిర్మలమ్మ మాట్లాడుతూ పదిమందిలో మాట్లాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం రాఘవులు, పెన్నలపాడు సర్పంచ్, పూడి వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ చెరకు నరసింహనాయుడు సింగిల్ విండో చైర్మన్ మని నాయుడు తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాళహస్తిలో హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ

- ప్రజల హృదయాలలో దేశభక్తి భావాన్ని ప్రేరేపించడం కోసమే ర్యాలీ కోలా ఆనంద్ కుమార్



శ్రీకాళహస్తి, ఆగస్టు 14, మనం న్యూస్: పట్టణంలో రాష్ట్ర మీడియా ప్రతినిధి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ నిర్వహించారు. సోమవారం భారీ ఎత్తున తరలివచ్చిన విద్యార్థిని విద్యార్థుల సమూహంతో బిజెపి నాయకులు, కార్యకర్తలుతో జాతీయ జెండాలతో, భారత్ మాతాకీ జై అని నినాదాలు చేస్తూ వినూత్నమైన రీతిలో దేశభక్తిని ఉట్టిపడేలా నాలుగు మాడ వీధుల్లో తిరంగా ర్యాలీ నిర్వహించారు. హర్ ఘర్ తిరంగా అనేది జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఇంటింటికి తీసుకురావడానికి ప్రజల హృదయాలలో దేశభక్తి ప్రోత్సహించడానికని అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ అన్నారు.భారతదేశానికి స్వాతంత్ర్యం గుర్తుగా దానిని ప్రతి ఇంటి పైన జెండాను ఎగురవేయడానికి ప్రచారం చేసి, ప్రజల హృదయాలలో దేశభక్తి భావాన్ని ప్రేరేపించడం కోసం అన్నారు.తిరంగా ర్యాలీని పట్టణంలో భారీ ఎత్తున మాతరం-వందేమాతరం అనే నినాదాలతో హోరెత్తించారు ర్యాలీ దేశ ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం, దేశ ప్రగతి, దేశ ఐక్యత కోసం భిన్నత్వంలో ఏకత్వం, ప్రజాస్వామ్య విలువలను ప్రజలకు తిరంగా ర్యాలీ గుర్తు చేస్తుందని రాబోయే తరాలకు బలమైన, సమగ్రమైన, సంపన్నమైన దేశాన్ని నిర్మించాలనే నిబద్ధతను విద్యార్థులకు మార్గదర్శక సూత్రాలుగా ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.కార్యక్రమం లో కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్, రాష్ట్ర కార్యదర్శి కండ్రిగ ఉమ, రూరల్ మండల అధ్యక్షులు కునాటి నాగరాజు, తొట్టంబేడు పార్టీ అధ్యక్షులు వేడం కృష్ణయ్య, మండల ఇంచార్జ్ కొండేటి గోపాల్, ఎల్. గోపాల్, కన్నా వెంకటేశ్వర్లు, మద్దు వాసు యాదవ్, కోనేటి అయ్యప్ప, కటికం చంద్రశేఖర్, ఇమ్మిడిశెట్టి మోహన్, బొక్కసం యుగంధర్, పుణ్యం ఢిల్లీ కుమార్, బొక్కసం కిరణ్ మణి, మోదుగుల నాగరాజు, పేరుబోయిన ధర్మయ్య, పోలి సత్య, పి. రవి అచ్చారి, వాసు, బాలాజీ నాయుడు, రమేష్ యాదవ్, సజ్జ హరీష్, తానికొండ్ల భరత్ కుమార్, కుమార్, సుబ్రమణ్యం రాయల్, వినోద్, రమేష్ నాయుడు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకీగ్రీవంగా గుడుపల్లి వాల్మీకి సాధికార కమిటీ ఎన్నిక



కుప్పం, ఆగస్టు 14, మనం న్యూస్: గుడుపల్లి మండలం సంబంధించిమండల పరిధిలో నెలకొని ఉన్న రాళ్లగంగమ్మ ఆలయంలో జిల్లా వాల్మీకి కార్యదర్శి బెటప్ప నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాల్మీకి ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వాల్మీకి సాధికార సమితి కన్వీనర్ పులా నాగరాజు పాల్గొని సభలో ప్రసంగిస్తూ రాష్ట్రం లో వాల్మీకీలు ఎనకబడి ఉన్నారని వారి చిరకాల కోరిక అయిన ఎస్టీ సాధన నేటికి నెరవేరలేదని ఆవేదన చెందారు ఎస్టీ సాధన తెదేపా తోనే తెచ్చేది చంద్రబాబునాయుడు అంటూ అభిప్రాయ పడ్డారు నాగరాజు ఆధ్వర్యంలో గుడుపల్లి మండల వాల్మీకి సాధికార సమితి గౌరవ అధ్యక్షు డుగా మునిరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శిగా పురుషోత్తం నాయుడు, ను గుడుపల్లి మండలం నుంచి విచ్చేసిన వాల్మీకి కుటుంబస భ్యులు, అదేవి. దంగా రామకుప్పం, శాంతిపురం,కుప్పం మండలంలోని ముఖ్యనాయకులు,అధ్యక్షులు,కార్యదర్శిలు సమక్షంలో వీరిని ఏకీగ్రీవంగా ఎన్నుకొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి సాధికార కమిటీ సభ్యులు,సింగిరి శ్రీనివాసులు,తెదేపా సీనియర్ నాయకులు జైరామప్ప,గోవిందస్వామి,టి ఎం మంజు,దము,సురేష్,వాల్మీకి కులబంధావులు వాల్మీకి యువకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఘనంగా ఇంటర్న్‌షిప్ కార్యక్రమం



కుప్పం, ఆగస్టు 14, మనం న్యూస్ : కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఇంటర్నెట్ షిప్ ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ జింక లక్ష్మీనారాయణ తెలిపారు ఇంటర్నెట్ షిప్ 3 సంవత్సరం బిఏ,బికాం, బీఎస్సీ 5 వ సెమిస్టర్ చదువు తున్న విద్యార్థులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ విద్యార్థుల ఉద్దేశించి ను ప్రసంగించారు ఈ ఇంటర్నెట్ షిప్ ప్రెస్ మైండ్ హబ్ నుంచి నిష్పత్తు లైన ఫ్యాకల్టీ హైదరాబాదు నుండి పిలిపించి విద్యార్థులకు అవసరమైన పిజితోన్ ,హెచ్ ఆర్ సిల్క్ ,డిజిటల్ ,మార్కెటింగ్, లాంటి కోర్సులను పేద పిల్లలకు తరగతులు నిర్వహించినట్లు తెలియజేశారు పిజిషియన్ ప్రాజెక్ట్ చేయడం ద్వారా వివిధ ఎంఎన్సి కంపెనీలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి డిగ్రీ తో పాటు ఉద్యోగ అవకాశాన్ని కూడా పొందే అవకా శం ప్రస్తుతం కల్పిస్తుందిఈ కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ నారాయణ మూర్తి, ఫ్రెస్ మైండ్ ఆబ్ ఫ్యాకాలిటి , ఇంటర్న షిప్ మెంబర్స్, విద్యా ర్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం



శాంతిపురం, ఆగస్టు 14, మనం న్యూస్: సోమవారం మండల పరిధిలోని సొన్నేగానిపల్లి గ్రామ పంచాయతీ సచివాలయంలలో 76 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంలో భాగంగా కేంద్ర ప్రభుత్వంఆజాదీకా అమృత్ మహోత్సవ్ అనే నినాదంతో దేశవ్యాప్తంగా భాగంగా మన దేశ స్ఫూర్తిని చాటుతూ నా దేశం నా భూమి సైనిక స్ఫూర్తిని చాటుతూ వీరులకు వందనం పర్యావరణ స్ఫూర్తిని చాటేందుకు నేలతల్లికి వందనం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రాంగణంలో చెట్లను నాటారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు, సొన్నేగానిపల్లి గ్రామ సర్పంచ్ పుష్పలత గ్రామపంచాయతీ కార్యదర్శి రవి నాయక్, స్టేట్ డైరెక్టర్ కృష్ణమూర్తి, వైసిపి నేతలు విజయ్ కుమార్,ఉపాధి హామీ ఎపిఓ అనిల్, గ్రామ సచివాలయ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది,వాలంటీర్లు మరియు పలువురు నేతలు పాల్గొన్నారు.

## వేడుకగా గంగమ్మ గ్రామమహోత్సవం



శ్రీకాళహస్తి, ఆగస్టు 14, మనం న్యూస్: పట్టణంలోని బహుదూర్ పేటలో వెలసిన శ్రీ నల్లగంగమ్మ అమ్మవారికి ఆడి మాసం సందర్భంగా ఆదివారంరాత్రి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ పెద్దలు అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారిని పట్టు వస్త్రాలతో, సువర్ణ ఆభరణాలతో, పరిమళ భరితమైన పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారు పుర వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు అమ్మవారికి అడుగడుగునా కర్పూరనీరాజనం పలికారు. పూలు పండ్లు కొబ్బరి కాయలు సమర్పించి తమ మొక్కుబడులను తీర్చుకునీ అమ్మవారి కృపా కటాక్షాలు పొందారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా టిడిపి పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల సుదీర్ రెడ్డి తల్లి గారు బృందమ్మ దర్శించుకున్నారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కంటా రమేష్,దిలీప్,కృష్ణమూర్తి,ప్రదీప్,అనిల్, గణ,నారాయణ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న జోగినాయుడు



శ్రీకాళహస్తి, ఆగస్టు 14, మనం న్యూస్: సినీనటుడు, ఏపీ కల్చర్ కమిషన్ క్రియేటివ్ హెడ్ జోగి నాయుడు దంపతులుసోమవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకు న్నా రు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికి తీర్ధప్రసాదాలను అందజేశారు.

## వినాయక స్వామివారి గో సంరక్షణ ట్రస్ట్‌కు లక్ష రూపాయలు విరాళం

కాణిపాకం, ఆగస్టు 14, మనం న్యూస్: శ్రీ స్వామివారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం - 1,00,000/- రూపాయలు, దాత -ఎస్ఆర్కె ఐఎన్ఈఆర్ఏ, శ్రీనివాస్ రాజేష్ , చెన్నై వాస్తవ్యులు, వీరికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్ధ ప్రసాదాలను అందజేసిన సూపర్డెంట్ రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్ ఉన్నారు.

## బండి కుమార్‌కు ఘన సన్మానం

- జిల్లా టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్

తిరుపతి, ఆగస్టు 14, మనం న్యూస్ : రాష్ట్రంలోని టూ వీలర్స్ మెకానిక్స్ సమస్యల పరిష్కారం తిరుపతి జిల్లా టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ బలోపేతంలో భాగంగా ఆదివారం పుంగనూరు టు వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు బండి కుమార్ పలువురు నేతలను తిరుపతి జిల్లా టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆవుల ముని రెడ్డి వారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాఅధ్యక్షులు ఆవుల మునిరెడ్డి తో పాటు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణరావు సెక్రెటరీ జలంధర్ జాయింట్ సెక్రెటరీ తేజో రెడ్డిలు పుంగనూరు టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు బండి కుమార్ తో పాటు ఉపాధ్యక్షులు అస్మతుల్లా సెక్రెటరీ ఖాదర్ వల్లి (చోటు) జాయింట్ సెక్రెటరీ ఎం సుధాకర్ ట్రెజరర్ అబ్దుల్లా రాహుప్ లను వారు శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం ఆవుల మునిరెడ్డి బండి కుమార్ లక్ష్మణరావు జలంధర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని టువెలర్స్ మెకానిక్స్ ను అసంకటి ప్ర కార్మికులుగా గుర్తించి ప్రభుత్వం నుండి అన్ని సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు సభ్యులు టూ వీలర్స్ మెకానిక్స్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు సంక్షేమ పథకాలు

- బిఆర్ఎస్ నేత సింగిరెడ్డి వాసంతి



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 14 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో గడప గడపకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందుతున్నాయని, 9ఏళ్లల్లో జరిగిన అభివృద్ధిపై గ్రామాల్లో చర్చ పెట్టాలని బిఆర్ఎస్ నేత సింగిరెడ్డి వాసంతి తెలిపారు. పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మహిళా ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొని మట్లాడారు. ఆడబిడ్డలకు అన్ని విధాలుగా తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ-ముబారక్, అమ్మ ఒడి, ఆరోగ్య లక్ష్మి, న్యూట్రీషన్ కిట్, వితంతు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు, ఆసార పింఛన్లు, కేసిఆర్ కిట్, బాలికల గురుకుల విద్యాలయాలు, షీటీంలు, మహిళలకు చట్ట సభల్లో 50శాతం ప్రానిథ్యం ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అమలవుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఫౌండర్స్ ల్యాబ్ సిఇఓ, వీ హబ్ మాజీ వైస్ ప్రెసిడెంట్ కాసర్ల గడ్డ శకుంతల, బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కర్త వంగూరు ప్రమోద్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్లు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫొటో గ్రాఫర్‌కు జాతీయ స్థాయి గుర్తింపు



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 14 (మనం న్యూస్) : వనపర్తి పట్టణానికి చెందిన కంచ రాజ్ కుమార్‌కు ఫెరడేషన్ ఆఫ్ ఇండియా ఫొటో గ్రఫీ సంస్థ వారు ప్రతి సంవత్సరం నిర్వహించే హానర్స్‌కు సంబంధించి న రాజ్ కుమార్‌వి 250 ఫొటో లు పంపించడం జరిగింది. ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఫొటో గ్రఫీ వారు రాజు తీసిన చిత్రాలను పరిశీలించి వాటికి సంబంధించి రాజుకు ఏఎఫ్ఐపి హానర్‌తో సత్కరించారు. ఈ హానర్‌ను వచ్చే నెలలో జరిగే(ఎఫ్ఐపి) మీట్ బీహార్లో అందించడం జరుగుతుంది. దీనికి సంబంధించి కంచ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ హానర్ లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ గౌరవం సాధించేందుకు మా గురువు గారైన ఎస్వీ రమేష్(నవీన ఫొటో పార్లర్) ఇచ్చిన ప్రోత్సాహం మరువలేనిదని, నాలోని ప్రతిభను గుర్తించి ఎల్లవేళ్లల నన్ను ప్రోత్సహిస్తూ ఫొటో గ్రఫీలో మెలకువలు నేర్పిస్తూ ఉత్తేజాన్ని ఇచ్చిన గురువుకి రుణపడి ఉంటానని తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఈ గౌరవం సాధించిన ముగ్గురిలో నేను ఉండడం సంతోషంగా ఉందన్నారు. ఇంకా ఎన్నో మైలురాళ్లను అధిగమించాలని, ఎన్నో ఆదివాసీల జీవన చిత్రాలను స్వీకరించాలని, భవిష్యత్తులో ఆర్పీఎస్ సాధించాలని కోరుకుంటున్నానని, నన్ను అభినందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని తెలిపారు.

## ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చూసుకోవాలి

- జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి యు రాంలాల్



నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 14 (మనం న్యూస్) : అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి యు రాంలాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ద్వారా ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి జిల్లా విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నామని తెలిపారు. అమెరికా, ఇంగ్లాండ్, కెనడా, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, సింగపూర్, జర్మనీ, న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, సౌత్ కొరియా మొదలగు దేశాల్లో ఉన్నత చదువులకు వెళ్ల వచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్సీ విద్యార్థులు తెలంగాణాఇపాస్.సిబియుజిఓవి.ఇన్ ద్వారా 2023 సెప్టెంబర్ 30లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## పంద్రాగష్టు వేడుకలకు పరేడ్ గ్రౌండ్ ముస్తాబు

- జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 14 (మనం న్యూస్) : స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ విద్యుద్దీపాలతో ముస్తాబైంది. రాష్ట్ర ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు జాతీయ జెండాను ఎగరవేయనున్నారు. ఇందు కోసం అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశారు. వేడుకలను తిలకించేందుకు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్నీ శాఖల అధికారులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ ఆవరణలో జిల్లా కలెక్టర్ 9:30నిమిషాలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేయనున్నారు.

## నిర్భయంగా ఫిర్యాదులు చేయండి : ఎస్పీ

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 14 (మనం న్యూస్) : సమస్య ఏదైనా ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 14 మంది బాధితుల నుండి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం వాటిని పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. చట్ట పరిధిలోని సమస్యలను పరిష్కరించడానికి పోలీసు శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ప్రజలు తమ సమస్యలు నేరుగా వచ్చి ఫిర్యాదు చేయాలని, ఆపదలో ఉంటే స్థానిక పోలీసులకు గానీ డయల్ 100కు గానీ ఫోన్ చేసి సమస్య తెలపాలని, సమస్యలపై చట్ట పరంగా తగిన చర్యలు తీసుకుంటాయని ఎస్పీ తెలిపారు. మొత్తం 14 ఫిర్యాదుల్లో భూ సమస్యల పిటిషన్లు-11, పరస్పర గొడవలు-2, భార్యాభర్తల గొడవలు-1 వచ్చాయని ఎస్పీ తెలిపారు.

# మార్పు కోసమే మా ప్రయత్నం:మంత్రి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 14 (మనం న్యూస్) : కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామని, గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటుందనే మార్పు కోసమే మా ప్రయత్నం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. గోపాల్‌పేట మండలం పొలికెపాడులో మన ఊరు - మన బడి కింద నిర్మించిన పాఠశాల భవనం, ఆరోగ్య ఉప కేంద్రం, సీసీ రహదారికి శంకుస్థాపన, ఆముదాల కుంటతండా, తల్పూనూరు, చాకల్‌పల్లిలో గ్రామ పంచాయతీ భవనాలకు శంకు స్థాపన, తాబేలుకుంట తండా, గోవులకుంటతండాకు రహదారి నిర్మాణానికి మంత్రి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పల్లె ప్రగతితో తెలంగాణ పల్లెల రూపు రేఖలు మారాయని, పారిశుధ్యం, గ్రామంలోని అవసరాల కోసం దేశంలో గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్ ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ప్రతి గ్రామానికి వైకుంఠధామాలు ఏర్పాటు చేసి దశాబ్దాలుగా స్మశానాలు లేక పడ్డ ఇబ్బందులకు స్వస్థి పలికినట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు, ఇంటింటికి సురక్షిత మంచినీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదే అన్నారు. విద్య, వైద్యం, కరెంటు, వ్యవసాయం, ఉపాధి రంగాల్లో 9ఏళ్లల్లో సమూల మార్పులు తీసుకొచ్చామన్నారు. సాగునీటి రాకతో పల్లెల నుండి వలసలు తగ్గాయన్నారు. పల్లెకు ఇతర రాష్ట్రాల కూలిల వలసలు మొదలయ్యాయని, ఆకలి కోసం అల్లాడిన స్థితి నుండి దేశానికి అన్నపూర్ణగా ఎదిగామన్నారు. ఇది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, కేసిఆర్ నాయకత్వం మూలంగానే సాధ్యమెందని మంత్రి చెప్పారు.





## ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా చేయవచ్చు

- ఉమ్మడి జిల్లా ప్రొహిబీషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హెచ్ దత్తురాజ్ గౌడ్



నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 14 (మనం న్యూస్) : ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా చేసుకోవచ్చని, కానీ ఎవరైనా మద్యం దుకాణాల దరఖాస్తుల్లో సిండికేట్‌గా ఏర్పడినా, దరఖాస్తులు సమర్పించకుండా అడ్డుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉమ్మడి జిల్లా ప్రొహిబీషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హెచ్ దత్తురాజ్ గౌడ్ తెలిపారు. 2023-25 నూతన మద్యం పాలసీ ద్వారా మద్యం దుకాణాలకు దరఖాస్తులను ఆహ్వానించగా విశేష స్పందన లభిస్తుందన్నారు. జిల్లాలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో నిర్వహిస్తున్న టెండర్ ప్రక్రియను ఆయన సోమవారం పరిశీలించి మాట్లాడారు. మహబూబ్ నగర్ డిప్యూటీ కమిషనర్ పరిధిలోని మహ బూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల పరిధిలోని 230 మద్యం దుకాణాలకు గానూ శనివారం నాటికి 1026 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ నెల 18 వరకు దరఖాస్తుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. గత మద్యం టెండర్లలో మహబూబ్ నగర్ జిల్లాలో 90 దుకాణాలకు గాను 1573 దరఖాస్తులు, నాగర్ కర్నూల్‌లో 67 మద్యం దుకాణాలకు 1521 దరఖాస్తులు, గద్వాలలో 36 దుకాణాలకు 694 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సారి జిల్లాల వారీగా 30శాతం అదనంగా దరఖాస్తులు వస్తాయని అంచనా వేస్తున్నామని ఆయన తెలిపారు. మద్యం టెండర్లలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వారికి, సహకరించే అధికారులు సిబ్బందిపై గట్టి నిఘా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గౌడ, ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన మద్యం దుకాణాల దరఖాస్తులకు కుల ధృవీకరణ పత్రం, ఏజెన్సీ సర్టిఫికేట్ లేకపోతే సెల్ఫ్ అఫిడవిట్లను సమర్పించినా ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారులను సంప్రదించాలని లేదా టోల్ ఫ్రీ నెం : 1800 425 2523ను సంప్రదించాలని సూచించారు. ఈ నెల 18న సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని, ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు ఆయా జిల్లాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, కార్యాలయం పని రోజుల్లో దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. మూడు స్లాబ్‌ల విధానం అమలవు తుందని, ఇందులో జనాభా ప్రాతిపదికన పట్టణ రూ. 65లక్షలు, అర్బన్ రూ. 55లక్షలు, రూరల్ రూ. 50లక్షల రుసుము ఏడాదికి కేటాయించామన్నారు. ఈ నెల 21న జిల్లాల కలెక్టర్ల సమక్షంలో దుకాణాలకు ఎంపిక డ్రా పద్ధతిలో కేటాయిస్తామన్నారు. ఆయన వెంట జిల్లా ఎక్సైజ్ అధికారి షేక్ ఫయాజుద్దీన్, సహాయ ఎక్సైజ్ అధికారి సుధాకర్, ఎక్సైజ్ సిఐలు ఏడు కొండలు, పరమేశ్వర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## మున్సిపాల్టీలో కాంగ్రెస్ వార్డు కమిటీ ఎన్నిక



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 14 (మనం న్యూస్) : వనపర్తి మున్సిపాల్టీలోని 9వ. వార్డు మర్రికుంటలో మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఉప సర్పంచు చీర్ల జనార్దన్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ వార్డు కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. 9వ. వార్డు పరిధిలో మర్రికుంట బోనమ్మతండా, బిఖ్యతండా, లక్ష్మి నరసింహ కాలనీ, భగీరథ కాలనీ వార్డు కమిటీలను ఎన్నుకున్నారు. వార్డు అధ్యక్షులుగా చీర్ల మన్యంకొండ సాగర్, ప్రధాన కార్యదర్శి చీర్ల రాజు సాగర్, కో-శాధికారిగా ముడావత్ రాము నాయక్, యూత్ కమిటీ అధ్యక్షులుగా చీర్ల మణిదీప్ సాగర్, ప్రధాన కార్యదర్శిగా చీర్ల అనీల్ సాగర్, కో-శాధికారిగా ఆంగోత్ మోహన్ నాయక్, జిల్లా కమిటీ అధ్యక్షురాలుగా కాగితాల కృష్ణమ్మ, ప్రధాన కార్యదర్శిగా చీర్ల పద్మ, కో-శాధికారిగా గుంటి మణెమ్మ, అలాగే ఎస్టీ సెల్ కమిటీ అధ్యక్షులుగా పీరు నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఆంగోత్ రాము నాయక్, కో-శాధికారిగా ముడావత్ మంగ్యా నాయక్‌లను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు డాక్టర్ చిన్నారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు డి కిరన్ కుమార్, ఫిషర్మెన్ కమిటి ఛైర్మన్ నందిమల్ల యాదయ్య, మాజీ ఉప సర్పంచు చీర్ల జనార్ధన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సమద్మియా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్, ఎం.డి బాబా, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ, చీర్ల ఆంజనేయులు, చీర్ల రాములు, రాంజీ నాయక్, భాస్కర్, మెంటపల్లి రాములు, ఎల్లయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజభవనాన్ని వైభవోపేతంగా పునరుద్ధరిస్తాం

- వనపర్తి కీర్తి కిరీటం రాజభవన నిర్మాణం
- చారిత్రక భవనాన్ని మనమే కాపాడుకోవాలి
- పునరుద్ధరణకు సిఎం కేసిఆర్ రూ. 22కోట్లు కేటాయింపు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 14 (మనం న్యూస్) : వనపర్తి కీర్తి కిరీటం అయిన రాజభవనాన్ని వైభవోపేతంగా పునరుద్ధరిస్తామని, ఈ భవనానికి చారిత్రక వైభవం, వందేళ్లకు పైబడిన చరిత్ర రాజ భవానికి ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. మార్నింగ్ వాక్‌లో వనపర్తి పాల్‌టెక్నిక్ కళాశాలను మంత్రి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని వివిధ రహదారుల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు విడుదల అయ్యాయని, 70ఏళ్లల్లో ఎన్నడూ ఇంత పెద్ద మొత్తంలో నియోజకవర్గానికి నిధులు విడుదలైన దాఖలాలు లేవన్నారు. 24 ఎకరాల ప్రాంగణాన్ని గతంలో కళాశాలకు కేటాయించారని తెలిపారు. ప్రజలు ఆశించిన, ఊహించిన దానికన్నా ఎక్కువ అభివృద్ధి చేసి ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు తెలిపారు. వనపర్తి వాసుల ఆకాంక్ష మేరకు ఈ విషయాన్ని సిఎం కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కళాశాల భవనం, విద్యార్థిని, విద్యార్థుల వసతి గృహాల నిర్మాణానికి సిఎం కేసిఆర్ రూ. 22కోట్లు కేటాయించారని చెప్పారు. సిఎం ప్రత్యేక నిధుల నుండి కేటాయించినందుకు వనపర్తి ప్రజల తరపున మంత్రి ధన్యవాదాలు తెలిపారు. పూర్తి స్థాయిలో భవనాన్ని పునర్ధరించి వినియోగంలోకి తెస్తామన్నారు. చారిత్రక భవనంను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మంత్రితోపాటు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, నియోజకవర్గ సమన్వయ నాయకులు వంగూరు ప్రమోద్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, నాయకులు నందిమల్ల శ్యామ్, తిరుమల్, ఆవుల రమేష్ తదితరులు ఉన్నారు.

## జాతీయ జెండాలతో బిజెపి బైక్ ర్యాలీ



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 14 (మనం న్యూస్) : స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అయిన సందర్భంగా ఆజాదికా అమృతోత్సవంలో భాగంగా బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశం పట్ల అభిమానం, జాతీయ భావం ప్రతి పౌరునిలో నింపడమే నరేంద్ర మోడీ లక్ష్యమన్నారు. బైక్ ర్యాలీని జిల్లా అధ్యక్షులు ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, బి. కృష్ణ, నాగర్ కర్నూల్ జిల్లా కో-కన్వీనర్ జింకల కృష్ణయ్య, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏ. సీతారాములు, కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శులు చిత్తరి ప్రభాకర్, పరశురాం, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు అనుజ్ఞ రెడ్డి, హిందూ వాహిని రఘు శంకర్, బజరంగదళ్ శివ, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాయన్న సాగర్, నందిమల్ల రవి, కో-కన్వీనర్ ప్రవీణ్ బత్తిని, మధు, గోవిందుపెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్



నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 14 (మనం న్యూస్) : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి సమావేశ మందిరంలో ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సీతారామా రావుతో కలిసి ఆయన సోమవారం ఫిర్యాదు దారుల నుండి 152 వినతులు స్వీకరించారు. ఇందులో 120 దరఖాస్తులు ధరణివి కాగా 32 దరఖాస్తులు విద్య, పంచాయతీరాజ్, మున్సిపల్, మహిళా శిశు సంక్షేమ, బిసి వెల్ఫేర్ తదితర శాఖలకు చెందిన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన వాటికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి సమస్యలు పరిష్కరించి సంబంధిత వెబ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. తమ పరిధిలో లేని వాటిపై ఫిర్యాదు దారులకు తగు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ సీతారామా రావు ఆర్డీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ.. ధరణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత తహసీల్దార్లతో సమీక్షలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో 10 మండలాల్లో కొత్త తహసీల్దార్లు వచ్చారని, ధరణి పెండింగ్ ఫిర్యాదులను పరిష్కరించేలా ఆర్డీఓలు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామా రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ నర్సింగ్ రావు, ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## రాజభవనానికి రూ. 22కోట్ల కేటాయింపుపై హర్షం



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 14 (మనం న్యూస్) : వనపర్తి కోట, రాజభవనం, పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణకు రూ. 22కోట్లను ప్రభుత్వం నుండి మంజూరు చేయించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి జిల్లా ఐక్య వేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల సందర్శనకు వచ్చిన మంత్రిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ అభివృద్ధిని కోరుకుంటున్నారని, అభివృద్ధి వైపే తమ చూపు చూపాలని ఐదేళ్లకోసారి వచ్చి ఆదివారం బిచ్చగాడిలా రాజకీయం చేస్తున్న వారిని చూడొద్దని ఐక్య వేదిక ప్రజలను కోరింది. అడగందే అమ్మైనా అన్నం పెట్టదు అనే సామెతలా.. వనపర్తిలో కూడా ప్రతిపక్షాలు పోరాటం చేసి ఉంటే చాలా సమస్యలు పరిష్కారం అయ్యేవన్నారు. ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో ఐక్య వేదిక ముందుకొచ్చి సమస్యలు ప్రభుత్వానికి విన్నవిస్తే పలు సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు. సంబంధిత మంత్రులకు, అధికారులకు, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.





## ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్.. సఫారీ జట్టులో
# నలుగురు యువ కెరటాలు

వచ్చే ఏడాది టీ20 వరల్ కప్ లక్ష్యంగా సఫారీ బోరు అడుగులు వేస్తోంది. అందులో భాగంగానే ఆస్ట్రేలియాతో పొట్టి సిరీస్‌కు యువ ఆటగాళ్లను ఎంపిక చేసింది. అందులో డెవాల్ బ్రెవిస్, డొనవాన్ ఫెరెరాగెరాల్ కొయెట్జీ( మాథ్యూ బ్రీట్జ్కే)లు ఉన్నారు. ఈ నలుగురు ఈ సిరీస్తో పొట్టి ఫార్మాట్లో అరంగేట్రం చేయనున్నారు. స్పిన్నర్ కేశవ్ మహరాజ్ రెండో టీ20 కల్లా జట్టుతో కలువనున్నాడు. అయితే.. సోమవారం ప్రకటించిన 15 మంది బృందంలో స్టార్ ఆటగాళ్లు క్వింటన్ డికాక్, డేవిడ్ మిల్లర్, హెన్రిచ్ క్లాసెన్, కగిసో రబడా, అన్రిచ్ నోర్జెలకు చోటు దక్కలేదు. వరల్ కప్ నేపథ్యంలో ఈ ఐదుగురు వన్డే సిరీస్కు అందుబాటులో ఉండనున్నారని సెలెక్టర్లు తెలిపారు. దేశవాళీలో, ఇతర లీగ్స్లో ఈ యంగ్స్టర్స్ నిలకడగా రాణిస్తున్నారు. అందుకనే వీళ్లను ఎంపిక చేశాం. అంతర్జాతీయంగా వీళ్ల ప్రదర్శనపై అంచనాకు రావడానికి ఈ సిరీస్ ఉపకరిస్తుంది అని కోచ్ రాబ్ వాల్టర్ వెల్లడించాడు. స్లార్ ఆటగాళ్లకు కొదవలేకున్నా ఇప్పటివరకూ ఒక్క వరల్ కప్ గెలవని జట్టు ఏదంటే..? అది దక్షిణాఫ్రికానే. దురదృష్టం కూడా వెన్నంటే ఉండడంతో ఆ జట్టు ఒక్క ఐసీసీ ట్రోఫీని ముద్దాడలేకపోయింది. అందుకని యువ జట్టును సిద్ధం చేయడానికి పావులు కదుపుతోంది. అండర్ -19 వరల్ కప్లో ఇరగదీసిన బ్రెవిస్ సూపర్ ఫామ్లో ఉన్నాడు. ఐపీఎల్లోనూ ఈ రైట్ హ్యాండర్ ముంబై ఇండియన్స్ తరఫున మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. డెవాల్ బ్రెవిస్అంతేకాదు స్వదేశంలో జరిగిన టీ20లో అత్యధిక పరుగుల రికార్డు అతడి పేరు మీదే ఉంది. దక్షిణాఫ్రికా టీ20 లీగ్ మొదటి సీజన్లో బ్రెవిస్ 57 బంతుల్లోనే 162 రన్స్ కొట్టాడు. డొనవాన్ ఫెరెరా, గెరాల్ కొయెట్జీ, మాథ్యూ బ్రీట్జ్కేలు కూడా ఈమధ్య నిలకడగా రాణిస్తున్నారు. అందుకని సెలెక్టర్లు వీళ్ల వైపు మొగ్గు చూపారు. ఆస్ట్రేలియాతో మూడు మ్యాచ్ల టీ20 సిరీస్ ఆగస్టు 30న మొదలవ్వనుంది. ఆ తర్వాత ఐదు వన్డేల సిరీస్ సెప్టెంబర్ 7న ఆరంభం కానుంది.

# మ్యాచ్ ఫిక్సింగ్ కేసులో శ్రీలంక క్రికెటర్‌కు షాక్

క్రికెటర్కు షాక్.. విదేశీ పర్యటనలపై నిషేధం శ్రీలంక మాజీ క్రికెటర్ సచిత్రా సేనానాయకేకు భారీ షాక్ తగిలింది. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న అతడిపై కొలంబోలోని స్థానిక కోర్టు ఆంక్షలు విధించింది. సేనానాయకే విదేశాలకు వెళ్లడంపై 3 నెలల నిషేధం ప్రకటించింది. ఈ విషయాన్ని ఇమ్మిగ్రేషన్...

మ్యాచ్ ఫిక్సింగ్ కేసులో శ్రీలంక మాజీ క్రికెటర్కు షాక్.. విదేశీ పర్యటనలపై నిషేధం

శ్రీలంక మాజీ క్రికెటర్ సచిత్రా సేనానాయకే)కు భారీ షాక్ తగిలింది. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న అతడిపై కొలంబోలోని స్థానిక కోర్టు ఆంక్షలు విధించింది. సేనానాయకే విదేశాలకు వెళ్లడంపై 3 నెలల నిషేధం ప్రకటించింది. ఈ విషయాన్ని ఇమ్మిగ్రేషన్ అధికారులకు తెలియజేసింది. రెండేళ్ల క్రితం లంక ప్రీమియర్ లీగ్‌లో సేనానాయకే మ్యాచ్ ఫిక్సింగ్కు పాల్పడ్డాడు. టోర్నీ సమయంలో మ్యాచ్ ఫిక్సింగ్ చేయా ల్సిందిగా ఇద్దరు ఆటగాళ్లతో అతను ఫోన్లో మాట్లాడాడు. దాంతో అతడిపై కేసు నమోదైంది. ఆఫ్ స్పిన్నర్ అయిన సేనానాయకే బౌలింగ్ ఆల్రౌండర్గా శ్రీలంక జట్టులోకి వచ్చాడు. అయితే.. అతడి నాలుగేళ్లకే అతడి కెరీర్ ముగిసింది. 2012 నుంచి 2016 మధ్య అతను 49 వన్డేలు, 24 టీ20, ఒకే ఒక టెస్టు ఆడాడు.



సచిత్రా సేనానాయకే


అయితే.. 2014 జూలైలో ఇంగ్లాండ్ వివాదాస్పద బౌలింగ్ యాక్షన్‌తో సేనానాయకే వార్తల్లో నిలిచాడు. దాంతో నాలుగు నెలల పాటు అంతర్జాతీయ మ్యాచుల్లో మళ్లీ బౌలింగ్ చేయకుండా ఐసీసీ అతడిపై నిషేధం విధించింది. అదే ఏడాది డిసెంబర్లో మళ్లీ సేనానాయకే బౌలింగ్ చేసేందుకు అనుమతి లభించింది.

# ఆసియా కప్‌తో రాహుల్, శ్రేయస్ అయ్యర్ రీ ఎంట్రీ!..

వరల్ కప్ ముందు టీమిండియాను స్టార్ ఆటగాళ్ల ఫిట్నెస్ వేధిస్తోంది. నేషనల్ క్రికెట్ అకాడమీలో కోలుకుంటున్న కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ (పునరాగమనంపై ఇంకా స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలో హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ ఆసక్తికర వ్యాఖ్యలు... వరల్ కప్ ముందు టీమిండియాను స్టార్ ఆటగాళ్ల ఫిట్నెస్ వేధిస్తోంది. నేషనల్ క్రికెట్ అకాడమీలో కోలుకుంటున్న కేఎల్ రాహుల్ శ్రేయస్ అయ్యర్ పునరాగమనంపై ఇంకా స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. శస్త్రచికిత్సల అనంతరం కోలుకొని అంతర్జాతీయ మ్యాచుల్లో సత్తా చాటడం సవాలుతో కూడుకున్నది అన్నాడు. అయితే.. హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ మాత్రం అందుకు భిన్నంగా స్పందిం చాడు. గాయాలతో జట్టుకు దూరమైన ఆటగాళ్లకు స్వదేశంలో జరుగుతున్న వన్డే ప్రపంచ కప్లో అవకాశం ఇస్తామని వెల్లడించాడు.



## నా పెద్దన్నయ్య బాలకృష్ణ లేకుండా అసాధ్యం..
# భగవంత్ కేసరిపై అర్జున్ రాంపాల్



బాలకృష్ణ , అనిల్ రావిపూడి కాంబినేషన్లో వస్తున్న చిత్రం భగవంత్ కేసరి ఈ చిత్రంలో బాలీ వుడ్ నటుడు అర్జున్ రాంపాల్ కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. నా పెద్దన్నయ్య బాలకృష్ణ లేకుండా అసాధ్యం.. భగవంత్ కేసరిపై అర్జున్ రాంపాల్ టాలీవుడ్ యాక్టర్ నంద మూరి బాలకృష్ణ అనిల్ రావిపూడి కాంబినేషన్లో వస్తున్న చిత్రం భగవంత్ కేసరి మాస్ యాక్షన్ ఎంటర్టైనర్గా ఎన్బీకే 108 ప్రాజెక్టుగా వస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. కాజల్ అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. పెళ్లి సంద్ర ఫేం శ్రీలీల కీలక పాత్రలో నటిస్తోంది. తాజాగా ఈ సినిమా అప్డేట్ వచ్చింది. అర్జున్ రాంపాల్ పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తయింది. ఈ విషయాన్ని ట్విట్టర్ ద్వారా షేర్ చేసుకున్నాడు. ఇది నా సినిమా భగవంత్కేసరి షూటింగ్ పూర్తయిన సమయం. నా తొలి తెలుగు సినిమా షూటింగ్ కోసం ఇక్కడికి వచ్చినప్పుడు నేను చాలా ఉద్వేగానికి లోన య్యాను. షూటింగ్ పూర్తి స్థాయిలో జరిగిందని.. నేనిప్పుడు చాలా నిశ్చింతగా చెప్పగలను. నా పెద్ద అన్నయ్య బాలకృష్ణ శక్తి లేకుండా ఇదంతా సాధ్యం కాదు. బ్రో మీ అద్భుతమైన శక్తికి, ప్రేమకు ధన్యవాదాలు. లవ్‌యూ. నా ప్రియమైన తమ్ముడు అనిల్ రావిపూడికి ధన్యవా దాలు. షూటింగ్ పూర్తయిన సందర్భంగా బాలయ్యను అర్జున్ రాంపాల్ ఆత్మీయంగా హగ్ చేసుకున్నాడు.

మనం సినిమా manamcinema

# డైరెక్టర్‌గా దిశా పటానీ.. ఇంప్రెసివ్‌గా ఫస్ట్ లుక్



బాలీవుడ్ భామ దిశా పటానీ లోఫర్ తర్వాత హిందీ సినిమాలతో బిజీ అయిపోయింది. ఇప్పటివరకు నటిగా అందరికీ వినోదాన్ని అందిస్తూ.. బాలీవుడ్లో ఉన్న హాటెస్ట్ నటీమణుల్లో ఒకరిగా లీడింగ్ పొజిషన్లో నిలిచింది. డైరెక్టర్గా దిశా పటానీ.. ఇంప్రెసివ్గా ఫస్ట్ లుక్ లోఫర్ సినిమాతో సిల్వర్ స్క్రీన్ డెబ్యూ ఇచ్చి తెలుగు ప్రేక్షకులను పలుకరించింది బాలీవుడ్ భామ దిశా పటానీ . ఈ యూపీ సుందరి ఆ తర్వాత హిందీ సినిమాలతో బిజీ అయిపోయింది. చాలా కాలం తర్వాత ప్రస్తుతం తెలుగు, హిందీ బైలింగ్వల్ ప్రాజెక్టు ప్రభాస్ టైటిల్ రోల్లో తెరకెక్కుతున్న ఓ్చజూజుజీ 2898 అృలో ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. ఇప్పటివరకు నటిగా అందరికీ వినోదాన్ని అందిస్తూ.. బాలీవుడ్లో ఉన్న హాటెస్ట్ నటీమణుల్లో ఒకరిగా లీడింగ్ పొజిషన్లో నిలిచింది. దిశా పటానీ ఇక తనలోని డైరెక్టర్ని అందరికీ పరిచయం చేసేందుకు రెడీ అయింది. ఈ భామ ఓ మ్యూజిక్ వీడియోతో డైరెక్టర్గా డెబ్యూ ఇస్తుంది. మ్యూజిక్ వీడియో సాంగ్ ఫస్ట్ లుక్ని షేర్ చేసింది దిశాపటానీ. బ్లూ కలర్ పొట్టి డ్రెస్లో ఉన్న దిశా పటానీ సముద్ర అలల మధ్య కూర్చొని చల్లటి గాలులను ఆస్వాదిస్తున్న లుక్ ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తోంది. మీరు నియంత్రించలేని వాటిని వదిలేస్తే.. అది మీకు స్వేచ్ఛనిస్తుంది. నేనెందుకు బాధపడాలి సాంగ్ టీజర్ని ఆగస్టు 16న అఫీషియల్ యూట్యూబ్ ఛానల్లో రిలీజ్ చేయనున్నట్టు తెలియజేసింది. వయు రాసిన ఈ పాటను వైభవ్ పణి కంపోజిషన్లో నిఖితా గాంధీ పాడింది. ఇప్పటివరకు గ్లామర్ డాల్గా ఓ మెరుపు మెరిసిన దిశాపటానీ ఈ పాటతో డైరెక్టర్గా ఎలాంటి స్కిల్స్ చూపించబోతుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్, అభిమానులు. దిశా పటానీ ప్రస్తుతం హిందీలో యోధ, తమిళంలో కంగువ సినిమాల్లో నటిస్తోంది.
























Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.